తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254 పేజీలు : 10+4 వెల : 6.50






625L వరకు బూట్ స్పేస్



20.32 cm టచ్ స్క్రీన్ mediaNAV ఇవాల్యుయేషన్



ఫ్రంట్ మరియు సైడ్ ఎయిర్‌బ్యాగ్స్- డ్రైవర్ మరియు పాసెంజర్



హిల్ స్టార్ట్ అసిస్ట్ (HSA)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com

for further details, connect on renault.co.in

terms and conditions apply. *₹7 999 EMI based on a loan amount of ₹4.74 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount and tenure. finance at the sole discretion of Renault Finance. #advantages up to ₹50 000/- for Triber includes cash benefits up to ₹20 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹10 000/- on select versions. *Triber has scored 4-star safety rating for adult occupant safety and 3-star child occupant safety in crash test conducted by Global NCAP. the same has been published by NCAP on their website. the evaluation of the tests by Global NCAP has resulted in Triber being the safest in the 7-seater mass segment in India.corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on each model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st October 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOMS: TELANGANA: NALGONDA:** RENAULT Nalgonda Mob: +91 7428439437. **KHAMMAM**: RENAULT Khammam Mob: +91 8527234093, RENAULT Sathupally Mob: +91 8130499615. **MAHABUBABAD:** RENAULT Mahabubabad Mob: +91 9311341235. **MIRYALGUDA:** RENAULT Miryalguda Mob: +91 7428439406. **SURYAPET:** RENAULT Suryapet Mob: +91 8130311149.

# దళిత బంధు నిలిపివేత

≫ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పలువురు లబ్దిదారులకు మురుగు నీటి వ్యర్థాల రవాణా వాహనాలను అందించారు. ఇక రాష్ట్రంలో రెండో విడత అమలు చేసేందుకు దళిత బంధుకు వచ్చిన దరఖాస్తులను అధికారుల పరిశీలన దశలో ఉంది. ప్రతీ నియోజకవర్గానికి 1,100 మంది చొప్పున లబ్దిదారులను ఎమ్మెలతో కలిసి ఎంపిక చేయాలని కలెక్టర్లకు రాష్ట్ర సర్కార్ ఆదేశించింది. హుజూరాబాద్ మినహా 1,30,000 కుటుంబాలకు దళిత పథకాన్ని అమలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇప్పటికే ప్రతీ నియోజకవర్గంలో దళితబంధు కోసం భారీగానే దరఖాస్తులు వచ్చాయి. వాటిపై క్షేత్రస్థాయిలీ పరిశీలన చేపట్టి ఎమ్మెల్యేల ఆమోదంతో అర్హుల జాబితాను ఎస్సీ కార్పొరేషన్‌కు అందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మరోపక్క జిల్లాల వారీగా లబ్దిదారుల ఎంపిక ప్రారంభమైనా కొన్ని జిల్లాల్లో దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామాల వారీగా అర్హులైన దళిత కుటుంబాలతో జాబితాకు ఎమ్మెల్యేల ఆమోదం అనంతరం ఆయా కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతోంది. ప్రస్తుతానికి రాష్ట్రంలోని 72 నియోజకవర్గాల్లో 50 వేల దరఖాస్తులు పరిశీలన జరుగుతున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో త్వరలో ప్రారంభం కానుందని అంటున్నారు. పరిస్థితుల్లో ఎన్నికల నేపథ్యంతో దళిత బంధు పథకానికి బ్రేక్ పడింది.

## నేటి నుంచి బడులకు దసరా సెలవులు

≫ క్లాసులను న్విహించినట్టయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో దసరా పండుగను చాలా పెద్దగా నిర్వహించుకుంటారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 13 అంటే నేటి నుంచి 25 వరకు సెలవులు కొనసాగనున్నాయి. 26న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. అలాగే రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ కాలేజీలతోపాటు యూనివర్సిటీలకు కూడా ఈ నెల 19 నుంచి 26 వరకు దసరా సెలవులను ప్రకటించారు.

## నోడల్ అధికారుల నియామకం

≫ అధికారిగా, పర్సనల్ అధికారి ఎస్ డబుల్యూఎస్ విజయభాస్కర్‌రెడ్డి బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారిగా, జాయింట్ కమిషనర్ అలివేలు మంగతయారును ఎలక్ట్రోరోల్స్ నోడల్ అధికారిగా, స్పోర్ట్ డైరక్టర్ భాషా కాంప్లెట్స్ మానిటరింగ్ అధికారిగా నియమించారు. కాగా ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ప్రకటనలు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, ఆడియో వీడియో, డిస్‌ప్లే, సినిమా థియేటర్లు, రేడియో ఛానల్‌లో బల్కు ఎస్ఎంఎస్, వెబ్‌సైట్‌లలో ప్రసారం చేసే వీడియో అడ్వైర్‌టైజ్‌మెంట్‌తో పాటు వాల్ రైటింగ్ డిస్‌ప్లే వాహనాలు ముందస్తుగా అనుమతి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ స్పష్టం చేశారు.

# పదేళ్ల అభివృద్ధితో ప్రజల్లోకి

≫ కూడిన పుస్తకాన్ని చూసి సిఎం హర్షం వ్యక్తం చేశారు. పాలమూరులో జరుగుతున్న అభివృద్ధిని శాఖలవారీగా, ఆకర్షణీయమైన ఫోటోలను పొందుపరిచి సాధికారిక సమాచారంతో శ్రీనివాస్‌గౌడ్ పుస్తకాన్ని రూపొందించడం పట్ల సిఎం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సిఎం కెసిఆర్ ఆశీర్వదించారు. భవిష్యత్తులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మరింతగా అభివృద్ధి చెందిలా సమిష్టి కృషి కొనసాగాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.



గురువారం ఉత్తరాఖండ్‌లోని గుంజి గ్రామంలో వృద్ధుల నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న ప్రధాని మోడీ

# కైలాస శిఖరం వద్ద ప్రధాని

### ఉత్తరాఖండ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

**డెహ్రాడూన్, అక్టోబరు 12:** సరిహద్దు రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. గురువారం ఉదయం పిథోరాగఢ్‌కు చేరుకున్న ఆయన ఆది కైలాస పర్వత శిఖరాన్ని దర్శించారు. అక్కడి మహాశివుడి ఆలయంతోపాటు పార్వతీకుండ్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ స్థానిక సంప్రదాయ వస్త్రధారణలో కనిపించారు. ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా మోడీ పలు ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా పార్వతీకుండ్ ఒడ్డున ఉన్న శివపార్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శంఖాన్ని పూరించారు. తలపాగా, రంగాతో కూడిన సంప్రదాయ గిరిజన వస్త్రధారణతో హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆది కైలాస పర్వత శిఖరానికి అభిముఖంగా కూర్చొని కొద్దిసేపు ధ్యానం చేశారు. ఈ క్రమంలో మోడీకి స్థానిక పూజారులు వీరేంద్ర కుటియాల్, గోపాల్ సింగ్‌లు తోడుగా ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి సరిహద్దుల్లోని గుంజీ గ్రామాన్ని మోడీ సందర్శించారు. స్థానికులతో పాటు భద్రతా సిబ్బందితో కూడా ఆయన ముచ్చటించారు. స్థానిక వస్తుప్రదర్శనను తిలకించారు. సమీపంలోని జగేశ్వర్ ధామ్‌లోని శివాలయ సందర్శనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా కుమావుమ్ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. చివరగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించనున్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:12/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 257496
2nd Prize Rs.7000/- 65015
3rd Prize Rs.3500/-
07231 08957 16595 20625 23275
43038 54091 86625 91339 95538
4th Prize Rs.200/-
0467 0484 2095 3053 3411 6362 7204
8039 8373 8854
5th Prize Rs.100/-
1247 1281 1786 3334 3450 5905 7986
8193 8524 8727
6th Prize Rs.50/-
0329 1724 3041 4660 6153 7190 8809
0447 1785 3259 4711 6525 7248 8870
0452 1877 3277 4722 6643 7405 9089
0458 1923 3407 4841 6682 7544 9446
0622 1990 3485 5342 6708 7944 9557
0761 2007 3495 5345 6725 7978 9602
0879 2064 3508 5484 6759 7996 9607
0914 2420 3812 5568 6942 8106 9716
1136 2427 3870 5589 6960 8311 9802
1243 2495 3936 5645 6999 8343 9844
1338 2583 4012 5651 7085 8525
1343 2807 4037 5673 7137 8542
1462 2865 4254 5717 7176 8698
1494 2934 4349 5810 7180 8733
1519 2938 4578 6118 7185 8764

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 557930
2nd Prize Rs.7000/- 93403
3rd Prize Rs.3500/-
10665 11615 22133 24290 26110
34270 42422 48876 66587 94203
4th Prize Rs.200/-
0864 1840 4743 5089 5180 6521 8637
9415 9591 9790
5th Prize Rs.100/-
0503 0954 1467 1866 4629 6187 6392
6834 7455 8173
6th Prize Rs.50/-
0293 1060 2862 5123 6507 8085 9138
0373 1238 2917 5125 6592 8209 9176
0384 1246 2923 5460 6783 8329 9255
0525 1309 2956 5613 6810 8377 9294
0601 1331 3030 5679 6867 8408 9381
0651 1778 3294 5742 6959 8627 9449
0671 1794 3373 5944 7049 8632 9462
0736 1815 3700 5973 7116 8686 9579
0751 1826 3781 6032 7194 8758 9597
0793 1869 3797 6142 7442 8838 9994
0834 1913 3901 6292 7510 8929
0839 1957 4391 6303 7607 8936
0858 1964 4494 6349 7722 8947
0904 2457 4753 6364 7742 8971
0946 2553 5052 6393 7917 9106

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:12/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 974248
2nd Prize Rs.7000/- 71810
3rd Prize Rs.3500/-
11351 40209 43425 44557 56891
70775 85979 91546 93765 95594
4th Prize Rs.200/-
0612 0903 1013 1389 2235 2646 2684
5204 5328 9181
5th Prize Rs.100/-
0093 1918 3669 4386 5740 6444 6843
8327 8769 9671
6th Prize Rs.50/-
0190 1492 3537 4774 5936 7384 8717
0242 1531 3650 4802 6003 7409 8781
0507 1765 3700 4872 6161 7692 8819
0555 2227 3735 4881 6445 7708 8861
0564 2416 3815 4968 6482 7808 9115
0643 2563 4071 5005 6520 7868 9583
0713 2811 4093 5007 6560 7871 9702
0724 2820 4201 5093 6657 7926 9745
0776 2839 4254 5131 6682 7961 9849
0960 2880 4369 5184 6797 8143 9889
1053 2887 4378 5314 6833 8198
1056 2945 4424 5338 6837 8288
1058 3120 4613 5583 7116 8588
1097 3343 4623 5652 7290 8638
1168 3443 4668 5837 7317 8677

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 663614
2nd Prize Rs.7000/- 20785
3rd Prize Rs.3500/-
10589 35961 36052 42448 44071
70571 72752 77240 81890 86345
4th Prize Rs.200/-
0023 0337 1189 3383 3960 4199 4962
5235 6102 8928
5th Prize Rs.100/-
2410 5676 6000 6294 6396 7646 7657
8031 8597 8656
6th Prize Rs.50/-
0040 1126 2700 4528 5559 7192 8873
0093 1182 2713 4622 5681 7546 8927
0199 1204 2736 4647 5886 7625 9049
0365 1208 2830 4662 5980 7794 9060
0536 1306 2997 4806 6077 7981 9120
0542 1381 3120 4808 6095 8162 9352
0547 1465 3177 4918 6112 8279 9453
0608 1521 3190 4943 6251 8369 9639
0680 1601 3300 5028 6410 8430 9768
0683 2007 3343 5041 6447 8443 9904
0713 2034 3832 5056 6522 8579
0754 2048 4067 5117 6598 8632
0919 2370 4081 5149 6851 8736
1007 2406 4138 5299 6921 8753
1041 2557 4515 5307 7073 8772

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:12/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 426100
2nd Prize Rs.7000/- 71373
3rd Prize Rs.3500/-
12712 26620 47617 49219 72245
73611 88360 91693 91952 92033
4th Prize Rs.200/-
0285 2662 3251 5432 6561 6622 7048
7248 7679 9862
5th Prize Rs.100/-
0020 0092 0840 2021 2359 3308 6518
8437 8646 9520
6th Prize Rs.50/-
0242 1971 3219 4033 6171 7753 9036
0422 2015 3565 4162 6391 7988 9067
0590 2019 3583 4219 6503 8209 9111
0633 2223 3660 4281 6596 8308 9282
0764 2272 3670 4348 6657 8363 9297
0857 2355 3678 4397 6683 8463 9314
1084 2477 3681 4726 6734 8506 9342
1347 2488 3724 5025 6892 8511 9522
1364 2536 3725 5045 6918 8610 9619
1383 2598 3742 5114 7256 8660 9910
1421 2623 3764 5125 7261 8726
1584 2937 3793 5465 7438 8748
1623 3055 3833 5661 7477 8763
1682 3100 3906 5712 7683 8908
1769 3143 3954 5730 7713 8970

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 795327
2nd Prize Rs.7000/- 95333
3rd Prize Rs.3500/-
00022 04416 08413 22640 27251
52031 52890 61554 74195 94758
4th Prize Rs.200/-
0505 0932 1210 1616 1656 2608 4994
5627 8777 9288
5th Prize Rs.100/-
3387 3433 4746 4948 5617 5859 8164
9075 9403 9734
6th Prize Rs.50/-
0028 1601 2943 5138 6173 7764 9280
0307 1664 3205 5198 6308 7765 9332
0329 1704 3366 5274 6365 7769 9333
0438 2125 3375 5277 6381 7806 9349
0521 2232 3471 5302 6479 7851 9461
0523 2392 3583 5486 6576 8064 9508
0528 2571 3584 5543 6642 8281 9545
0597 2572 3653 5769 6693 8658 9989
0698 2574 3797 5855 6866 8782 9991
0799 2634 4093 5866 6875 8852 9997
0853 2704 4270 5890 7029 8871
1200 2752 4605 5902 7552 9047
1280 2823 4691 5918 7693 9111
1316 2897 4863 5967 7702 9140
1436 2915 5132 6170 7713 9279

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:12/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 914111
2nd Prize Rs.7000/- 08154
3rd Prize Rs.3500/-
09394 23539 33124 59238 60496
67125 69118 69369 71410 99134
4th Prize Rs.200/-
0320 1780 2710 2857 3184 4523 6452
6831 6872 9097
5th Prize Rs.100/-
0114 2059 3084 4511 5547 6833 7078
7519 7966 9019
6th Prize Rs.50/-
0036 1188 2358 4632 5770 6951 8990
0097 1190 2454 4724 5783 7160 9017
0102 1226 2662 4747 5814 7247 9092
0259 1240 2690 4812 5918 7257 9415
0280 1247 2705 4845 5933 7469 9526
0451 1485 2841 4926 5941 7556 9648
0529 1539 3017 4946 6060 7595 9669
0655 1758 3180 5071 6113 7712 9782
0670 1841 3814 5077 6200 7839 9837
0753 1869 3877 5554 6356 7893 9968
0794 1899 3894 5575 6512 8195
0840 2005 3963 5639 6632 8428
0905 2014 4351 5642 6660 8742
0939 2071 4534 5655 6667 8946
1164 2337 4574 5759 6825 8976

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 173932
2nd Prize Rs.7000/- 87090
3rd Prize Rs.3500/-
07831 12172 30740 42472 55005
57546 62644 66788 71671 83078
4th Prize Rs.200/-
0452 2331 4086 4596 5147 6255 6273
6426 9016 9834
5th Prize Rs.100/-
0353 1118 1650 2227 2371 4677 5287
5677 8234 8792
6th Prize Rs.50/-
0009 2028 3979 4839 6003 7309 8706
0229 2107 3998 4870 6066 7491 8921
0298 2266 4062 4881 6153 7541 8941
0303 2305 4110 4907 6274 7593 8949
0361 2361 4114 4912 6316 7791 9312
0504 2589 4220 4981 6374 7796 9393
0627 2659 4235 5050 6479 7860 9419
0648 2795 4353 5233 6642 7921 9512
0992 2853 4398 5373 6872 7923 9775
1114 3250 4459 5447 6912 8093 9982
1249 3264 4627 5463 6979 8213
1365 3428 4649 5571 6991 8272
1399 3614 4676 5764 7044 8559
1621 3798 4722 5960 7064 8605
1890 3890 4774 5978 7066 8613

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:12/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 133923
2nd Prize Rs.7000/- 23744
3rd Prize Rs.3500/-
32786 38709 40682 48169 48606
58895 61676 82484 83926 84194
4th Prize Rs.200/-
1331 1954 2614 3286 3427 5854 6479
7783 8881 9340
5th Prize Rs.100/-
0011 0782 2683 3373 3524 3694 3701
4938 7303 7503
6th Prize Rs.50/-
0210 1431 2768 4054 5575 7585 9449
0238 1608 2833 4206 5615 7760 9625
0398 1714 2873 4301 5803 7862 9675
0592 1800 3031 4479 5990 7895 9691
0615 1835 3109 4512 6144 7901 9735
1017 1888 3160 4538 6414 8015 9782
1044 1926 3260 4598 6489 8111 9801
1068 2039 3323 5024 6492 8285 9866
1121 2089 3447 5043 6495 8377 9913
1127 2139 3466 5231 6503 8633 9990
1342 2174 3578 5237 6635 8641
1345 2241 3679 5254 6864 8863
1358 2263 3747 5421 6899 9120
1397 2363 3773 5477 7069 9212
1430 2409 3975 5547 7224 9424

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 862517
2nd Prize Rs.7000/- 54216
3rd Prize Rs.3500/-
00804 08300 26544 27648 38789
43249 46646 57287 67880 71810
4th Prize Rs.200/-
0731 1478 2021 2356 3815 5119 6697
6926 9107 9356
5th Prize Rs.100/-
1071 3653 3804 4727 6102 6819 7153
7193 7435 9511
6th Prize Rs.50/-
0135 1679 3535 5219 6985 7706 9104
0206 1770 3613 5245 7043 7787 9141
0295 2035 3631 5415 7148 7804 9436
0372 2206 3658 5463 7282 7943 9550
0636 2277 3794 5468 7300 8087 9588
0703 2473 3803 5744 7340 8137 9641
0791 2493 3877 5914 7399 8519 9734
0885 2497 4202 5930 7413 8635 9739
0907 2685 4353 5943 7451 8694 9775
0989 2688 4439 6246 7547 8715 9938
1176 2731 4485 6363 7603 8915
1471 2774 4662 6753 7606 8925
1591 3078 4701 6807 7612 8952
1667 3092 4863 6835 7621 9033
1668 3106 5072 6950 7659 9042

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:12/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 241125
2nd Prize Rs.7000/- 85511
3rd Prize Rs.3500/-
17727 28287 28581 39255 41529
52221 52352 52794 63322 74433
4th Prize Rs.200/-
0014 1661 2990 4133 4205 4272 5254
6780 7585 8847
5th Prize Rs.100/-
0387 4794 4921 5647 6467 7682 7915
7972 8126 9661
6th Prize Rs.50/-
0159 2070 3130 4580 5806 6988 8559
0339 2143 3396 4635 5850 7087 8694
0560 2179 3450 4666 5856 7432 8708
0577 2199 3675 4785 6201 7577 8758
0578 2240 3678 4802 6215 7805 9005
0856 2258 3738 4822 6258 7942 9288
0924 2325 3809 5046 6323 7960 9514
1017 2418 4002 5064 6441 7992 9539
1250 2532 4099 5109 6594 8062 9730
1399 2542 4110 5388 6704 8142 9994
1437 2717 4122 5412 6776 8163
1530 2750 4168 5462 6781 8290
1920 2856 4179 5482 6820 8418
2044 2944 4186 5512 6899 8500
2059 3034 4338 5524 6907 8520

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 449310
2nd Prize Rs.7000/- 62409
3rd Prize Rs.3500/-
16519 27646 38287 49807 51730
62801 73405 73860 84528 95153
4th Prize Rs.200/-
1722 1904 3045 4510 5028 5205 8417
8550 9275 9999
5th Prize Rs.100/-
1342 1389 3661 4598 5174 5176 5354
7143 7191 7309
6th Prize Rs.50/-
0345 2080 2982 4012 5736 7756 8707
0358 2096 3079 4072 5801 7823 9013
0470 2099 3085 4285 5848 7944 9133
0537 2217 3087 4344 5911 8036 9179
0999 2283 3118 4502 5913 8052 9466
1174 2290 3338 4512 6295 8141 9482
1400 2296 3356 4570 6360 8235 9522
1476 2414 3443 4970 6431 8281 9586
1545 2456 3451 5131 6625 8336 9708
1628 2496 3732 5135 6721 8381 9922
1691 2503 3821 5191 7193 8387
1791 2815 3851 5193 7359 8445
1800 2824 3937 5283 7364 8464
1806 2839 3960 5500 7377 8561
1993 2875 3962 5697 7464 8692

# డిసెంబర్ 9న 'ఇందిరమ్మరాజ్యం'

≫ తెలిపారు. తెలంగాణను కెసిఆర్ తాగుబోతుల అడ్డాగా మార్చినారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఏం చేసిందటూ బిల్లా రంగాలు చిత్తకార్తె కుక్కల్లా తిరుగుతున్నారు. బిల్లా రంగాలు అంటే ఎవరో కాదు కెటిఆర్, హరీష్‌రావులని ఆయన వివరించారు. మీ నాయన సిఎం, నువ్వు మంత్రివి అయినా వంటే సోనియాగాంధీ పెట్టిన బిక్ష అని ఆయన అన్నారు. అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగే నువ్వు మంత్రివి అయ్యావంటూ రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కెటిఆర్ మీరు అనుభవిస్తున్న ఈ పదవులు కాంగ్రెస్ పెట్టిన బిక్ష సోనియమ్మ దయ అని గుర్తు పెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు, రైతుకు రుణమాఫీ, విద్యార్థులకు పీజురీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలుచేసింది కాంగ్రెస్‌పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు. మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడితే ఊరుకొనేదిలేదు అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రబ్బరు చెప్పులతో తిరిగిన హరీష్ ఇపుడు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మా కార్యకర్తలపై ఇన్నాళు కేసులు పెట్టారని ఇంకో 45 రోజుల్లో మా కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు. అధికారుల అందరి సంగతి తేల్చుతామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అధికారులు మిత్తితో సహా చెల్లిస్తారని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర డిజిపిని తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్‌రవీంద్ర, ప్రభాకర్‌రావు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వున్న వారిపై, కాంగ్రెస్ నాయకుల ఫోన్‌లపై నిఘా పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సహాయం చేసేవారిని బెదిరిస్తే ఊరుకునేది లేదని రేవంత్ హెచ్చరించారు. కెటిఆర్ కాంగ్రెస్ సాయం చేస్తున్న 75 మంది లిస్టు తయారు చేశారట ఆ లిస్టును కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌కు ఇచ్చారు. అక్బరుద్దీన్ ఓవైసి కూడా మోదీవల్లే కిషన్‌రెడ్డి రాజాసింగ్ వల్లే భాగ్యలక్ష్మి అమ్మవారిపై ప్రమాణం చేయాలంటున్నారని భాగ్యలక్ష్మి ఆలయంకు వచ్చేందుకు నేను సిద్ధం మీరు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలారా 45 రోజులు అకుంఠిత దీక్షతో పనిచేస్తే అధికారం మనదే అని రేవంత్ అన్నారు. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు గురువారం పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినారు. గాజర్ల అశోక్‌తో పాటు ఆయన అనుచరులు కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరినారు. గాజర్ల అశోక్ చేరికతో తెలంగాణతో పాటు ఛత్తీస్‌ఘడ్ ఏరియాల్లో కూడా కాంగ్రెస్‌కు సానుకూలవాతావర్ణం ఏర్పడే అవకాశం వుంది.

# అడుగడుగున నిఘా

≫ ప్రాంతాల్లోని 12 నియోజకవర్గాలతో పాటు మరో 48 నియోజకవర్గాలను సమస్యాత్మకంగా గుర్తించారు. ఆయా ప్రాంతాలపై ఇప్పటినుంచే నిఘా పెట్టారు. ఎన్నికలకు అవసరమైన పోలింగ్ స్టేషన్లు మొదలు పరిశీలకులు, నిఘా బృందాలు అన్నీ సమకూరుతున్నాయి. ఎన్నికల పరిశీలకులను నియోజకవర్గాల వారీగా ఈసి నియమిస్తోంది. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 20 బి ప్రకారం పరిశీలకుల నియామకం కొలిక్కి వచ్చింది. వీరు ఎన్నికల వ్యవస్థను అత్యంత సమీపం నుంచి పరిశీలిస్తారు. అయితే వీరు రిటర్నింగ్ అధికారుల పనితీరుపై కూడా పర్యవేక్షణ చేస్తారు. వీరు తాము గమనించిన అంశాలను నేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. పరిశీలకులు అనెగ్జర్‌యం లేదా యస్ రూపంలో పంపే నివేదికలు కీలకమైనవి. ఎన్నికల పరిశీలకులకు ఓట్ల లెక్కింపును ఆపే అధికారం ఉంటుంది. వీటితో పాటు ఫలితాలను నిలిపివేసే అధికారం కూడా వీరు కలిగి ఉంటారు.

**రిటర్నింగ్ అధికారులు కీలకం**

రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైనది. ఈసీ ఆదేశాల మేరకు వల్నరేబుల్ మ్యాపింగ్ సిద్ధం చేసుకుని, శాంతి భద్రతలపై పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఎన్నికలు జరిపేందుకు స్లేషన్ల ఎంపిక నుంచి వీరి కార్యాచరణ ప్రారంభవుతుంది. చట్టసభలతో పాటు స్థానిక ఎన్నికలకు రాష్ట్రంలో పరిస్థితులు సుగమయ్యాయి. ఈ ఏడాది నవంబర్ 30న ఎన్నికలు, డిసెంబర్ 3న ఫలితాల నేపథ్యం తర్వాత కూడా స్థానిక ఎన్నికలతో పాటు పార్లమెంట్ తదితర వరుస ఎన్నికలే జరగనున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఎన్నికల సందడి కొనసాగనుంది. వచ్చే ఏడాది మే నెలలో కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావాల్సి ఉన్న నేపథ్యంలో మళ్లీ ఎన్నికలు అనివార్యమే. దీంతో జనవరి, ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలో మరోసారి ఎన్నికల వేడి ఆరంభమై మే చివరి వరకు కొనసాగనుంది. తర్వాత గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, మున్సిపల్ పాలకమండళ్లకు కూడా ఈలోగా గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది అంతా ఎన్నికల సందడి ఉండటంతో మద్యం, నగదు భారీగా పారనుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నగదుకు కొదువ లేదని ఆదాయపు పన్ను శాఖ అంచనా వేస్తోంది. గడిచిన 2014 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో అత్యధికంగా రూ.153 కోట్లు పట్టుబడటమే ఇందుకు తార్కాణమని ఐటీ శాఖ అంచనాలు వేసుకుంటోంది. దేశంలోనే అత్యధిక ధన ప్రవాహం, నగదు పంపిణీ తెలుగు రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నట్లు గత లెక్కలు ధృవీకరిస్తున్నాయి.

2014 ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా ఎన్నికల సంఘం, పోలీస్, ఆదాయ పన్ను శాఖలు స్వాధీనం చేసుకున్న నగదు రూ.313 కోట్లు కాగా, రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయియిన ఏపీ, తెలంగాణ ఉమ్మడిగా ఉన్న సమయంలో రూ.153 కోట్లను సీజ్ చేశారు. 2018లో రూ.230 కోట్లను సీజ్ చేశారు. ఇదంతా కేవలం అధికారికంగా దాడుల్లో దొరికిందేనని, దొరక్కకుండా ఓటర్లకు చేరింది. ఖర్చు చేసింది ఇంతకు వంద రెట్లకు పైనేని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. బ్యాంకుల నుంచి అధిక మొత్తంలో నగదు ఉపసంహారణ, నగదు ఎక్కువగా పారుతున్న ప్రాంతాలపై ఆరా తీస్తున్నారు. ఆదేవిధంగా స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు, బంగారం, వెండి క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలిస్తూ నిఘా తీవ్రతరం చేశారు. ఏ వ్యక్తి అయినా తన వ్యక్తిగత సేవింగ్స్ అకౌంట్‌లో రూ.2.5లక్షలకు మంచి నగదును బ్యాంకులో డిపాజిట్ చేసినా, విత్‌డ్రా చేసినా ఆదాయపు పన్ను శాఖ వివరాలను కోరనుంది. గతంలో ఏనాడు పెద్ద మొత్తంలో నగదు జమ చేయని ఖాతాలపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి పెట్టింది. బ్యాంకులు నగదు రవాణా వాహనాలను నిర్దేశిత సమయాల్లోనే నడిపించాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బిసి)ని ఈసీ ఆదేశించింది.



మధ్యప్రదేశ్‌లోని మాండ్ల బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక

## వారం - వర్జ్యం

తేది : 13-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋుతువు, బహుళపక్షం
చతుర్దశి రా.9.51, ఉత్తర మ.2.10,
వ.రా.11.21-1.06,
దు.ఉ.8.21-9.08
2) మ.12.17-1.04
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హోదాలు పొందుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కారం.

**మిథునం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వస్తు లాభం.

**సింహం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కన్య :** పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. ధనలాభం.

**ధనుస్సు :** విలువైన వస్తు కొనుగోలు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం.

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పాలేరు బరిలో షర్మిల

≫ లేదన్నారు. అందుకే తాము పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సంక్షేమ పాలన తీసుకుని వస్తామన్నారు. గురువారం నుంచి ఎమ్మెల్యేల అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించినట్లు తెలిపారు. కాగా రెండు, మూడు రోజులలో మేనిఫెస్టోను సైతం విడుదల చేసేందుకు షర్మిల సన్నాహాలు చేస్తున్నారు. ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని సైతం ఏర్పాటు చేశారు. అయితే వైఎస్ఆర్ అమలు చేసిన కీలక పథకాలను ఇందులో చేర్చాలని షర్మిల భావిస్తున్నారు. రైతులకు సంబంధించిన అంశాలతో పాటు ఆరోగ్యశ్రీ, స్కారల్‌షిప్ తదితర అంశాలను కీలకంగా క్రోడీకరించిన మేనిఫెస్టోను తయారు చేయాలని భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి

≫ 1,055 మంది ఈ యుద్ధంలో బలయ్యారు.

**20 మందికిపైగా అమెరికన్ల మృతి**

ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంలో ఇరు దేశాలకు చెందిన పౌరులతోపాటు విదేశీయులు కూడా ప్రాణాలు విడుస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికాకు చెదిన 20 మందికిపైగా ఈ దాడుల్లో మరణించారు. తమ దేశ పౌరులు ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోవడంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రంగా స్పందించారు. హమాస్ ఉగ్రవాదులు చిన్నారులను పొట్టబెట్టుకుంటున్న ఫొటోలు చూస్తానని ఎప్పుడు అనుకోలేదని అన్నారు. ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాద దాడిని ఘోరమైన క్రూరత్వంగా అభివర్ణించారు.

**ఇజ్రాయెల్‌లోని పౌరుల కోసం భారత్ చర్యలు**

ఇజ్రాయెల్ దేశంలో భారతీయులు కూడా పెద్ద సంఖ్యలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. దాదాపు 18,000మంది ఇజ్రాయెల్‌లోఉన్నట్లు కేంద్రవిదేశీ వ్యవహారాల మంత్రిత్వ తెలిపింది. యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ అజయ్' పేరుతో దేశ పౌరుల తరలింపు ప్రక్రియను గురువారం ప్రారంభించింది.

**ఆపరేషన్ అజయ్**

విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ ఇజ్రాయెల్ నుంచి తిరిగి రావాలనుకునే భారత పౌరుల కోసం 'ఆపరేషన్ అజయ్'ను ప్రారంభిస్తున్నట్లు' బుధవారం ట్విట్టర్‌లో ప్రకటించారు. భారతీయులు సురక్షితంగా దేశానికి తిరిగి రావడానికి ప్రత్యేక చార్టర్ విమానాలు, ఇతర ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. విదేశాల్లో తమ పౌరుల భద్రతకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని కేంద్రమంత్రి తెలిపారు. ఆపరేషన్ అజయ్‌లో మొదటి బ్యాచ్ భారతీయులను గురువారం ప్రత్యేక విమానంలో ఇజ్రాయెల్ నుంచి తిరిగి తీసుకురావాలని భావిస్తున్నారు. ఫస్ట్ బ్యాచ్‌లో స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయ పౌరులకు ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం ఈమెయిల్ చేసింది. ఇజ్రాయెల్, పాలస్తీనాలోని యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయ పౌరులకు సమాచారం, సాయం అందించడానికి ఢిల్లీలోని కంట్రోల్ రూమ్ ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది.

**గాజాకు ఇజ్రాయెల్ భారీ హెచ్చరిక.. అప్పటివరకూ నీళ్లు, విద్యుత్ రావు**

హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్) అనవసరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్విందా? ఆ దేశంపై దాడులు చేసి తన గోతి తానే తవ్వుకుందా? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే, ఆ ప్రశ్నలకు అవుననే సమాధానమే వినిపిస్తోంది. మెరుపుదాడులు చేసి ఇజ్రాయెల్‌కి షాక్ ఇవ్వాలని అనుకున్న హమాస్ ఇప్పుడు తన పూర్తిగా ఇరకాటంలో పడిపోయింది. ఇజ్రాయెల్‌ని రెచ్చగొట్టి తన చావును తానే కొనితెచ్చుకుంది. ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండానే తమపై దాడి చేయడంతో తీవ్రంగా మండిపడిన ఇజ్రాయెల్.. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టాలన్న దిశగా దూసుకుపోతోంది. ఇప్పటికే ఇజ్రాయెల్ వైమానిక దళాలు హమాస్ రహస్య స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. భవనాలు, యూనివర్సిటీలు, మసీదులు.. ఇలా హమాస్ ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే, ఆ ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. దీంతో. గాజా మొత్తం చెత్త దిబ్బలాలా మారిపోయింది. యుద్ధానికి ముందు వరకూ అందమైన నగరంగా విరాజిల్లిన గాజా.. ఇప్పుడు శవాల దిబ్బ, చెప్పకుప్పగా మారింది. ఎట్టి పరిస్థితుల్లోనూ హమాస్‌ని విడిచిపెట్టకూడదన్న ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఈ తరహా దాడులకు దిగింది. దీనికి తోడు గాజాపై ఎన్నో ఆంక్షలు విధించింది. విద్యుత్, ఆహారం, ఇంధన సరఫరాలను నిషేధించింది. ఇప్పుడు తాజాగా గాజాకు ఇజ్రాయెల్ మరో బిగ్ వార్నింగ్ ఇచ్చింది.

కిడ్నాప్ చేసిన తమ ఇజ్రాయెల్ పౌరుల్ని విడిచిపెట్టేంత వరకూ గాజాలోకి ప్రాథమిక వనరులు లేదా మానవతా సహాయాన్ని తమ దేశం అనుమతించబోదని ఇజ్రాయెలీ ఇంధన మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ గురువారం తేల్చి చెప్పారు. "గాజాకు మానవతా సహాయం అందించడమా? ఛాన్సే లేదు. ఇజ్రాయెల్ నుంచి అపహరించిన ఇజ్రాయెలీ పౌరుల్ని తిరిగి స్వదేశానికి పంపేవరకు గాజాలో విద్యుత్ ఉండదు. నీళ్లు కూడా అందించబడవు. ఇంధన ట్రక్కు కూడా గాజాలోకి ప్రవేశించదు" అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. హమాస్ తమతో యుద్ధానికి దిగి చాలా పెద్ద తప్పు చేసిందన్న ఆయన .. ఈ గ్రూపునకు ఇదే ఆఖరి యుద్ధం కాబోతుందని కూడా హెచ్చరించారు.

కాగా.. గాజా ఇప్పటికే అంధకారంలో ఉంది. బుధవారం గాజాలో ఏకైక విద్యుత్ కేంద్రం పనిచేయడం ఆగిపోవడంతో.. అక్కడి ప్రజలందరూ విలవిల్లాడుతున్నారు. యుద్ధ వాతావరణం నేపథ్యంలో తమ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు, ఎక్కడి నుంచి తమ మీదకు రాకెట్ వచ్చిపడుతోందనినని భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్ ఎన్నో ఆంక్షలు విధించినా, బాంబులు వర్షం కురిపిస్తున్నా హమాస్ వెనక్కు తగ్గడంలేదు. ఆ సంస్థ సైతం ఇజ్రాయెల్‌పై ముప్పేట దాడి చేస్తూనే ఉంది. దీంతో.. ఈ యుద్ధంలో రెండువైపులా మూడువేల మందికి పైగా ప్రజలు మృతి చెందారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254 పేజీలు : 10+4 వెల : 6.50



ఎఐసిసికే తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక బాధ్యత 7లో

అత్తను కాల్చి చంపిన కానిస్టేబుల్
హనుమకొండ గుండ్ల సింగారంలో దారుణం 9లో


## పోల్ పోరు

## భారీ సభల కోసం కేంద్ర మంత్రులు

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణలో పట్టు సాధించేందుకు బిజెపి తన దూకుడు పెంచింది. అందులో భాగంగానే రాష్ట్రానికి కేంద్ర మంత్రులు వస్తున్నారు. ఈ సందర్భంలో భారీ సభలను బిజెపి ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే రెండు సార్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడి, కేంద్ర హోం మంత్రి పర్యటనలు పూర్తిచేశారు. మరో రెండు సార్లు ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణకు రానున్నారు. ఈనెలలోనే రెండు ప్రాంతాలలో బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నారు. అందేవిధంగా ఈనెల 27వ తేదిన హుజురాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల సభ నిర్వహిస్తుండగా, 14వ తేదిన నియోజకవర్గంలో కేంద్రమంత్రి పీయూష్‌గోయల్, 15వ తేదన కేంద్ర మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి ముషీరాబాద్‌లో, 16వ తేదిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మహేశ్వరంలో, 19న కేంద్ర మంత్రి నారాయణస్వామి మధిరలో, 20వ తేదిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీలు ఎన్నికల ప్రచార సభలలో పాల్గొననున్నారు.

## దసరా తర్వాతే కాంగ్రెస్ బస్సుయాత్ర

**హైదరాబాద్, అక్టోబర్ 12,ప్రభాతవార్త:** కాంగ్రెస్ బస్సుయాత్రకు బ్రేకులు పడ్డాయి. విజయదశమి(దసరా) పండుగ తర్వాత బస్సుయాత్ర ప్రారంభించాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. కాంగ్రెస్ బస్సుయాత్ర ప్రియాంక గాంధీ ఈనెల 15న ప్రారంభించాలని కార్యచరణ ప్రణాళిక రూపొందించారు. ప్రియాంకగాంధీ రెండురోజులు, రాహూల్ గాంధీ, ఏఐసిసి ప్రసిడెంట్ మల్లికార్జుఖర్గే, కర్నాటక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి బస్సుయాత్రలో పాల్గొనే విధంగా షెడ్యూల్ రూపొందించారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి రాకపోవడంతో నియోజకవర్గాల్లో వర్గాల కుంపట్లు అసమ్మతి బెడద కూడా బస్సుయాత్ర మూలంగా బయటపడితే ఎన్నికల ముందు ఇబ్బంది కలిగే వాతారణం ఏర్పడుతుందని కాంగ్రెస్ నాయకులు భావించారు. బస్సుయాత్ర కోసం మంగళవారం జరిగిన సమావేశంలో రెండు ప్రతిపాదనలు చేశారు. మొదటి ప్రతిపాదన ఈనెల 15 నుంచి 22 వరకు కొనసాగించాలని లేదంటే రెండో ప్రతిపాదన దసరా తరువాత మొదలు పెట్టి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. రెండో ప్రతిపాదనకు అదిష్ఠానం మొగ్గ చూపింది. ఈనెల 16 లేదా 18 నుంచి బస్సుయాత్ర ప్రారంభించే అవకాశం వుంది.

## నోడల్ అధికారుల నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి నోడల్ అధికారులను నియమించి, వారికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సూచించారు. శానిటేషన్ అదనపు కమిషనర్ ఆర్ ఉపేందర్‌రెడ్డిని మ్యాన్ పవర్ నోడల్ అధికారిగా నియమించారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్‌ను ఈవిఎం, వివిప్యాట్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా, జాయింట్ కమిషనర్ జయంత్‌రావును మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డిని ఎంసిసి నోడల్ అధికారిగా, పోలీసు అదనపు కమిషనర్ విక్రం సింగ్ మాన్‌ను లా అండ్ ఆండ్ డిస్ట్రిక్ట్ సెక్యూరిటీ ప్లాన్ నోడల్ అధికారిగా నియమించారు. జిహెచ్‌ఎంసి సిపిఆర్‌ఓను మీడియా, కమ్యునికేషన్ నోడల్ అధికారిగా, ఎస్టేట్ అధికారి గీతారాదిక ఐటి రిలేటెడ్ నోడల్ అధికారిగా, డిప్యూటీ కలెక్టర్ పద్మప్రియ, అర్చన, శ్రీకాంత్ రిపోర్ట్ అండ్ రిటైన్స్ నోడల్ అధికారిగా నియమించారు. జిహెచ్‌ఎంసి డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి బేసిక్ మినిమమ్ ఫెసిలిటీస్ నోడల్ అధికారిగా, చీఫ్ మెడికల్ అధికారి పద్మజను హెల్త్ కేర్ ఆఫ్ పోలింగ్ పార్టీ అండ్ ఎలక్టర్స్ నోడల్ ≫2



2లో

గురువారం ఉత్తరాఖండ్‌లోని పార్వతికుండ్ కైలాశిఖరం వద్ద ధ్యానముద్రలో ప్రధాని మోదీ

## కైలాస శిఖరం వద్ద ప్రధాని

**ఉత్తరాఖండ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోదీ**

# అడుగడుగున నిఘా

### 3 రోజుల్లో 20 కోట్లు పైగా పట్టివేత
### అధిక వ్యయం అయ్యే 50 నియోజకవర్గాల్లో కట్టుదిట్టమైన చర్యలు
### తెలంగాణలో ఎన్నికలపై కేంద్ర ఎన్నికల కమిషన్ స్పెషల్ నజర్
### 48 నియోజకవర్గాలు సమస్యాత్మకం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్12:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలపై కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భారీగా ఐఏఎస్,ఐపిఎస్‌ల బదిలీలు చేపట్టింది. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా తలెత్తిన ఇబ్బందులపై అలెర్ట్ అయింది. ఎన్నికల కోడ్ అమలవుతున్న అక్టోబర్ 9వ తేదీ నుంచి గురువారం ఉదయం వరకు భారీగా నగదు పట్టుకున్నారు. దాదాపు 20 కోట్లకు పైగా నగదు సీజ్ చేశారు. షెడ్యూల్ విడుదలైన నాలుగు రోజుల్లోనే కోట్లాది రూపాయలు పట్టుబడటంతో ప్రత్యేక నిఘా పెట్టింది. ఎన్నికల నాటికి డబ్బు పంపిణీ భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం ఉండటంతో వంద బలగాలను తెలంగాణ రాష్ట్రానికి సీఈసీ పంపించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధిక వ్యయం అయ్యే అవకాశం ఉన్న నియోజకవర్గాలపై ఈసీ దృష్టి సారించింది. ఆ తరహా నియోజకవర్గాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనుంది. తీవ్రవాద ప్రభావిత ≫2

# పదేళ్ల అభివృద్ధితో ప్రజల్లోకి

### గడపగడపకూ వెళ్లి ఓట్లు అడగాలి
### అన్ని రంగాలలో అడుగు ముందుకే
### నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్
### తొలి విడతగా 54 సెగ్మెంట్లకు ఇన్‌ఛార్జిల నియామకం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్12:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్‌కి అద్భుతమైన సానుకూల వాతావరణం ఉన్నదని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దులుగా ముందుకు తీసుకెళ్లిన ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వానికి ప్రజలు ముమ్మాటికీ బ్రహ్మరథం పడుతున్నారని కెటిఆర్ తెలిపారు. భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీల తొలి విడత జాబితాను విడుదల చేసింది. 54 నియోజకవర్గాలకుగానూ పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులను ఆయా అసెంబ్లీల ఇన్‌చార్జీలుగా పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జీలుగా నియమించారు. పార్టీ ఇన్‌చార్జీలతో గురువారం సాయంత్రం కెటిఆర్ టెలికాన్పరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి ఆయన దిశానిర్ధేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్‌కి అద్భుతమైన సానుకూల వాతావరణం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం గతపదేళ్లలో చేసినఅభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారినిఓట్లు అడగాలని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రతి ఇంటి గడపకు తీసుకువెళ్లా లని పార్టీ ఇన్‌చార్జీలకు కెటిఆర్ సూచించారు.

ప్రతిపక్ష పార్టీలకు ఎన్నికలు కేవలం హామీలు ఇచ్చేందుకు వేదికలు మాత్రమే అని బిఆర్‌ఎస్ పార్టీకి మాత్రం పదేళ్లలో చేసిన ప్రగతిని ప్రజలకు వివరించే ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. గద పది సంవత్సరాలుగా బిఆర్‌ఎస్ పార్టీ పాలనలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరితో మమేకం కావాలని పార్టీ నాయకులకు సూచించారు. అసెంబ్లీల వారీగా ఇన్‌చార్జీలుగా నియమి తులైన ప్రతి ఒక్క నాయకుడు ఇప్పటి నుంచే పార్టీ విజయానికి అవసరమైన కార్యాచరణను,కార్యక్రమాలను చేపట్టాల్సినబాధ్యత వీరి పైననే ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు వరకు ఆయా నియోజకవర్గాల సంపూర్ణ బాధ్యతను వీరు తీసుకోవాలని సూచించారు. ఈ టెలికాన్పరెన్స్‌లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు పార్టీ ఇన్‌చార్జీలకు పలు సలహాలు,సూచనలు అందించారు. రానున్న 45 రోజుల పాటు నియోజకవర్గంలోనే ఉంటూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో బూత్‌కమిటీల నిర్వహణ మొదలుకొని నియోజకవర్గ స్థాయి వరకు అన్నిదశల్లో పార్టీ ప్రచారం పకడ్బందీగా ఉండేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలని సూచించారు. ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. ఆ దిశగా ఈ 45 రోజుల పాటు విస్తృతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

**పాలమూరు ప్రగతి నివేదికను సిఎంకు అందజేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

రాష్ట్ర ఎక్సైజ్,సాంస్కృతిక మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువార సిఎం కెసిఆర్‌ను ప్రగతి భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను ప్రత్యేకంగా రూపొందించి ముద్రించిన పాలమూరు ప్రగతి నివేదిక పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిపై సమగ్ర సమాచారంతో ≫2

## దళిత బంధు నిలిపివేత

### 2వ తేదీన రెండో విడత ప్రారంభించిన మంత్రి

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో దళిత బంధు పథకాన్ని నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సంక్షేమ పథకాలకు బ్రేక్ పడింది. ఇందులో భాగంగా దళిత బంధు పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ములుగు జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం వద్ద అధికారులు బోర్డు పెట్టారు. గమనిక పేరుతో ఎన్నికల నియమావళి 2023 అమలులో ఉన్నందున దళిత బంధు, ఇతర పథకాలను తాత్కాలికంగా నిలిపివేయడమైనదని అందులో పేర్కొన్నారు. ఇది చూసి ప్రజలు నిరాశతో వెనుతిరుగుతున్నారు. కాగా దళిత బంద్ కింద ప్రభుత్వం అర్హులైన దళితులకు స్వయం ఉపాధి నిమిత్తం 10 లక్షల రూపాయలను ఇస్తోంది. ఇప్పటికే తొలి విడతగా ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసింది. ఈ నెల నుండి రెండో విడత అమలుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 2వ తేదీన మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఈ రెండో విడత దళిత బంధును ప్రారంభించారు. ఈ సందర్భంగా ≫2

# పాలేరు బరిలో షర్మిల




గురువారం హైదరాబాద్‌లో మీడియాతో షర్మిల

### కాంగ్రెస్‌లో విలీనానికి బ్రేక్
### సికిందరాబాద్‌లో అనిల్, మిర్యాలగూడలో విజయమ్మ
### 119 నియోజకవర్గాలలో పోటీకి వెఎస్సార్‌టిపి సై

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాలలో పోటీ చేయాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ నిర్ణయించింది.కాంగ్రెస్ పార్టీలో వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ విలీనానికి సంబంధించి బ్రేక్ పడడంతో ఒంటరిగానే బరిలోకి దిగాలని షర్మిల నిర్ణయించారు. నాలుగు నెలల పాటు ప్రయత్నించినప్పటికీ సానుకూల వాతావరణం ఏర్పడకపోవడంతో అన్ని సెగ్మెంట్లలో అభ్యర్థులను బరిలోకి దించనున్నట్లు వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. గురువారం లోటస్‌పాండ్‌లో పార్టీ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ పార్టీ బి ఫాం కోసం దరఖాస్తు చేసుకోవాలని నేతలకు షర్మిల సూచించారు. 119 నియోజకవర్గాలలో వైఎస్సాఆర్ తెలంగాణ పోటీ చేస్తుందన్నారు. 119 నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇస్తామన్నారు. తాను పాలేరులో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. బ్రదర్ అనిల్‌కుమార్, అదేవిధంగా విజయమ్మ కూడా పోటీ చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కలిసి వెళ్తే ప్రజా వ్యతిరేక ఓటు చీలదని అనుకున్నాం, ప్రజావ్యతిరేక ఓటు చీల్చినా అపఖ్యాతి వస్తుందని అనుకున్నాం. ఓట్లు చీలిస్తే కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడని అని అనుకున్నారు. అందుకే కాంగ్రెస్‌తో చర్చలు జరిపాం, నాలుగు నెలలుగా ఎదురు చూశాం. ఫలితం ≫2



# డిసెంబర్ 9న 'ఇందిరమ్మ రాజ్యం'

### ఎల్‌బి స్టేడియంలో ఆరు గ్యారెంటీలపై సంతకం
### తెలంగాణను తాగుబోతుల అడ్డాగా మార్చిన కెసిఆర్
### కాంగ్రెస్ అనుయాయులపై స్టీఫెన్ రవీంద్ర నిఘా
### భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చేందుకు నేను సిద్ధం, అక్బరుద్దీన్ వస్తావా?!: పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 12,ప్రభాతవార్త:** తెలంగాణలో డిసెంబర్9న ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడంతోపాటు ఎల్బీ స్టేడియంలో ఆరు గ్యారెంటీలపై సంతకం పెట్టడం ఖాయమన్నారు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పరిగిని నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి కమతం రాంరెడ్డి కుమారుడు మాజి డిసిసిబి చైర్మన్ కమతం శ్రీనివాసరెడ్డి, తాండూర్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత సంపత్ మాజీడిసిసి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గంకు చెందిన ఇల్లంతకుంట, మానకొండూర్ ఎంపిపి ఇతర నేతలు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరినారు. రేవంత్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సందర్భంగా రేవంత్‌రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణకు ఇచ్చిన హామిలు నెరవేరుస్తారని సోనియాగాంధీ తొమ్మిదేళ్ళుగా ఎదురుచూశారు,కానీ నాలుగు కోట్ల మంది ప్రజలను మోసగించినట్టే సోనియాగాంధీని కూడా ముఖ్యమంత్రి మోసగించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని భావించిన సోనియమ్మ ఆరు గ్యారెంటీ పథకాలను సెప్టెంబర్ 17న ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి ≫2

# ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి

### దీటుగా తిప్పికొడుతున్న ఇజ్రాయెల్
### ప్రవాసభారతీయులను వెనక్కి రప్పించేందుకు 'ఆపరేషన్ అజయ్'
### శవాల దిబ్బగా మారిన గాజా



గాజాలో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్న స్థానికులు

**టెల్‌అవీవ్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడితో భగ్గుమన్న పశ్చిమాసియాలో ఉద్రిక్తత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇప్పటికే గాజాను అష్టదిగ్బంధనం చేసిన ఇజ్రాయెల్.. వైమానిక దాడులతో ఆ నగరంపై విరుచుకుపడుతోంది. ఇటు హమాస్ కూడా ఇజ్రాయెల్ సైన్యంపై రాకెట్లతో ఎదురుదాడికి దిగుతోంది. హమాస్‌కు మద్దతుగా లెబనాన్, సిరియా చేతులు కలపడంతో ఇజ్రాయెల్ మూడు వైపుల నుంచి దాడులను ఎదుర్కొంటోంది. ఈ ప్రతీకార పోరులో ఇరువైపులా 2,200 మంది మృత్యువాత పడ్డారు. ఇజ్రాయెల్‌లో 1,200, గాజాలో ≫2

## నేటి నుంచి బడులకు దసరా సెలవులు

### 26న పునః ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నేటి(శుక్రవారం) నుంచి పాఠశాలలకు దసరా సెలవులు కొనసాగనున్నాయి. ఈ నెల 13 నుంచి 25 వరకు దసరా సెలవులను ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు దసరా సెలవులు కొనసాగనున్నాయి. దసరా సెలవుల సమయంలో ఏ యాజమాన్యం కూడా పాఠశాలలను కొనసాగించడం కానీ.. క్లాసులను నిర్వహించకూడదని పాఠశాల విద్య శాఖ ప్రకటించింది. ≫2

వార్త


ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# వెట్టిచాకిరిలో రక్షకభటులు?


రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటు సాధారణ ప్రజలతోపాటు ఇటు అధికారవర్గాలను కూడా ఇబ్బందికి గురి చేస్తున్నది. ఎర్ర బుగ్గ, నీలిబుగ్గ పెట్టుకోవడానికి వీలుకల్పించే నిబంధనలు ఏనాడో రద్దుచేసినా ఇప్పటికీ కొన్నిరాష్ట్రాల్లో ఆ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. వాస్తవంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రితో సహా అన్నివాహనాలపై ఈ బుగ్గల సంస్కృతి కనుమరుగైపోతుందని ఆశించారు. అత్యవసరం సేవలు అందించే అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు లాంటి వాటికి మాత్రమే నీలిదీపాన్ని వాడేందుకు మినహాయింపు ఇచ్చారు.ఎర్రదీపం, నీలిదీపం తొలగింపునకు వీలుగా కేంద్రమోటారు వాహన నిబంధనలు 1989 సవరణలు చేస్తున్నట్లు అప్పటి కేంద్రమంత్రి ప్రకటించారు. అంతేకాదు ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు వ్యక్తులు వాడే వాహనాలపై ఈ బుగ్గలు ఏర్పర్చడానికి వీలులేదని సైరన్‌లు కూడా రద్దు చేస్తున్నట్లు అప్పట్లో అధికారికంగా ప్రకటించారు. బుగ్గకార్లేకాదు విఐపి సంస్కృతి, వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీ వ్యవస్థ మన ప్రజాస్వామ్యంలో నేటికీ ఏదోఒక రూపంలో కొనసాగుతుండడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంత మొందించేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. ఆర్డర్లీ వ్యవస్థన్నా, మరే పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండే ఈ దుస్సంప్రదాయం కొనసాగుతున్నది. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత పెంచేందుకు నాటి బ్రిటిష్ ప్రభువులు 1861లో ప్రవేశపెట్టిన పోలీసు చట్టం నేటికీ అమలవుతోంది. ఆ చట్టప్రకారమే పోలీసు ఉన్నతాధికారులు సహకరించేందుకు ఆర్డర్లీవ్యవస్థను బ్రిటిష్ పాలకులు రూపొందించారు. ఇటీవల మద్రాసు హైకోర్టు కూడా ఈ వ్యవస్థ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తుపాకుల ఫైరింగ్‌లలో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో ఇంటి పనులు చేయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడేకాదు గతంలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు పాలకుల దృష్టికివచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1979లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19న జీవో 612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సీటరీ అలవెన్సు కింద రూ.120 నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. ఒకటి రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా తర్వాత యధాతథంగా కొనసాగించారు. అటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సీటరీ అలవెన్సు తీసుకుంటూనే ఆర్డర్లీని నియమించుకోవడంతో డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థ నియంత్రించలేకపోతుండడంతో 1988లో అక్టోబరు 31 కాంపెన్సీటరీ అలవెన్సు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అలవెన్సు రద్దు కావడంతో వారిని నియమించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ వల్ల ముఖ్యంగా కిందిస్థాయిలో ఉన్న హోంగార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలా పాలకులు పదేపదే ప్రకటించినా అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థ దూరంకాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడో తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పనిచేస్తున్న వారు తమ గోడులను వెళ్లబోసు కున్నప్పుడు విచారణ చేసి పెద్దపెద్ద ప్రకట నలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు నటించి ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సంస్కృతి కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఐక్యరాజ్యసమితి ప్రమాణాల ప్రకారం ప్రతి లక్ష మంది జనా భాకు సగటున 222 మంది పోలీసు సిబ్బంది ఉండాలి.భారత్‌లో కేవలం 137మంది మాత్రమే ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సిబ్బందితో ఇంటి సొంత పనులు చేయించుకోవడం, మిగిలిన వారిపై పనిఒత్తిడి ఎంత పెంచుతుందో మనసు పెట్టి ఆలోచించాలి. అంతే కాదు గతంలో అంతగా చదువుకున్నవారు హోంగార్డులు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక మరోదిక్కులేక ఇదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకు డిగ్రీ పోస్టుగ్రాడ్యు యేషన్ చదివిన వారు కూడా క్యూ కడుతున్నారు. అటువంటి వారితో ఇంటిపనులు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇక భద్రత కోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరు నేతలు వ్యక్తిగత పనుల కోసం వాడు కోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణ కోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకే చోట ఉండడం తుపాకి వాడే పద్ధతులను, విధానాలను మరిచిపోవడంతో అటెండర్లుగానే కొనసాగుతున్నారు. ఆర్డర్లీ పేరు అన్ని శాఖల్లో లేకపోయినా ఏరూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలివేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులే. సాటిమానవులన్న విషయాన్ని విస్మరించరాదు. అందరిలాగే వారికి ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృథా చేయకు.



షేక్‌స్పియర్

# కులగణనపై చిత్తశుద్ధిలేని కేంద్రం!

**బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తుతరాలు నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్ధాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారంమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడంతోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి.**

డా.యం. సురేష్ బాబు

ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులాల సర్వే 2023 ఫలితాలను విడుదల చేసింది. ఇది ఇతర వెనుకబడిన తరగతులు,అత్యంత వెనుకబడిన తరగతులు కలిసి రాష్ట్ర మొత్తం జనాభాలో 63శాతం ఉన్నట్లు వెల్లడించింది. బీహార్‌లో నిర్వహించిన కులగణన మతాన్ని చీల్చేదిగా ఉందని ప్రధాని పరోక్షంగా వెల్లడించారు. అలాగే కులగణన అమలు చేయకుండా చేయాలని సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేశారు. అమ్మా పెట్టదు అడుక్కు తినమని చెప్పదు అన్నట్లుంది కేంద్రం పోకడ. మరోవైపు తెలంగాణలో అరవైశాతం ఉన్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చారు. దేశంలోని రాజస్థాన్‌లో కులగణన ప్రక్రియ ప్రారంభమైనది. అన్ని రాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందే. బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు ఎంత శాతం ఉన్నారని తెలుస్తుంది. కులగణన చేపట్టక కేవలం ఎనిమిది శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభాలో 57 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27 శాతం రిజర్వేషన్స్ కల్పించారు. ఓబిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండల స్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవైశాతం వెనుకబడిన తరగతులలో ఉన్నాయి. ఇప్పుడు వచ్చే సార్వత్రిక ఎన్నికలలోగా ఓబిసి వాటా భవిష్యత్తు ఏంటో తేల్చాలి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేయబోమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి ఉంటున్నది. బిసి కుల గణనను చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు. కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తెలుతుంది. దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని సర్కారు ఆ పని చేయడం లేదు. తెలంగాణ, బీహార్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, తమిళనాడు ముఖ్యమంత్రులు కులాల లెక్కలు తీయాలని కోరారు. అసెంబ్లీల్లో తీర్మానాలు సైతం చేశారు. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది.రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకొస్తేనే దోపిడీ చేసేవారికి అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.



బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబిసిల్లో 983 కులాలకు ఐదేళ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాలా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్‌ఏఎల్ ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడాలి. బిసిల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 57 శాతం బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతోపాటు బిసిలకు వచ్చే వాటాను కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబిసి వర్గాలకు ఎక్కడ నుంచి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే. కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం, అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి పది శాతం రిజర్వేషన్లేనా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేకపోవడంతో పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చ జరగాలి. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీంతీర్పు ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. బిసి బిల్లును పార్లమెంటులో అడ్డుకొని బిసిలకు దక్కకుండా అప్పట్లో కేంద్రంలో ఉన్న పార్టీయే చేసిందనే ఆరోపణలున్నాయి. బిసి కులగణనను చేయకుండా మొత్తం బిసి, ఎస్సీ,ఎస్టీ మైనార్టీల చట్టసభలలోని ఎంపిలు, ఎమ్మెల్యేల సీట్లు అన్ని కేంద్రప్రభుత్వంలోని అగ్రవర్గాలు, అగ్రకులాలు అనుభవిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చే పార్టీలకు పట్టం కట్టాలి. బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తు తరాలు నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్ధాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారంమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడం తోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి. ●

# మేనిఫెస్టోలోని హామీలు నెరవేరుస్తారా?




ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్టు

ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. పార్టీలు సైతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈనెల 15న మేనిఫెస్టోను విడుదల చేస్తామని అధికార బిఆర్ఎస్ ప్రకటించింది. ఇంకా కసరత్తు జరుగుతున్నదని కాంగ్రెస్‌పార్టీ చెబుతున్నది. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని బిజెపి పేర్కొంటున్నది. దీంతో ప్రజలకు ఏం కావాలో ప్రధాన పార్టీలు ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో తీవ్ర జాప్యమున్నా ఎన్నికల కదనరంగంలో మాత్రం కాంగ్రెస్ ముందుగానే దూకిందని చెప్పాలి. గత మేలో వరంగల్‌లో రాహుల్ గాంధీతో సభ నిర్వహించి 'రైతు డిక్లరేషన్'ను 'హస్తం' పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వస్తే రైతులకు ఏమేం చేస్తామో ఆ డిక్లరేషన్‌లో పేర్కొన్నది. ఆ తర్వాత ఎస్సీ,ఎస్టీ, యూత్ డిక్లరేషన్లను ప్రకటించింది. దీంతోపాటు మహిళా, బిసి, వివిధ డిక్లరేషన్లను ప్రక టించడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయి. అయితే మేనిఫెస్టోను ఇప్పటికీ ఎందుకు ఫైనల్ చేయడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. కమిటీ ఇంకెంత కాలం అభిప్రాయాలను సేకరిస్తుందోననే అనుమానం కాంగ్రెస్ కార్యకర్తల్లోనే నెలకొన్నది. ఈ కసరత్తును త్వరగా ముగించి మేనిఫెస్టోను ప్రకటించకపోతే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కష్టమవుతుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నది. అందరి కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి దూకుడు మీదున్న బిఆర్ఎస్ ఇప్పటికీ తన మేనిఫెస్టోను విడుదల చేయలేదు. అయితే అక్టోబరు 15న రిలీజ్ చేస్తామని ఇటీవల డేట్‌ను ఫిక్స్ చేసింది. పదేళ్లుగా అధి కారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజలకు ఏం కావాలో ఇంకా తెలుసు కోలేకపోయిందా అనే ప్రశ్న సామాన్యుల నుంచి వ్యక్తమవుతు న్నది. గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ పూర్తి స్థాయిలో నెరవేర్చలేకపోయింది. దీంతో ఇష్టానుసారంగా హామీలు ఇచ్చేస్తే బడ్జెట్ సెట్ చేయడం కష్టమేనని బిఆర్ఎస్‌కు అనుభవపూర్వకంగా తెలుసు. దీంతో అధికారంలో ఉన్నప్పుడే గృహలక్ష్మి, బిసి, మైనార్టీలకు చేయూత లాంటి స్కీమ్స్‌ను ముందుగానే ప్రవేశపెట్టి అమలును స్టార్ట్ చేసింది. అయితే తూతూ మంత్రంగా అమలు చేయడంతో వీటివల్ల ప్రజల్లో పార్టీ పట్ల పాజిటివిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ హామీల వర్షం కురిపిస్తుండడంతో తప్పనిసరిగా మేనిఫెస్టోలో పలు హామీలను చేర్చేందుకు బిఆర్ఎస్ రెడీ అయినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మహాలక్ష్మి పేరుతో 'హస్తం' ఇచ్చిన గ్యారంటీలకు దీటుగా మహిళల కోసం కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని బిఆర్ఎస్ భావి స్తున్నది. మహిళల కోసం బిఆర్ఎస్ తెచ్చే స్కీమ్ ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ చేస్తుందని మంత్రిఒకరు వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనం. అయితే మేనిఫెస్టో రిలీజ్‌లో ఆలస్యం చేస్తుండడంతో అది పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లగలమా అనే అనుమానం క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి వ్యక్తమవుతున్నది. కర్ణాటక ఎలక్షన్స్ కంటే ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే. అయితే కన్నడ ఓటర్లు బిజెపిని తిరస్కరించడంతో తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. మరోవైపు బండి సంజయ్‌ను స్టేట్ చీఫ్ పదవి నుంచి తొలగించడంతో బిజెపి పతనం మొదలైంది. అయితే మేనిఫెస్టో తయారీని ఆపార్టీ లైట్ తీసుకుంటున్నట్లు అర్థమవుతున్నది. తాము ఉచితాలకు వ్యతిరేకమని ఇప్పటికే పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు బహిరంగంగానే చెబుతారు. సంక్షేమమే తమ ధ్యేయమని చెబుతారు. దీంతో బిజెపి మేనిఫెస్టో పట్ల ప్రజల్లోనూ ఆసక్తి కనిపించడం లేదు. అందుకే మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ అంతశ్రద్ధ తీసుకుంటున్నట్లు కనిపించడం లేదు. షెడ్యూల్ రావడానికి ఐదు రోజుల ముందు మాజీ ఎంపి వివేక వెంకటస్వామి నేతృత్వంలో మేనిఫెస్టో కమిటీని ఆ పార్టీ ఏర్పాటు చేసింది. అయితే ఆ కమిటీ కూడా మేనిఫెస్టోపై పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికీ అభిప్రాయాల సేకరణలోనే ఆ కమిటీ ఉన్నది. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉచితవిద్య, ఉచిత వైద్యం,అందచేస్తామని ప్రకటించారు. ఇది నోటిమాటగానే తప్పా దీన్ని ఎలా అమలు చేస్తారో క్లారిటీ ఇవ్వలేదు. అయితే దశాబ్దాలుగా ప్రజలను పాలించిన, పాలిస్తున్న పార్టీలు ప్రజలకు ఏం కావాలో ఇప్పటికీ తెలుసుకోకపోవడం విడ్డూరంగానే ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

# ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఆగేదెప్పుడు?

డాక్టర్ కె.ఆసయ్య

ఇజ్రాయెల్‌పై పాలస్తీనా టెర్రరిస్టు గ్రూపు హమాస్ జరిపిన మిస్సైళ్ల దాడులు హఠాత్తుగా చేయడం వలన దాదాపు 300 మంది మరణించగా 1750 మందికిపైగా గాయపడడం ప్రపంచ దేశాలను విస్మయానికి గురి చేసింది. శనివారం ఉదయం హమాస్ మిస్సైళ్లను ఇజ్రాయెల్ ప్రజల నివాసాల మీద వేయడంతో వెంటనే ఇజ్రాయెలీ సైన్యం తిరిగి దాడులు చేయడంతో పాలస్తీనీయులు చనిపోవడంతో 1600 మంది గాయపడడం జరిగింది. ఇజ్రాయెల్ ప్రధాని నేతానాహ్యూ దేశంలో అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. దానితో పాలక ఆర్మీ త్రివిధ దళాలు అప్రమత్తమై యుద్ధసన్నద్ధులు అయ్యాయి. హమాస్ పాలస్తీనీయులకు సౌది అరేబియా, ఇరాన్‌లు మద్దతు ప్రకటించాయి. వీటికి తోడు పాలస్తీనీయులకు రష్యా దాని మిత్ర దేశాలు కూడా మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెలు అత్యయిక పరిస్థితికి, ఇజ్రాయెలు దాడులకు అమెరికా అన్ని విధాలుగా మద్దతును తెలిపింది. యుద్ధానికి కావలసిన యుద్ధ సామాగ్రి మోరల్ సపోర్టు చేయడానికి నిర్ణయించింది. పాలస్తీనా ప్రాంతంలోని గాజా ప్రాంతంలో బంకర్లలో నివసిస్తూ హఠాత్తుగా ఇజ్రాయెలీయుల మీద దాడులు చేయడానికి సిద్ధంగా ఉండి సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయ అధికారం బలహీనమవ్వడం అంటే నెతానాహ్యూకు, తమ పార్టీకి పూర్తి మెజార్టీ ఎన్నికలలో లభించకపోవడంతో నెతానాహ్యూ మూడు నెలల్లో ఎన్నికలు మూడు సార్లు జరగడంతో నెతానాహ్యూకు పూర్తి మెజార్టీ లభించకపోవడంతో ఆ ప్రభావం ఇంటెలిజెన్సు, సర్వయిలెన్సు, సిస్టమ్స్, రక్షణ, త్రివిధ దళాలు పట్టుపై లూస్‌నెస్ ఏర్పడి అప్రమత్తత రక్షణ వర్గాలలో కరవైంది. ఇజ్రాయెలు ఆక్రమిత పాలస్తీనా ప్రాంతమైన గాజా ప్రాంతంలో దాగిన హమాస్ ఉగ్రవాదులు అదనంగా ఎంచుకొని ఇజ్రాయెలీయులపై దండయాత్రకు పాల్పడి విచ్చలవిడిగా మిస్సైళ్లను ఉపయోగించి పౌరులపై వదిలింది. దీనికి స్పందించిన ఇజ్రాయెల్/ రక్షణ దళాలు దాడులు చేశాయి. విజయవంతంగా హమాస్ దాడులను తిప్పికొట్టినాయి. ఈ ఇజ్రాయెలు మధ్య ఆసియా దేశాలతో కలిసి పనిచేయడానికి ఇటీవల సంయుక్తంగా పనిచేయడానికి నిర్ణయించాయి. అరబ్బులు, యూదులు, ముస్లింలు మధ్య నుంచి ఆలోచనలు చోటు చేసుకొన్నా వాటిని అమలు చేయడం ద్వారా మధ్య ఆసియా దేశాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంచుకొనే లోపల హమాస్ దాడులవల్ల అన్ని ఆశల మీద నీళ్ల చల్లినట్లయింది. తిరిగి పాత వైరుధ్యాలకు జీవం పోసుకున్నట్లయింది. 1948 మే 16న ఇజ్రాయెల్ బెల్‌ఫోర్టు ప్రకటనతో అవతరించాక అరబ్బు దేశాలు ఈజిప్టు, సిరియా, లెబనాన్, తదితర దేశాలు దాడులు చేశాయి. పలుసార్లు ఇజ్రాయెల్ యూదులను మట్టుపెట్టాలని ఎంచి ఎన్నోసార్లు దాడులు చేశాయి. అయినా ఇజ్రాయెలుకు అగ్రరాజ్యం పెద్ద దేశాలు సహకారంతో అరబ్బు దేశాలను ఇజ్రాయెలు నియంత్రించగలిగింది. 1973, 1977 లలో అరబ్బులను కలిసి కట్టుగా



యుద్ధం చేయగా ఇజ్రాయె యూదులదే పైచేయి అయింది. ఇజ్రాయెల్‌ను సుయాజ్ కాలువ, గాజాస్ట్రిప్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని నియంత్రించుటకు అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, జర్మనీల మద్దతు విజేతగా నిలబడటయే కాక ఇజ్రాయెలు గెరిల్లా టాక్టిక్ యుద్ధం దాడులకు జయించి అగ్రరాజ్యం అమెరికాకు మద్దతుతో నిలదొక్కుకున్నదనుట సత్యదూరం కాదు. ఇజ్రాయెల్ యూదులు తెలివి మంతులు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పెద్ద దేశాలకు యూదులకు విరుద్ధంగా పనిచేయగా మొత్తం యూదులు ఐరోపా,అమెరికా తదితర దేశాలకు తరలిన యూదులు ఇజ్రాయెల్‌కు మద్దతు తెలుపుతూ సహాయపడ్డారు. ముఖ్యంగా అమెరికా చేరిన యూదులు షిప్పింగ్, రవాణా, ఎయిర్ స్పేస్ రంగంలోను, ఆయుధాల ఉత్పత్తి రంగంలో వెలుగొంది మొత్తం అమెరికా బ్యాంకు లను బలపరిచి ధనిక దేశం చేశారు. అంతేగాక అమెరికా బ్యాంకుల నుంచి యూదులు తమ డిపాజట్లు తీసుకుంటే ఆ బ్యాంకులు గుల్లపోయి దివాలా తీస్తాయి. అందుకే అన్ని రంగాల్లో యూదులు వ్యాపారాలను ప్రోత్సహించి తద్వారా అమెరికన్లు ఇజ్రాయెలును మద్దతునిచ్చేట్లు చేసుకొన్నారు. మరో విధంగా చూసినా యూదులకు ప్రపంచంలో ఏకైక దేశం ఇజ్రాయిల్. దీనికి అన్ని రకాలుగా సపోర్టు పలుకుతున్నారు. యూదులు నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు తెలివిమంతులని పేరు పొందారు. ప్రపంచంలో నోబెల్ బహుమతులను సాధించుకున్న శాస్త్రవేత్తలలో యూదులే అధికంగా ఉండటం గమనార్హం. ఇజ్రాయెలు ఆరోగ్యం,వైద్యరంగం వ్యవసాయంలలో ప్రసిద్ధి చెందింది. నూతన ఆర్థిక వంగడాలు విత్తనాలు కనిపెట్టడం, స్ప్రింకర్‌ఇరిగేషన్ అభివృద్ధి తయారుచేసిన శాస్త్రవేత్తలున్నారు. మానవ బాంబునూ కనిపెట్టింది కూడాయూదులే. ఎ.కె 47 గన్‌లను ఫైటర్ హెలికాప్టర్లను ప్రపంచానికి అందించిన వారు కూడా ఆయా దేశాలలో నివసించిన యూదు శాస్త్రవేత్తలే కారణం అయ్యారు.దానితో ఇజ్రాయెల్‌పై చుట్టుపక్కదేశాలు అసూయా,ద్వేషం, కార్పణ్యంతో తరచు ఇజ్రాయెలీ యూదులపై యుద్ధం చేయడం, వారిని నష్టపరచడం సహజంగా జరుగుతూనే ఉండేది. ఇప్పుడు మరి రెండు దశాబ్దాలుగా శాంతియుతంగా ఉన్న దేశపు చుట్టుపక్కల అరబ్బుదేశాలు కక్షకట్టి యూదులపై దండెత్తి యుద్ధంచేసి నష్టపరుస్తున్నాయి. అంతేగాక హమాస్ అనే ఉగ్రవాద సంస్థ పాలస్తీనీయులది. యూదులను నాశనం చేసి యూదులకు ఇజ్రాయెలీ లేకుండా చేయడానికి హమాస్ 1996లో ఏర్పడింది. ఆనాటి నుండి హమాస్ అరబ్బుల మద్దతు ఉగ్రవాద వ్యవస్థగా పనిచేస్తుంది. ఇజ్రాయెలీయులు దేశాన్ని ఐక్యరాజ్యసమితి టెర్రరిటస్టు దేశంగా ప్రకటించింది. ఆ తరువాత ఇజ్రాయెలు దేశంలో ఎన్నో ఉగ్రవాదాలుకు మద్దతునిస్తూ వస్తుంది. ఇజ్రాయెలు దేశం మానవ బాంబు తయారు విధానాన్ని రహస్య వ్యవస్థ ద్వారా అందించడమేకాక ఆయా మిలిటరీ గ్రూపులకు శిక్షణ, తర్ఫీదునివ్వడం ద్వారా లాభాలు పొందుతుంది. యూదు దేశం వారు ఎప్పుడు అర్బు దేశాలతో ఘర్షణ, దాడులు, యుద్ధాలకు తరచు తోడ్పడుతుంది. ఇప్పుడు అవే ఉగ్రవాదులు హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి సామాన్య ప్రజలకు ఎన్నో ఇబ్బందులు సృష్టించుతున్నారు. ఇజ్రాయెలు దేశంలో యుద్ధం వచ్చినప్పుడు బంకర్లలో తలదాచుకొంటారు.ఇజ్రాయెలు హమాస్ దాడుల వలన దేశంలో అత్యయిక పరిస్థితి విధించి ఎదురు దాడులతో గాజాలో ఉన్న హమాస్ ఉగ్రవాదులను మట్టుపెట్టింది. ఇరాన్, సౌదీ అరేబియాకు అమెరికా ఇచ్చిన డబ్బుతోనే తిరిగి యూదుల మీద దాడులు చేసి మట్టుపెట్టడానికి ప్రయత్నించి వారే మట్టి కలిసిపోవడం జరిగింది. ఇందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా ఆర్థిక, ఆయుధ సహాయం సాంకేతిక పరిజ్ఞానమే కారణం. ●

# ప్రజావాక్కు



## చిన్న రైల్వే స్టేషన్లపై చిన్నచూపు

కరోనా తర్వాత పలు చిన్నరైల్వేస్టేషన్లను రైల్వేశాఖ పట్టించుకోవడం తగ్గించేసింది. కరోనా కాలంలో రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ అనంతరం తిరిగి రైళ్లను నడుపుతున్నప్పటికీ పలు ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి నడుపుతుంది. ఈ కారణంగా చిన్న రైల్వేస్టేషన్లలో వీటిని నిలపడం లేదు. దీంతో ప్రయాణికులు రోడ్డుమార్గాలపై ఆధారపడాల్సి వస్తుంది. సరుకు రవాణాకు ఇబ్బంది పడటమే కాక అధిక వ్యయం ఖర్చు చేయాల్సి వస్తుంది. కూరగాయలు, పాలు, ఇతర చిరు వ్యాపారాలు చేసుకునే వారికి కూడా సమస్యలు తప్పడం లేదు. రైళ్ల నిలపకపోవడంతో ప్లాట్‌ఫారం,స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా కన్పిస్తున్నాయి. ఆదాయం సాకుగా చూపి చిన్న స్టేషన్లపై చిన్నచూపు చూపడం తగదు. ఆదాయమే పరమావధిగా కాక ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయిన పల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంతపెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వందమంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు. ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడంవలన కొనుగోలుదారులకు అమ్మకందారులకుచాలాఇబ్బంది కలుగుతున్నది. ఇరుక్కురోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక షెడ్లస్థానంలో శాశ్వతప్రాతిపదికన సాంకేతిక పద్ధతిలో మార్కెట్ నిర్మించి అన్ని వసతులు కల్పించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

## ఎందుకిన్ని పార్టీలు

రాజకీయ నాయకులకే కాదు ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి కూడాఅధికార దాహం, పదవీవ్యామోహం అనేవి చాలా ఎక్కువగా ఉంటున్నాయి.వీటికోసం ఎవరుపడితే వారు సొంత పార్టీలు పెట్టుకుని రాజకీయాల్లోకి వస్తున్నారు. తమ చేతలతో మాటలతోపాలనచేస్తున్నవారిని డిస్టర్బ్ చేస్తున్నారు.ఇలా చేయడంవల్ల ప్రజల మద్దతులభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడం కంటె మూర్ఖత్వం ఉండదు.వల్ల ప్రజల మద్దతు లభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడంకంటె మూర్ఖత్వం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

## విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగు రాష్ట్రాలనుండి అమెరికాదేశంలో స్థిరపడ్డవారు, ఉన్నత విద్యకోసం వెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. ప్రతి యేటా లక్షలాది మంది తెలుగు విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా బాటపడుతున్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమానసౌకర్యం లేదు. హైదరాబాద్ నుండి ఖతార్, జర్మనీ,లండన్, దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి సుమారు ఇరవై ఆరుగంటల సమయం పడుతుంది. ప్రయాణం కన్నా ఆయా విమానాశ్రయంలలో ఆగే సమయం ఎక్కువగా ఉంది. లగేజీ మళ్లీ వేరే విమానంలోకి మార్చడం, ఎక్కడంఇబ్బందికరంగా మారుతుంది. అదే హైదరాబాద్ నుండి అమెరికాకి నేరుగా వెళ్లాలంటే సుమారు పదుమూడు గంటల సమయం పడుతుంది. కావున కేంద్ర ప్రభుత్వం తెలం గాణ రాజధాని అయిన హైదరాబాద్‌నుండి నేరుగా విమాన సౌకర్యాన్ని అమెరికాకు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సమర్థవంతమైన నాయకుని ఎన్నుకో..

ప్రస్తుతం సమాజంలో మంచి నాయకుల్ని ఎన్నుకోలేకపోతున్నాం.దానికి కారణం మనం అజ్ఞానంలో ఉండటమా మరేదైనా కారణాలు కావచ్చు. కొందరు నాయకులు ప్రజల మేలుని కోరకుండా పదవీవ్యామోహంలో పదవులు చేపట్టడం వల్ల అనుకున్నస్థాయిలో అభివృద్ధి సాధించలేకపోవడమే కాకుండా ప్రజల్లోకి వెళితే నాలుగు మాటలు అర్థవంతంగా, చైతన్యవంతంగా మాట్లాడలేకపోతున్నారు. కాబట్టి సమాజం మీద అవగాహన ఉండిసేవే లక్ష్యంగా ఉన్ననాయకున్ని ఎన్నుకోవడం ఉత్తమమైనది.తద్వారా సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుంది.

-కాల్వనిఖిత, సిద్ధిపేట

## ఉగ్రవాదం అగ్రరాజ్యాల చలువ

ఇజ్రాయెల్‌పై హమస్ తీవ్రవాద సంస్థ దాడి ఫలితంగా వందలాది పౌరులు ప్రాణాలుకోల్పోవడం,కొనసాగుతున్న ఇజ్రాయెల్ ప్రతిదాడిలో అంతేస్థాయిలో గాజా పౌరుల ప్రాణాలు పోవడం అత్యంతబాధాకరం. బీకరపోరు ఆయాదేశాల మధ్యనున్న జాతి వైరానికి దర్పణం కాదు. ఏడు దశాబ్దాల క్రితం ఇజ్రాయిల్ పుట్టుక మొదలు పాలస్తీనాతో సమరం మొదలైంది.పాలస్తీనాను దశలవారీగా ఆక్రమిస్తూ దాడి చేస్తూ ఇజ్రాయెల్ తన బలం నిలుపుకుంటుంది.ప్రపంచ దేశాలుఏదోఒక వైపు నుండికాకుండా పై నుండి చూస్తేనే అసలు సమస్య అర్థమవుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



గురువారం ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్‌లో గిరిజన ప్రాంతాలను సందర్శించి డ్రమ్స్ వాయిస్తున్న ప్రధాన నరేంద్రమోడీ

# బాట్లా హౌస్ కేసు.. ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్‌కు మరణశిక్ష తగ్గింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల నాటి ఈ కేసులో ఉరిశిక్ష పడిన దోషి, ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్ మరణశిక్షను ధృవీకరించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. అతడి శిక్షను జీవిత ఖైదుగా మారుస్తున్నట్లు వెల్లడించింది. ఢిల్లీ పోలీసు ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ హత్య, ఇతర అభియోగాలపై రెండేళ్ల క్రితం ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. 2008 సెప్టెంబరు 13న ఢిల్లీలోని అయిదు ప్రదేశాల్లో బాంబు పేలుళ్లు జరిగాయి. ఆ ఘటనలో 39 మంది మృతిచెందగా మరో 150 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన ఆరు రోజులకు ఢిల్లీ స్పెషల్ పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా ఓ ఆపరేషన్ చేపట్టారు. ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో జామియా నగర్‌లోని బాట్లా హౌస్ ప్రాంతంలోని ఓ భవనానికి వెళ్లారు. పోలీసులను చూసి వెంటనే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ శర్మ అమరుడయ్యారు. పోలీసులు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ఆరిజ్‌ఖాన్, షాజాద్ అహ్మద్ పరారయ్యారు. ఇందులో షాజాద్‌ను 2010లో పోలీసులు అరెస్టు చేశారు. 2013 జులైలో అతనికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. పరారీలోని ఆరిజ్‌ఖాన్‌ను పదేళ్ల తర్వాత 2018లో నేపాల్‌లో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపర్చారు. ఆ తర్వాత ఈ కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చింది. ఇది అరుదైన కేసుల్లో ఒకటిగా పేర్కొన్న న్యాయస్థానం అతడికి మరణశిక్ష ఖరారు చేసింది. దీంతోపాటు రూ.11లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ.10 లక్షలను మోహన్‌చంద్ శర్మ కుటుంబానికి ఇవ్వాలని ఆదేశించింది. అయితే ట్రయల్ కోర్టు ఏ దోషికైనా ఉరిశిక్ష విధిస్తే ఆ తీర్పును హైకోర్టు పరిశీలించి శిక్షను ధృవీకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆరిజ్‌ఖాన్ శిక్షను ధృవీకరించేందుకు హైకోర్టుకు రిఫరెన్స్ రాగా అతడి శిక్షను జీవితఖైదుకు తగ్గిస్తూ నేడు తీర్పు వెలువరించింది. అప్పట్లో బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌పై రాజకీయ దుమారం రేగింది. ఇది నకిలీ ఎన్‌కౌండర్ అని హక్కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు విమర్శించాయి. అమాయకులైన యువకులను పోలీసులు హత్య చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ ఎన్‌కౌంటర్‌పై విచారణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పోలీసులకు క్లీన్‌చిట్ లభించింది.

# గంగాజలంపై జిఎస్టీ: విమర్శలతో వెనక్కితగ్గిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** పవిత్ర గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడం పట్ల నరేంద్ర మోడీ సర్కార్ లక్ష్యంగా విపక్షాలు విరుచుకుపడటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దేశవ్యాప్తంగా ప్రజలు గంగా నదిలో స్నానం చేసి పూజాదికాలు నిర్వహించే క్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీవ్ర విమర్శలకు



తావిచ్చింది. గంగాజలంపై జిఎస్టీని మినహాయించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రత్యక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు వివరణ ఇచ్చింది. ప్రధాని మోడీ సారథ్యంలోని కాషాయ సర్కార్ పవిత్ర గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడం దారుణమని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రతి భారతీయుడి పుట్టుక నుంచి మరణం వరకూ మోక్ష సాధనంగా గంగామాతను భావిస్తారని ఖర్గే ట్వీట్ చేశారు. మోడీజీ మీరు ఈ రోజు ఉత్తరాఖండ్‌లో ఉండగా, మీ ప్రభుత్వం పవిత్ర గంగాజలంపైనే 18 శాతం జిఎస్టీ విధించింది. గంగాజలాన్ని ఇంటికి తీసుకువెళ్లేందుకు ఆర్డర్ ఇచ్చిన వారిపై పన్ను భారం అధికంగా ఉంటుందని, ఇది మీ ప్రభుత్వ నిర్వాకమని ఖర్గే ఆరోపించారు. గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడాన్ని చత్తీస్‌గఢ్ సిఎం, కాంగ్రెస్ నేత భూపేష్ బఘేల్ తప్పుపట్టారు. ఇది నకిలీ రామభక్తి అంటూ విమర్శలు గుప్పించారు. గంగాజలంపై పన్ను భారం రాజకీయ మలుపు తీసుకోవడంతో కేంద్రం దిద్దుబాటు చర్యలుచేపట్టింది. గంగాజలానికి పన్ను మినహాయింపు ఉంటుందని సిబిఐసి ట్విటర్ వేదికగా వివరణ ఇచ్చింది.

# రష్యా బయటకు పుతిన్.. ఈ యేడాదిలో తొలిసారి!

**మాస్కో,అక్టోబరు12 :** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఏడాదిలో తొలిసారి స్వదేశం దాటి బయటకు వచ్చారు. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ శిఖరాగ్ర సదస్సు (సిఐఎస్)లో పాల్గొనేం దుకుగానూ ఆయన కిర్గిస్థాన్ చేరుకున్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసి సి) అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన



చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే కావడం గమనార్హం! 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించినప్పటి నుంచి పుతిన్.. అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియట్ దేశాలు, ఇరాన్ మినహా మరే దేశానికి వెళ్లలేదు. రష్యాతోపాటు రష్యా ఆక్రమిత ఉక్రెయన్ ప్రాంతాలకు వెలుపల పుతిన్ పర్యటించడం ఈ ఏడాది ఇదే తొలిసారి. 2023 ప్రారంభంలో పుతిన్ ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్, లుహాన్స్క్, ఖేర్సన్, అలాగే క్రిమియాను సందర్శించారు. ఈ ఏడాది మార్చిలోని పుతిన్‌పై ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసింది. అంటే సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కనిపిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో ఆగస్టులో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు పుతిన్ హాజరుకాలేదు. ఐసీసీ నిబంధనలను భారత్ అమలు చేయాల్సి అవసరం లేనప్పటికీ. ఢిల్లీలో జరిగిన జీ20 సమావేశానికి రాలేదు. అయితే, ఈ నెలాఖరున చైనాలో పర్య టించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కిమ్ రష్యా పర్యటన సందర్భంగా ఉత్తర కొరియా ఆహ్వానాన్ని అంగీకరించినప్పటికీ.. అది ఎప్పుడనేది స్పష్టత లేదు. పుతిన్ గురువారం కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జాపరోవ్‌తో సమావేశం కానుననఆరు. శుక్రవారం 'కామన్ వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ సమ్మిట్'లో పాల్గొంటారు. అజర్ బైజాన్, బెలారస్, కజకిస్తాన్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిసాథన్ దేశాధినేతలు కూడా హాజరు కానున్నారు. ఇవన్నీ మాజీ సోవియట్ యూనియన్ దేశాలే. మాస్కోతో సంబంధాలు దిగజారిన నేపథ్యంలో.. అర్మేనియా ప్రధాన మంత్రి నికోల్ పాషిన్యాన్ సదస్సుకు గైర్హాజరు కానున్నారు.

# గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ దళాలు

## గాజా సరిహద్దులో ప్రకంపనలు

**జెరుసలెం,గాజా,అక్టోబరు 12 :** హమాస్ మిలిటెంట్లు సృష్టించిన మారణకాండకు ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరుచుకుపడుతోంది. ఇప్పటి వరకు కేవలం వైమానిక దాడులు మాత్రమే జరిపిన ఇజ్రాయెల్ దళాలు.. ఇకపై గాజాలో అడుగు పెట్టడానకి (గ్రౌండ్ ఆపరేషన్) సిద్ధమవుతున్నాయి. అయితే, దీనిపై రాజకీయ నాయకత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లు సమాచారం. మరోవైపు తమ దళాలు గాజాలో క్షేత్రస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని దీనిపై నేతల నుంచి నిర్ణయం వెలువడిన వెంటనే రంగంలోకి దిగుతాయని ఇజ్రాయెల్ ఆర్మీ అధికారిక ప్రతినిధి రిజర్డ్ హెచ్ గురువారం మీడియా సమావేశం వెల్లడించారు.హమాస్ గ్రూప్ ఉనికి భూమిపై లేకుండా చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఇజ్రాయెల్ సైన్యం 3,60,000 రిజర్వు ఆర్మీని రంగంలోకి దింపింది. మరోవైపు హమాస్ మిలిటెంట్ల చేతిలో ఇజ్రాయెల్ వాసులు బందీలుగా ఉండటంతో గ్రౌండ్ ఆపరేషన్ విషంలో ఇజ్రాయెల్‌సైన్యం ఆచితూచి వ్యవహరిస్తోంది. గాజాలో జనసాంద్రత అధిక. దీంతో ఇజ్రాయెల్ సైన్యానికి ఇక్కడి వీధుల్లో మిలిటెంట్ల వేట కత్తిమీద సాములాంటిది. కానీ, అర్బన్ వార్ఫేర్‌లో ఇజ్రాయెల్ సైన్యానికి అద్భుతమైన అనుభవం



ఉంది. ఇందుకోసం వేల సంఖ్యలో ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోకి ప్రవేశించి హమాస్ మిలిటెంట్లను ఏరివేస్తాయని అంచనా గాజాలోకి హమాస్‌కు ఆయుధాలు అందకుండా భూ, జల వాయుమార్గాలను ఇజ్రాయెల్ మూసివేసింది. ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసింది.హమాస్ విలిటెంట్లు ఉపయోగిస్తున్న కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసింది. గ్రౌండ్ ఆపరేషన్ మొదలైన తర్వాత ఇజ్రాయెల్ దళాలు గాజాలోని ప్రతి ఇంటికి హమాస్ మిలిటెంట్లు వెతికి మరీ మట్టుబెడతాయి. అయితే , గాజాలోని సొరంగాల నెట్‌వర్క్‌లో నక్కిన వారిని బయలకు తీసకొచ్చి అంతం చేయడం ఇజ్రాయెల్ ముందున్న అతి పెద్ద సవాల్ మరోవైపు ఇజ్రాయెల్‌తోపాటు ఇతర దేశలలకు చెందిన పౌరులు హమాస్ వద్ద బందీలుగా ఉండటంతో వారి ప్రాణాలకు హాని కలగకుండా.. మిటిటెంట్లను మట్టుబెట్టాల్సి రావడం ఇజ్రాయెల్ దళాలుకు ఆపరేసన్ సంక్లిష్టంగా మార్చేశాయి.

### పాలస్తీనా కోసం సౌదీ-ఇరాన్ నేతల ఫోన్

హమాస్ ఉగ్ర కేంద్రమైన గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ యుద్ధ పరిస్థితులపై ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహిం రైసీ, సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇరాన్, సౌదీ మధ్య కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న శత్రుత్వానికి ముగింపు పలికేలా ఇటీవల ఈ రెండు దేశాలు చారిత్రక ఒప్పందం చేసుకున్న తర్వాత వీరిద్దరూ మాట్లాడుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. వీరిద్దరూ ఫోన్లో మాట్లాడుకున్నారు. పాలస్తీనాలో యుద్ధ నేరాలకు ముగింపు పలకాల్సిన అవసరంపై రైసీ, సల్మాన్ చర్చించినట్లు ఇరాన్ ఒక కథనంలో వెల్లడించింది. ఈ యుద్ధాన్ని నిలిపివేసేందుకు సౌదీ రాజ్యం శాయశక్తులా ప్రయత్నిస్తోంది. అన్ని అంతర్జాతీయ, ప్రాంతీయ భాగస్వాములతో చర్చలు జరుపుతోంది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక ప్రజల ప్రాణాలు పోవడాన్ని సౌదీ ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. పాలస్తీనా ప్రజలకు చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించడం, ఆ ప్రాంతంలో శాంతి స్థాపక చర్యలకు సౌదీ మద్దతిస్తుంది అని యువరాజు ఇరాన్ అధినేతకు హామీ ఇచ్చినట్లు సౌదీ కథనం వెల్లడించింది. ఇరాన్, సౌదీ అరేబియా మధ్య కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలికేలా ఈ యేడాది మార్చిలో కీలక పరిణామం జరిగింది. చైనా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య దౌత్య ఒప్పందం కుదిరింది. పరస్పరం దౌత్య కార్యాలయాలను తెరిచేందుకు రెండు దేశాలు అంగీకారానికి వచ్చా యి. ఈ ఒప్పందం తర్వాత ఇరు దేశాధినేతలు నేరుగా మాట్లాడుతున్నారు. ఇక ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ పాలస్తీనాకు ఇరాన్ మద్దతు ప్రకటించిన విషయం విదితమే. హమాస్ దాడుల వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అంతకు ముందు వార్తలు కాగా, వాటిని టెహ్రాన్ ఖండించింది.





### మోగిన రాకెట్ సైరన్

### ఇజ్రాయెల్‌లో ప్రాణభయంతో పరుగులు తీసిన బ్రిటన్ మంత్రి!

హమాస్-ఇజ్రాయెల్ మధ్య మొదలైన భీకర పోరు విదేశీయులకు ప్రాణాంతకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రతి క్షణం వారు భయంభయంగా జీవిస్తున్నారు. యుద్ధం వేళ ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లెవర్లీకి ఓ చేదు అనుభవం ఎదురైంది. ఒక దశలో ఆయన ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన పరిస్థితి తలెత్తింది. అసలేం జరిగిందంటే..హమాస్ దాడుల్లో గాయపడిన వారిని కలిసేందుకు బ్రిటన్ మంత్రి జేమ్స్ క్లెవర్లీ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా అక్కడి నేతలతో భేటీ అయ్యారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఓఫాకిమ్‌లో ఆయన పర్యటిస్తుండగా, రాకెట్ దాడి జరగనుందని హెచ్చరిస్తూ సైరన్ మోగింది. ఇంతలోనే గాజా నుంచి ఇజ్రాయెల్ వైపుగా ఓ రాకెట్ దూసుకొచ్చిన ఈ పరిస్థితుల్లో జేమ్స్ ప్రాణ భయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. దీనికి సంబంధించిన విడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనపై ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. హమాస్ నుంచి రాకెట్ దూసుకు రావడంతో ఆయన పరుగులు తీశారని పేర్కొంది. యుద్ధ భూమిలో తన అనుభవాన్ని జేమ్స్ ఎక్స్ వేదికగా పంచుకొన్నారు. 'ఇజ్రాయెల్‌లో లక్షలాది మంది నిత్యం ఎదుర్కొంటున్న సమస్యను నేను ప్రత్యక్షంగా అనుభవించాను. అందుకే ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాము' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, హమాస్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 1200 మందికిపైగా ఇజ్రాయెలీ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. ప్రతిదాడిలో గాజాలో 900లకుపైగా మరణించినట్లు చెబుతోంది.

### ప్రపంచమంతా మా చట్టమే తెస్తాం హమాస్ కమాండర్ ప్రకటన

ఓ వైపు గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు తీవ్రతరం చేస్తుండగా, హమాస్ మరింత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. హమాస్ కమాండర్ తమ సభ్యులకు ఇచ్చిన ఓ సందేశం ఈ యుద్ధాన్ని మరింత రక్తసిక్తం చేసేలా కనిపిస్తోంది. ఇజ్రాయెల్ తమ తొలి టార్గెట్ మాత్రమేనని, యావత్ ప్రపంచంపై తమ ప్రభావాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అతడు ప్రకటించాడు. హమాస్ కమాండర్ మహ్‌మౌద్ అల్ జహార్ మాట్లాడిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో జహార్‌తో పాటు పలువురు హమాస్ సీనియర్ అధికారులు కల్పించారు. నిమిషానికి పైగా నిడివి ఉన్న ఆ విడియోలో జహార్ మాట్లాడుతూ, 'ఇజ్రాయెల్ కేవలం ప్రారంభ టార్గెట్ మాత్రమే. యావత్ భూగోళం మన చట్టం కిందకు రావాలి. యావత్ ప్రపంచంలో ఎలాంటి అన్యాయం, అణచివేత లేని వ్యవస్థ ఉండాలి. లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో అరబ్‌లు, పాలస్తీనీయన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, హత్యలు, ఇంకెక్కడా చోటు చేసుకోకూడదు' అని అన్నాడు. హమాస్, లెబనాన్, సిరియాల నుంచీ ఇజ్రాయెల్ రాకెట్ దాడులను ఎదుర్కొంటున్న వేళ జహార్ విడియో కలకలం రేపుతోంది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, సిరియాలో తలదాచుకుంటున్న పాలస్తీనా హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగడంతో ఈ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించే ప్రమాదముందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా ఈ విడియో వైరల్ అయిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హమాస్‌ను హెచ్చరిస్తూ ఓ ప్రకటన జారీచేశారు. హమాస్‌కు వ్యతిరేకంగా తమ పోరు కొనసాగుతుందని, ఆ గ్రూప్‌ను నాశనం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు గాజాలో వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం, త్వరలోనే క్షేత్రస్థాయిలో దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇక హమాస్ చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్ ఎలాంటి హెచ్చరికలు లేకుండా తమపై దాడులు చేస్తే, ఆ బందీలను చంపేస్తామని హమాస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇప్పుడు బందీల పరిస్థితి ఎలా ఉన్నదో మాత్రం తెలియరాలేదు.




# బీహార్ రైలు ప్రమాదం: రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఏడుకు పెరిగిన మృతుల సంఖ్య

**పాట్నా, అక్టోబరు 12:** బీహార్ రాష్ట్రంలో బుధవారం రాత్రి రైలు ప్రమాదం చోటు చేసుకుంది. బీహార్‌లోని బక్సర్ జిల్లాలోని రఘురాథ్ స్టేషన్ సమీపంలో బుధవారం కామాఖ్య వెళ్లే నార్త్-ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఐదు కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు భారతీయ రైల్వే అధికారి మీడియాకు తెలిపారు. రైల్వే అధికారి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం రాత్రి బక్సర్ సమీపంలోని రఘునాథ్‌పూర్ స్టేషన్‌కు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కాగా అస్సోంలోని గౌహతి సమీపంలోని కామాఖ్యకు సూపర్‌ఫాస్ట్ రైలు వెళ్తోంది. 'ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి కామాఖ్యకు వెళ్తున్న రైలు నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని కొన్ని కోచ్‌లు బుధవారం దానాపూర్ డివిజన్‌లోని రఘునాథ్‌పూర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పాయి' అని రైల్వే అధికారి వెల్లడించారు. రైలు ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో అందులోని ప్రయాణికులు ప్రాణభయంతో కాపాడాలంటూ కేకలు వేశారు. ఈ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సహాయక చర్యలు కొనసాగాయి. కాగా, ఎమర్జెన్సీ కాంటాక్ట్ కోసం ఉత్తర రైల్వే హెల్ప్‌లైన్‌ను షేర్ చేసింది. క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, సంబంధిత అధికారులను వీలైనంత త్వరగా ఘటనా స్థలికి పంపాలని విపత్తు నిర్వహణ, ఆరోగ్య శాఖ, బక్సర్, అర్రా జిల్లా అధికారులను ఆదేశించినట్లు బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉండగా, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం డిప్యూటీ జనరల్‌తో పాటు ఇతర అధికారులతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడినట్లు కేంద్ర మంత్రి అశ్విని చౌబే తెలిపారు. రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు రైల్వేశాఖ రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున అందించనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కూడా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు పరిహారం ప్రకటించారు.

# ఉగ్రవాది నా దగ్గరే ఉన్నాడు.. ఏ క్షణమైనా కాల్చేస్తాడు.. యుద్ధభూమి నుంచి కుటుంబానికి మెసేజ్ చేసిన ఇజ్రాయెల్ యువతి

**జెరూసలేం, అక్టోబరు 12:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో కన్నీళ్లు పెట్టించే ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం కురిపించిన తొలి రోజు ఓ మ్యూజిక్ ఫెస్ట్‌పై దాడి చేసి పలువురిని చంపేసి ఓ యువతిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన విడియో ఒకటి అప్పట్లో వైరల్ అయింది. తనను వదిలేయాలని వేడుకున్నా వారు కనికరించలేదు. ఓ కుటుంబాన్ని బందీగా చేసుకున్న మిలిటెంట్లు వారి 18 యేళ్ల కుమార్తెను వారి కళ్లముందే కాల్చేశారు. అక్క కావాలంటూ తోబుట్టువులు ఏడుస్తున్న విడియో ప్రపంచంతో కన్నీరు పెట్టింది. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ సైన్యంలోని 77వ బెటాలియన్‌లో సైనికురాలిగా పనిచేస్తున్న 19 యేళ్ల కార్పొరల్ నామా బోని విపత్కర పరిస్థితుల్లో కుటుంబసభ్యులకు పంపిన సందేశం ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. హమాస్ సాయుధుడి దాడిలో బోని తలకు తీవ్ర గాయమైంది. బాధను అనుభవిస్తూనే అతడి నుంచి ఎలాగోలా తప్పించుకుంది. ఓ తాత్కాలిక షెల్టర్‌లోకి వెళ్లిన ఆమె అక్కడి నుంచి కుటుంబసభ్యులకు మెసేజ్ చేసింది. 'మీ గురించి నేను చాలా చింతిస్తున్నాను. నా తలకు తీవ్ర గాయమైంది. నాకు దగ్గర



ల్లోనే ఉగ్రవాది ఉన్నాడు. ఏ క్షణాన్నైనా నన్ను కాల్చేయొచ్చు. ప్రస్తుతం నేను గోలానీ బ్రిగేడ్‌కు చెందిన గాయపడిన సైనికుడితో ఉన్నాను. ఇక్కడ మాకు ఎలాంటి బలగాలు అందుబాటులో లేవు' అని ఆ మెసేజ్‌లో ఆమె పేర్కొంది. ఆ తర్వాత కాసేపటికే మరో మెసేజ్ పంపుతూ,' ఇక్కడున్న ఉగ్రవాది దతూరంగా వెళ్లేలా కనిపించడం లేదు. ఎవరో అరుస్తున్నట్లు నాకు వినిపిస్తోంది. అక్కడ ప్రాణనష్టం బాగా జరిగినట్లు కనిపిస్తోంది' అని అందులో పేర్కొంది. ఉదయం వరకు బోని నుంచి మెసేజ్‌లు వచ్చాయని, ఆ తర్వాత ఆగిపోయినట్లు బోని బంధువుతెలిపారు. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించగా బోని ఆసుపత్రిలో చేరినట్లు తెలిసినా ఆమె పరిస్థితి గురించి మాత్రం తెలియరాలేదు. ఆమె బతికే ఉందని భావిస్తున్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు.


# ఇలాంటి ఘోరాలను చూస్తాననుకోలేదు హమాస్ నరమేధంపై బైడెన్ ఆవేదన!





**వాషింగ్టన్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు చిన్న పిల్లల తల్లులను తెగ్గోసే చిత్రాలను చూస్తానని జీవితంలో ఎన్నడూ అనుకోలేదని బైడెన్ వ్యాఖ్యానించారు. దీన్ని అత్యంత పాశవికమైన దాడిగా అభివర్ణించిన ఆయన, జీవితంలో అత్యంత ఘోర కలిని చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు, పౌరులపై భీకర దాడులు చేసిన విషయం విదితమే. హమాస్ వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతి దారుణంగా చంపేశారని ఐడిఎఫ్‌సి ప్రకటించిన నేపథ్యంలో బైడెన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. బైడెన్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం అధికారి ఒకరుట వివరణ ఇచ్చారు. హమాస్ ఘోరాలకు సంబంధించిన చిత్రాలను అధ్యక్షుడు స్వయంగా చూడలేదని తెలిపారు. అయితే ఇజ్రాయెల్‌లో వారు సృష్టిస్తోన్న విధ్వంసానికి సంబంధించి అందిన నివేదికల ఆధారంగానే ఆయన స్పందించారని వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో పలువురు అమెరికా పౌరులు మరణించినట్లు బైడెన్ ధ్రువీకరించారు. మరోవైపు బైడెన్ అమెరికాలోని యూదుల ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే హమాస్‌కు మద్దతుగా ఉన్న ఇరాన్‌ను కూడా హెచ్చరించినట్లు బైడెన్ వారికి వెల్లడించారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య నెలకొన్న ఉద్రికత్తలను మరింత తీవ్రం చేయొద్దని, ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహుతో నిరంతరం వాకబు చేస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఉగ్రవాదాన్ని సహించేది లేదనిస్పష్టం చేశారు. యూదు ప్రజల భద్రతకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. నిరంతరం ఇజ్రాయెల్‌తో కలిసి పనిచేస్తామన్నారు.

# యుద్ధం వేళ.. ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టిన అమెరికా విదేశాంగ మంత్రి



**జెరుసలెం,అక్టోబరు12 :** హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నవేళ కీలకపరిణామం చోటు చేసుకుంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ఇజ్రాయెల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ దేశప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహు, అధ్యక్షుడితోపాటు ఇతర ముఖ్యనేతలతో బ్లింకెన్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా యుద్ధ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన సాయం, ఆమెరికా మద్దతు వంటి అంశాలు చర్చించనున్నట్లు తెలుస్తోంది.ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోని బ్లింకెన్ టెల్ అవీవ్ సమీపంలోని బెన్ గురియన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఎలీ కోహెన్‌తోపాటు ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన ఆయన..ఎఇజ్రాయెల్‌లో ఉన్న నేను.. ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పదలచుకున్నా. ఇజ్రాయెల్ పౌరులకు ఆమెరికా అండగా ఉంటుంది. అంతేకాకుండా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎప్పుడూ పనిచేస్తాం అని పేర్కొంటూ ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి నేతన్యాహు, అధ్యక్షుడు ఇసాక్ హెర్‌జోక్‌తోపాటు ఇతర ముఖ్య అధికారులతో బ్లింకెన్ బేటీ కానున్నారు. అక్కడి అమెరికా రాయబార కార్యాలయ సిబ్బందితోనూ సమావేశమవుతారు. అనంతరం పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్, జోర్డన్ రాజు అబ్దుల్లాతోనూ బ్లింకెన్ శుక్రవారం భేటీ అవుతారు.మరోవైపు హమాస్‌పై ప్రతిదాడులు మొదలు పెట్టిన ఇజ్రాయెల్‌కు అమెరికా, బ్రిటన్‌తోపాటు పలు దేశాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తలను మరింత తీవ్రం చేయొద్దని .. ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని అమెరికా హెచ్చరించింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన ఆయుధాలు, సైనిక సహాయాననఇన కూడా అందించనున్నట్లు అమెరికా ఇప్పటికే పేర్కొంది. ఇందుకు సంబంధించి తొలి బ్యాచ్ మందుగుండు సామాగ్రి ఇజ్రాయెల్‌కు చేరుకుంది.

# విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం గురువారం నిర్ణయించింది. జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జడ్ భద్రతలో భాగంగా విదేశీ వ్యవహారాల మంత్రి రక్షణ కోసం 33 మంది సిఆర్పీఎఫ్ కమెండోలను నియమించింది. జైశంకర్ భద్రతను అప్‌గ్రేడ్ చేసినట్లు హోం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, అంతకుముందు మంత్రి జైశంకర్‌కు వై కేటగిరీ భద్రతను కల్పించించింది.

# ఫీజు బకాయిలు రూ. 5,286 కోట్లు తక్షణమే విడుదల చేయాలి




**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ విద్యార్థులకు చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజు బకాయిలు రూ. 5286 కోట్లను వెంటనే చెల్లించాలని తెలంగాణ కేజీ టు పీజీ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దసరా పండుగ లోపు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు ఇవ్వలేక తీవ్రఇబ్బందుల్లో ఉన్నాం
### వెంటనే ప్రభుత్వం బకాయిలను విడుదల చేయాలి
### ప్రభుత్వానికి కెజి టు జెఎసి విజ్ఞప్తి

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన ట్యూషన్ ఫీజులు చెల్లించకపోవడం, విద్యాసంస్థల నిర్వాహకులు అందులో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు చెల్లించలేక ఇబ్బందిపడుతున్నామని జేఏసీ కన్వీనర్ గౌరీ సతీష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జేఏసీ నేతలు గురువారం హైదరాబాద్‌లోని వారి సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.
జేఏసీ కో కన్వీనర్ డాక్టర్ నరేందర్‌రెడ్డి, పార్థసారది, సిద్దేశ్వర్, సుధాకర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, హైమద్, సలీం, మదుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గత 25 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల విద్యా సంస్థలను నిర్వహిస్తున్నామని.. కానీ ఎప్పుడు ఇలాంటి పరిస్థితి చూడలేదన్నారు. ఉద్యమ సమయంలో తాము, తమ ఉపాధ్యాయులు రోడ్డెక్కినందుకు ఇపుడు అనుభవించాల్సి వస్తుందన్నారు.
గత రెండున్నర సంవత్సరాలుగా లక్షలాది మంది విద్యార్థులకు విద్యన అందిస్తూ విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థలు నేడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు.
తాము విద్యార్థులను ఫీజులు అడగలేక.. ప్రభుత్వం చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ ప్రొఫెషనల్ విద్యార్థులకు చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజు రూ. 650 కోట్ల నుంచి రూ. 700 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అలాగే గత ఏడాదిలో టోకెన్స్ జారీ చేసిన వాటికి నిధులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది అవసరమైన రూ. 2350 కోట్లకు గానూ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. గత రెండేళ్ల బకాయిలు మొత్తం కలిపి రూ. 5286 కోట్లను వెంటనే విడుదల చేసి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, సిబ్బందిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.


అలయ్ బలయ్‌కు ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను ఆహ్వానిస్తున్న బండారు విజయలక్ష్మి

## అలయ్ బలయ్‌కు ముఖ్యఅతిథిగా ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు ఆహ్వానం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 12, ప్రభాతవార్త:** ఈ నెల 25న నాం పల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌లో జరగనున్న అలయ్ బలయ్-2023 ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌ను ఆహ్వా నించారు. గురువారం అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజ యలక్ష్మి, ట్రస్టీ బి.జనార్ధన్‌రెడ్డితో కలసి న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి నివాసానికి వెళ్లి స్వయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా అనంతరం రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ నాయకులతో కలసి ఆత్మీయంగా జరుపుకునే అలయ్‌బలయ్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపరాష్ట్రపతిని ఆహ్వానించటం జరిగిందని తెలిపారు.

## డిఎస్సీ పరీక్షలు వాయిదా?

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థాని సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల భర్తీ కోసం నవంబర్‌లో నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ఈ పరీక్షలను వాయిదా వేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులకు డీఎస్సీ నిర్వహించనున్నారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్సీ పరీక్షలను ఎలా నిర్వహించాలనే ఆలోచనలో పాఠశాల విద్య శాఖ ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే నవంబర్ 2, 3 తేదిల్లో నిర్వహించాలని ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలను టీఎస్‌పీఎస్సీ వాయిదా వేసి వచ్చే ఏడాది జనవరి 6, 7 తేదిల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్సీ పరీక్షలను కూడా వాయిదా వేస్తారా? లేకపోతే యధావిధిగా నిర్వహిస్తారా? అనే సందేహంగా మారింది. వాస్తవంగా రాష్ట్రంలో నవంబర్ 30న పోలింగ్ ఉన్నందున అదే రోజు నిర్వహించాల్సిన సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పరీక్షను తప్పకుండా వాయిదా వేయాల్సిందే. అయితే నవంబర్ 30న జరిగాల్సిన ఎస్‌జీటీ ఒక్క పరీక్షనే వాయిదా వేస్తారా? లేకపోతే మొత్తం డీఎస్సీ పరీక్షలను వాయిదా వేస్తారా? అనేది పాఠశాల విద్య శాఖ నిర్ణయించాల్సి ఉంది. రాష్ట్రంలో నవంబర్ నెలలో ఎన్నికలు ఉన్నందున డీఎస్సీ పరీక్షలను నవంబర్ 20 నుంచి 30 వరకు కాకుండా మరోసారి నిర్వహించాలని.. అలాగే ఈ సారి పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిశాక నెల రోజుల తరువాత పరీక్షలను నిర్వహించాలని నిరుద్యోగులు, తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని కోరుతోంది.

# తెలంగాణలో గవర్నర్ పాలన పెట్టాలి

### ● టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో స్వేచ్ఛగా, నిష్పక్ష పాతంగా ఎన్నికలు జరగాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ రాజీనామాచేసి ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగానైనా వుండాలి లేదా గవర్నర్ పాలనైనా పెట్టాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి వారి వల్లనే జరిగిందని దేశమంతా గొప్పగా చెప్పుకొనే సిఎం కెసిఆర్ మంత్రులు హారీశ్‌రావు, కెటిఆర్ పాలనకు నిన్నటి అధికారుల బదిలీ ఒక ప్రబల నిదర్శనం అని అన్నారు. అధికార దుర్వినియోగంలో మీరు అభివృద్ధి సాధించారని దుయ్యబట్టారు.ఐఎఎస్ ఐపిఎస్ అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేయడం ముఖ్యమంత్రికి చెంపపెట్టు అని అన్నారు. సివిల్ సర్వేంట్లు వారి ఉద్యోగ ధర్మం సరిగా నిర్వర్తించడంలేదు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతమధు అధికారులు మనం చెప్పినట్లు వినాలని నిన్న ఖమ్మంలో చెబుతున్నారు. ఎన్నికల కమీషన్ డబ్బు ప్రభావంను తగ్గించాలని ఆయన కోరారు. మంత్రి కెటిఆర్ కూడా డబ్బులు తీసుకొని ఓటు వేయాలని ఓటరును ప్రలోభపెడుతున్నారని దుయ్యబట్టారు. కర్నాటక నుంచి కాంగ్రెస్ వాళ్ళ డబ్బులు వస్తున్నాయని వారు ఇచ్చే డబ్బులు తీసుకొని ఓటు బిఆర్‌ఎస్‌కు వేయాలని ఓటరుకు కొత్త ఆలోచనలు కల్పిస్తున్నారని దుయ్యబట్టారు. ఇది ఓటరును ప్రభావితం చేయడమే ఉమ్మడి జిల్లాలో చాలా కాలంగా బదిలీ చేయబడని వారిని బదిలీ చేయాలని ఎన్నికల కమీషనర్‌ను కోరామని ఆయన తెలిపారు. బిఆర్‌ఎస్‌కు బాసటగా నిలిచే అధికారులను బదలీచేయడం హర్షించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు.

## మార్క్‌ఫెడ్‌ను సందర్శించిన ఎరువుల కంపెనీ ఇఫ్కో చైర్మన్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్)ను ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోపరేటివ్ (ఇఫ్కో) చైర్మన్ దిలీప్ సంఘాని సందర్శించారు. రాష్ట్రంలో మార్క్‌ఫెడ్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను గూర్చి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా మార్క్‌ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌లో పంటలకు మద్దతు ధర కంటే తక్కువ రేటు ఉన్నప్పుడు మార్కెటింగ్ ఫెడరేషన్ రంగంలోకిదిగి రైతులకు మద్దతు ధర చెల్లించి వ్యవసాయ ఉత్పత్తులను సేకరిస్తోందని తెలిపారు. అలాగే ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ధరలు స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీటిపై ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కంపెనీ చైర్మన్ సంఘాని మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో అక్కడి మార్క్‌ఫెడ్ విత్తన సరఫరాతో పాటు, వ్యవసాయ రంగానికి అవసరమైన పనిముట్లు అందిస్తుందని చెప్పారు. ఫలితంగా గుజరాత్ మార్కెటింగ్ ఫెడరేషన్ గణనీయమైన ప్రగతిని సాధించిందిన తెలిపారు.

# రేపు అఖిలపక్ష రాస్తారోకోకు అనుమతివ్వండి

### సిఇసి, డిజిపికి కోదండరాం, మల్లు రవి విజ్ఞప్తి
### రాష్ట్రంలో 87,235 ఎకరాల దేవాలయ భూములు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్య వైఖరి కారణంగా నష్టపోయిన నిరుద్యోగుల అసంతృప్తిని వ్యక్తం చేయడానికి ఈనెల 14న తలపెట్టిన అఖిలపక్ష రాస్తారోకోకు అనుమతి ఇవ్వాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం, టీ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి సీఈసీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సీఈసీ, డీజీపీని కలసి వినతిపత్రం అంద జేశారు. ప్రభుత్వం, టీఎస్ పీఎస్సీ వైఫల్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి, యువజన వర్గాలు తీవ్రనిరాశలో కూరుకు పోయాయని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ రహదారిలో జడ్చర్ల, షాద్‌నగర్, శంషాబాద్, వరంగల్ నుంచి హైదరాబాద్ రహదారిపై వరంగల్, స్టేషన్‌ఘన్‌పూర్, జనగాం, ఆలేరు, భువనగిరి, ఘట్‌కేసర్, రామగుండం నుంచి హైదరాబాద్ రహదారిపై రామగుండం, పెద్దపల్లి, కరీంనగర్, సిద్దిపేట, గజ్వేల్, శామీర్‌పేట, తూంకుంట, ఖమ్మం నుంచి హైదరాబాద్ రహదారిలో ఖమ్మం, కూసుమంచి, సూర్యాపేట, నకిరేకల్, నార్కట్‌పల్లి, చిట్యాల, చౌటుప్పల్, హయత్‌నగర్ రహదారులలో రాస్తారోకో నిర్వ హించ నున్నట్లు పేర్కొ న్నారు. ప్రస్తుత టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తో పాటు సభ్యులందరినీ తొలగించి కొత్తవారిని నియమించాలనీ, సీఎం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా డీఎస్సీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలనీ, పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి అభ్యర్థులకు రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## బిజెవైఎం నేతల మధ్య ఘర్షణ

### రెండుగా చీలిపోయిన నేతలు
### సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్ డుమ్మా

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** బిజెపి యువమోర్చా ఎన్నికల సన్నాహక సమావేశం రసాభసాగా మారింది. అధ్యక్షులు భానుప్రకాష్ లేకుం డానే సమావేశం ప్రారంభించడంపట్ల, వయు మోర్చా జాతీయ అధ్యక్షులు తేజస్వీ సూర్య, తరుణ్‌చుగ్ ముందే నినాదాలు తెలివారు. గత కొంత కాలంగా బిజెవైఎం నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. రెండు వర్గా లుగా చీలి పోయాయి. తాజాగా గువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలోనే ఘర్షణకు దిగారు. బిజెవైఎం నేషనల్ ప్రెసిడెంట్ తేజస్వీ సూర్యకు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అయితే ఇదంగా రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ సమక్షంలోనే యువ మోర్చా నేతలు ఘర్షణలు, గొడవలకు దిగారు. నగరంలోని ఒక హోటల్‌లో వసతి ఏర్పాటు చేస్తే ఎక్కడికి వెళ్లారంటూ నేషనల్ ప్రసిడెంట్‌ను ప్రశ్నిం చారు. దీనికి సమాధానం చెప్పాలంటూ నిలదీశారు. దీంతో నేతల మధ్య వాగ్వాదం ఉద్రిక్తతతకు దారి తీసింది. తేజస్వీ సూర్యాపై అసంతృప్తితో ఉన్న రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షులు భాను ప్రకాష్ సమవేశానికి హాజరు కాలేదన్నారు. తెలంగాణ వచ్చినప్పుడల్లా ఇలానే వ్యవహరిస్తున్నాడంటూ ఆరోపించారు. అయితే యువమోర్చా కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రర్‌రావు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. కానీ మోర్చ నేతల మధ్య ఘర్షణలు సాగుతూనే ఉందని చెప్పొచ్చు. కాగా బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భానుప్రకాష్ నిరాశలో ఉన్నట్లు తెలిసింది. ఉదయం యువమోర్చా సమావేశాలకు రావాల్సి ఉండగా, రాలేదు. తనను ఎప్పుడు అవమానపరుస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశారు.

## ప్లాట్ల ధరావతు రూ.4.5 కోట్ల సొమ్ము జప్తు

### బిల్డర్లకు హెచ్ఎండిఎ షాక్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** హెచ్ఎండిఎకు బిల్డర్ల సమస్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఈ వేలంలో పాట పాడి డబ్బులు చెల్లించకుండా డిఫాల్టర్లుగా మారిపోతున్నాయి. హెచ్ఎండిఎ ఇప్పటికే ఆరు లే అవుట్‌లలో 497 మంది డిఫాల్టర్లుగా తేలారు. ఇవ్వాల్సిన సమయం కంటే కూడా ఎక్కువ టైం ఇచ్చినప్పటికీ బిల్డర్లు డబ్బులు చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. వాయిదాల మీద వాయిదాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆ ప్లాట్ల ధరావతు రూ.4.5కోట్ల సొమ్మును హెచ్ఎండిఏ జప్తు చేసింది. ఒక్క మోకిలలలోనే 148 డిఫాల్టర్లు ఉన్నాయి. షాబాద్ 50 ప్లాట్లకుగానూ కేవలం 10 మందే చెల్లింపు చేశారు. తొర్రూరులో 504 ప్లాట్లకు 114 మంది డిఫాల్టర్లుగా తేలారు. ఆరు నెలల్లో మోకిల, మేడిపల్లి, బాచుపల్లి, బహుదూర్ పల్లి, తొర్రూర్, షాబాద్ ప్రాంతాలలో 1000కి పైగా ప్లాట్లను హెచ్ఎండిఎ వేలం నిర్వహించింది.

# దేశవ్యాప్తంగా ఒబిసిల డిమాండ్లను అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మహేష్‌యాదవ్. చిత్రంలో విజిఆర్ నారగోని, సి.కృష్ణయాదవ్ తదితరులు

### 10 లక్షల మందితో 'చలో ఢిల్లీ'

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 12, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో ఒబిసిలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అన్ని రాష్ట్రాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి త్వరలో పది లక్షల మందితో ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఒబిసి నేషనల్ జాయింట్ యాక్షన్ కమిటి (జెఎసి) ప్రకటించింది. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి ఛైర్మన్ మహేష్‌యాదవ్, కన్వీనర్ విజిఆర్ నారగోని, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, యాదవ సంఘాల నేతలు అన్నారామచంద్రయ్యయాదవ్, సి.అశోక్‌కుమార్‌యాదవ్, గొంటి కుమార్‌చౌదరియాదవ్ తదితరులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జనగణనలో సమగ్ర కులగణన జరిపించాలని, చట్ట సభలలో ఓబిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్‌లలో ఓబిసి మహిళలకు 50 శాతం సబ్‌కోటా కల్పించాలని, స్థానిక సంస్థల్లో ఓబిసి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సంస్థ పై డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపించడం జరిగిందని, ఆ సర్వే నివేదికను బయటపెట్టకుండా నాటకాలు ఆడు తున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ వెళ్లి మహిళలకు ఓబిసి రిజర్వేషన్‌ల కోసం ధర్నా చేశారని, కాని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం బిసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు అమలు చేయడం లేదని, అసెంబ్లీ ఎన్నికల్లో 23 మంది బిసిలకు సీట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వారు ధ్వజమెత్తారు. ప్రధాని మంత్రి బిసి అయినప్పటికి బిసిలకు ఒరిగింది ఏమిలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బిసిల జనగణనలో కులగణన చేపట్టలేదని, తాము అధికారంలో వస్తే కులగుణన చేపడతామని ప్రకటిస్తున్నదని, ఎవరి మాట నమ్మాలో అర్థం కావడం లేదన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కరాటే కళ్యాణి, నందకిషోర్‌యాదవ్, నరేంద్రయాదవ్, వెంగళ్‌రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ వల్లే ప్రతిఇంటికి వాటర్ కనెక్షన్ సాధ్యమైంది

### మిషన్ భగీరథ పథకంపై మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్‌ను అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని తీసుకుని వచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి కెటిఆర్ అన్నారు. దేశంలోన ప్రతిఇంటికి వాటర్ కనెక్షన్ ఇచ్చిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జాబితాను ది ఇండియన్ ఇండెక్స్ అనే సంస్థ ట్వీట్ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. దీనిపై మంత్రి కెటిఆర్ స్పందించారు. తెలంగాణ అగ్రస్థానంలో ఉండటంపై హర్షం వ్యక్తం చేస్తూ రీ ట్వీట్ చేశారు. విజన్ ఉన్న కెసిఆర్ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండటం కారణంగానే ఇది సాధ్య మైందన్నారు. ఈ పథకం తెలంగాణలో విజయవంతమైతే తరువాతే కేంద్ర ప్రభుత్వం హార్‌ఘర్ జల్ పథకాన్ని తీసుకుని వస్తున్నాయని, ఈ రోజు తెలం గాణ ఏదిచేస్తే మిగిలినరాష్ట్రాలు అనుసరిస్తున్నాయని మంత్రి కెటిఆర్ వెల్లడించారు.

### జాతీయ సినిమా దినోత్సవం సందర్భంగా

## నేడు మల్టీప్లెక్స్‌లో రూ.99కే సినిమా

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** జాతీయ సినిమా దినోత్సవం సందర్భంగా మల్టీ ప్లెక్స్ థియోటర్లలో 99 రూపాయలకే సినిమా చూసే అవకాశం ప్రేక్షకులకు కలుగనుంది. ఈ నెల 13వ తేదీన జాతీయ సినిమా దనోత్సవం కావడంతో ఈ ఒక్క రోజునే మల్టీ ప్లెక్స్ థియోటర్లలో కేవలం 99 రూపాయలకే టికెట్లను బుక్ చేసుకోవచ్చని మల్టీ ప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా గురువారం వెల్లడించింది. అయితే ఈ ఆఫర్ కేవలం ఎంపిక చేసిన నగరాలు, థియోటర్లలో మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ ఆఫర్ దాదాపు 4 వేల కంటే ఎక్కువ స్క్రీన్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఇప్పటికే విడుదలైన సినిమాలతో పాటు, ఈ నెల 13వ తేదీన రిలీజయ్యే సినిమాలకు కూడా ఈ 99 రూపాయల ఆఫర్ వర్తించనుంది. ఇక ఈ ఆఫర్ పీవీఆర్, ఐనాక్స్, సినీ పోలీస్, మిరాజ్, సిటీప్రైడ్, ఏషియన్, ముక్తా ఏ2, మూవీ టైమ్, వేవ్, ఎం2కే, డిలైట్ వంటి ప్రముఖ థియోటర్లలో అందుబాటులో ఉండనుంది. ఇక మరో నిబంధన ఏమిటంటే కేవలం ఆన్ లైన్‌లో టికెట్లను బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ఆఫర్ వర్తించనుంది.

### సంక్షేమంలో నాసిరకం ఫుడ్..

# తరచూ విద్యార్థుల అస్వస్థత

### 600 మందికి ఉదర సమస్యలు!
### ఉన్నతాధికారుల పర్యవేక్షణ శూన్యం

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలోని పలు సంక్షేమ గురుకులాల్లో నాణ్యత లేని, నాసిరకం ఆహారమే దిక్కవుతోంది. సన్నబియ్యం, నాణ్యమైన ఆహారం అందించాలని సర్కార్ స్పష్టం చేస్తున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత లేని నాసిరకం, కలుషిత ఆహారం పెట్టడంతో పలువురు విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నారు. ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలోని పలు ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో సర్వసాధారణంగా జరుగుతు న్నాయనే ఆందోళ నలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యత లేని ఆహారంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 600 మంది గురుకుల విద్యార్థులకు ఉదర సంబంధిత సమస్యలు తలెత్తినట్లు విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొందరు విద్యార్థులకు వైద్య చికిత్స కూడా చేయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కలుషిత ఆహారం తిని ఇటీవల కాలంలో పలు జిల్లాల్లోని వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గురుకులాల్లో నాసి రకం బియ్యం, తాజా కూరగాయలు వాడకపోవడం వంటి వాటితో ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, వరగంల్, ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, తదితర జిల్లాల్లోని పలు గురుకులాల్లోని విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మరికొన్ని గురుకులాల్లో పరిశుభ్రమైన తాగు నీరు సైతం లేకుండా పోయింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే విద్యార్థుల పాలిట శాపంగా పరిణమించిందనే అభిప్రాయం విద్యార్థుల తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి. దీనికి తగినటుల్గ పలు చోట్ల విద్యార్థులు తాగేందుకు కనీసం మంచినీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. టాయిలెట్లు, మరుగుదొడ్లు, మంచినీరు తదితర సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రధానంగా నిఘా లేకపోవడంతో హాస్టళ్లలో నాణ్యమైన భోజనం గాడి తప్పింది. పలు హాస్టళ్లలో సన్న రకం పేరుతో నాసిరకం బియ్యంతో భోజనం పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం సన్న రకం బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొందరు అధికారులు చేతివాటంతో రైస్ మిల్లుల నుండి తక్కువ నాణ్యత ఉన్న బియ్యాన్ని సేకరించి వాటిని విద్యార్థులకు పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం కరువైంది. వారానికి ఆరు సార్లు విద్యార్థులకు గుడ్లు పెట్టాల్సి ఉండగా, మొక్కుబడిగా మూడు లేక నాలుగు సార్లు మాత్రమే పెడుతున్నట్లు పలువురు విద్యార్థులు చెబుతున్నారు. నెలకు రెండు సార్లు పెట్టాల్సిన మటన్‌కు బదులు నాలుగు సార్లు చికెన్ పెడుతున్నారు. ఇడ్లీ, పూరీ, బొండా వంటి అల్పాహారం పెట్టాల్సి ఉండగా, కిచిడీ, సాంబారుతో విద్యార్థుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నీళ్ల చారు, నాసిరకం కూరలతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని పలు హాస్టళ్లకు ప్రభుత్వం సన్న రకం బియ్యం సరఫరా చేస్తోంది. అయితే పర్యవేక్షణ కొరవడడంతో నాణ్యమైన బియ్యానికి బదులు నాసిరకం ఆహారం పెడుతుండడంతో దాన్ని తినలేని దుస్థితి ఏర్పడింది. అలాగే ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, ఆసిఫాబాద్, నల్లగొండ, జగిత్యాల తదితర జిల్లాల్లోని పలు హాస్టళ్లలో అన్నం వండిన తర్వాత అది ముద్దలాగ మారిపోతోంది. చల్లారిన తరువాత అన్నం సాగుతోందని అంటున్నారు. అన్నం తిన్న తర్వాత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని పలు హాస్టళ్లలో తాగు నీటి సౌకర్యం లేకపోగా, హాస్టలులో పెట్టే ఆహారం నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మేడ్చల్, మంచిర్యాల జిల్లాలోని కొన్ని హాస్టళ్లలో భోజనం బాగా ఉండడం లేదని ఇటీవల విద్యార్థులు రోడెక్కే ప్రయత్నం చేసినట్లు సమాచారం.

## భారీగా పెరిగిన వెల్లుల్లి

### కిలో రూ.280కు చేరిన ధర

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మార్కెట్‌లో వెల్లుల్లిపాయల ధరలు తారాస్థాయికి చేరుకున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడంతో మార్కెట్‌లో వెల్లుల్లి ధరలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో వెల్లుల్లి ధర కిలో 280 రూపాయలకు చేరుకుంది. వ్యవసాయోత్పత్తుల మార్కెట్ కమిటీలో నెల రోజుల్లో ఊరట లభిస్తుందని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. మే నెల ప్రారంభంలో కిలో వెల్లుల్లిపాయలు 30 రూపాయల నుండి 60 రూపాయల వరకూ విక్రయాలు జరిగాయి. అయితే సరఫరాలో తగ్గుదల కారణంగా హోల్‌సేల్, రిటైల్ రంగాలలో దీని ధరలు పెరగడం ప్రారంభించాయి. ప్రస్తుతం వెల్లుల్లి హోల్‌సేల్ ధర కిలో 80 రూపాయల నుండి 160 రూపాయల వరకూ ఉండగా, రిటైల్‌గా కిలో 140 రూపాయల నుండి ప్రారంభమై 280 రూపాయల వరకూ పలుకుతోంది.

### లావాదేవీలు లేకున్నా..

## జిఎస్టీ పేరుతో రూ.45.67 కోట్లు స్వాహా

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ఎటువంటి అమ్మకాలు, కొనుగోళ్లు వంటి లావాదేవీలు లేకుండానే జీఎస్టీ రిఫండ్ పేరుతో 45.67 కోట్ల రూపాయలను స్వాహా చేసిన సంఘటన తెలంగాణలో జరిగింది. ఢిల్లీలో రిజిస్టర్ అయిన కొన్ని కంపెనీల నుండి ఆటో మొబైల్ పార్ట్స్‌ను 18 శాతం జీఎస్టీతో కొనుగోలు చేసినట్ల మోటారు బైక్ షోరూంలకు చెందిన కొందరు రికార్డులు సృష్టించారు. అలాగ కొనుగోలు చేసిన పార్ట్‌లను తెలంగాణలో ఎలక్ట్రిక్ బైక్‌లకు అమర్చి అమ్మకాలు జరిపినట్లు లెక్కలు చూపించారు. ఈ విధంగా ఎలక్ట్రిక్ బైక్‌లు తయారు చేస్తున్నట్లుగా ఏడు కంపెనీల తరపున ఏడుగురు వ్యక్తుల 45.67 కోట్ల రూపాయల మేర జీఎస్టీ రిఫండ్ కింద తీసుకున్నట్లు వాణిజ్య పన్నుల అధికారులు గుర్తించారు. ఈ కంపెనీల్లో శిసాయి ఎంటర్‌ప్రైజెస్ 2.98 కోట్ల రూపాయలు, మార్గమ్ ఎలక్ట్రిక్ బైక్స్ 4.95 కోట్ల రూపాయలు, విన్‌రాధ్ ఆటోమొబైల్స్ 23.78 కోట్ల రూపాయలు, సుప్రియ ఎలక్ట్రిక్ బైక్స్ 2.01 కోట్ల రూపాయలు, గ్రో మోర్ ఎలక్ట్రిక్స్ బైక్స్ 3.40 కోట్ల రూపాయలు, అపెక్స్ ఎలక్ట్రిక్ బైక్స్ 3.99 కోట్ల రూపాయల మేర జీఎస్టీ రిఫండ్ తీసుకుని మోసం చేసినట్లు కనుగొన్నారు.

## కొత్తగా చేరితే ఆ శాఖ పనితీరుకు నేనెలా బాధ్యురాలిని?

### ఎన్నికల సంఘం వేటుపై స్పందించిన ఐఏఎస్ అధికారి

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయిన నేపథ్యంలో కేంద్ర ఎలక్షన్ కమిషన్ పలువురు ఐఏఎస్, ఐపీఎస్, నాన్ కేడర్ ఎస్పీలపై బదిలీ వేటు వేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఐఏఎస్ అధికారి ఒకరు తనను బదిలీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తన బదిలీపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఐఏఎస్ అధికారిణి టికే శ్రీదేవి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం పర్యటనకు మూడు రోజుల ముందే తాను వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నానని ట్వీట్ చేశారు. దీంతో ఇటీవల బాధ్యతలు తీసుకున్న తనకు ఆ శాఖ పనితీరుకు ఎలా బాధ్యురాలిని అవుతానని ప్రశ్నించారు. ఎన్నికల బాధ్యతల నుండి తనను తప్పించడమే కాకుండా బదిలీ చేయడంపై అసహనాన్ని వ్యక్తం చేశారు.

# ఆసీస్‌పై సౌతాఫ్రికా ఘన విజయం

## 134 పరుగుల తేడాతో గెలుపు



**లక్నో, అక్టోబరు 12 :** వన్డేప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాను సౌతాఫ్రికా చిత్తుచిత్తుగా ఓడించింది. ఆల్‌రౌండర్ మెరుపులతో వరల్డ్‌కప్‌లో వరుసగా రెండోవిజయం సాధించింది. గురువారం లక్నోలో జరిగిన ఈమ్యాచ్‌లో ప్రొటియాస్ ఆల్‌రౌండ్ మెరుపులు ..డికాక్ సెంచరీ, బౌలింగ్‌లో రబాడా కేశవ్ మహారాజ్, జాన్సన్ మెరులులతో సఫారీలు విజయం సాధించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా నిర్ణీత 50ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 311పరుగులు చేసింది. లంకపై సెంచరీ బాదిన ఓపెనర్ క్వింటన్ డికాక్ (109: 106బంతుల్లో 8ఫోర్లు, 5సిక్స్‌లు )ఈమ్యాచ్‌లోనూ సెంచరీ చేశాడు. ఐడన్ మార్క్ (56), ఆఫ్‌సెంచరీ చేశాడు. తెంబా బావుమా (35) వన్‌డౌన్ బ్యాటర్ వాండర్ డసెన్‌లు దూకుడుగా ఆడారు. ఆసీస్ బౌలర్లలో మ్యాక్స్‌వెల్ 2,మిచెల్ స్టార్క్ 2, హేజిల్‌వుడ్, కమిన్స్,అడమ్ జంపా ఒక్కో వికెట్ తీశారు. 312 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ..ఇంకా 55బంతులు ఉండగానే 177పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది. మార్నస్ లబుషేన్ 46 పరుగులు మినహా మిగతా బ్యాటరుల్ల ఎవరూ క్రీజ్‌లో కుదురుగా నిలవలేకపోయారు. దీంతో 177 పరుగులకే ఆసీస్ కుప్పకూలింది.

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు నకిలీ టికెట్ల విక్రయం

**అహ్మదాబాద్, అక్టోబరు 12 :** వన్డేప్రపంచకప్ జరగుతున్న వేల కొందరు దుండగులు నకిలీ టికెట్ల విక్రయంతో లక్షల రూపాయలు దోచు కుంటున్నారు. భారత్ -పాకిస్థాన్ మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. దీన్ని అదునుగా తీసుకున్న కొందరు కేటుగాళ్లు నకిలీ టికెట్లతో లక్షలు దోచుకున్నారు. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా అక్టోబర్ 14న జరగనున్న ఈమ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు టికెట్లను కొనుగోలు చేస్తున్న తరుణంలో ఈఘటన చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం ..గాంధీనగర్ ,అహ్మదాబాద్‌లోని వేరువేరు ప్రాంతాలకు చెందిన నలుగురు వ్యక్తులు నకిలీ టికెట్ల మోసానికి తెరలేపారు. మొదట భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌కు సంబంధించి ఒరిజినల్ టికెట్లను కొనుగోలు చేశారు. అతర్వాత అచ్చం అలాగే 50నకిలీ టికెట్ల ముద్రించారు. వాటిని కొందరు కొనుగోలు చేయడంతో మరో 200నకిలీ టికెట్లను ముంద్రించి ఒక్కోదానికి రూ.2వేల నుంచి రూ.20వేలకు వరకు విక్రయించారు. దీని గుర్తించి సమాచారం అందుకున్న పోలీసులు నిందితులు అరెస్ట్ చేశారు. నింది తులను జైమిన్ ప్రజాపతి, ద్రుమిల్ ఠాకూర్, రాజ్‌వీర్ ఠాకూర్, కుష్ మీనా లుగా గుర్తించారు. వారి నుంచి నకిలీ టికెట్లతోపాటు రూ.3లక్షలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## రోహిత్‌శర్మ డేంజర్ బ్యాటర్ ..

### అతనికి తగిన గుర్తింపు దక్కడంలేదు

### భారత మాజీ ఓపెనర్ ఆకాశ్‌చోప్రా

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** వన్డేక్రికెట్‌లో రోహిత్‌శర్మ సాధించిన దానికి తగిన క్రెడిట్ దక్కడం లేదని భారత మాజీ ఓపెనర్ అకాశ్ చోప్రా వ్యాఖ్యానించారు. ప్రపంచకప్‌లో భాగంగా బుధ వారం ఢిల్లీ వేదికగా అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ మెరుశతకం బాదిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో రోహిత్ గురించి ఆకాశ్‌చోప్రా మాట్లా డారు. "భారత్ ఛేజింగ్ దిగిన సమయంలో నాదృష్టి పూర్తిగా ఇసాన్‌కిషన్‌పైనే ఉంది. అతను నిలకడగా ఆడినా అత్యుత్తమ ఆటను ప్రదర్శించలేదు. కానీ, తన స్టైల్‌లో ఆడటానికి ప్రయత్నించాడు. అయితే అవతలి ఎండ్‌లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ ఎక్కువసేపు స్ట్రైకింగ్‌లో ఉండేందుకు సహకరించాడు. రోహిత్ శర్మ ప్రపంచకప్‌లో 19 ఇన్నింగ్స్‌లోనే ఏడు సెంచరీలు సాదించాడు. అతడు సిక్సర్లను అలవోకగా బాదాడు. అతడికి మనం తగినంత గుర్తింపు ఇవ్వకపోవడ దుర దృష్టకరం. రోహిత్‌శర్మ వన్డేల్లో డేంజర్ బ్యాటర్. అతడు అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తే ..ఆ మ్యాచ్ ఏకపక్షమైపోతుంది."అని అకాశ్‌చోప్రా పేర్కొన్నారు.

# క్రికెట్ మాత్రమే ఆడు.. ఉగ్రవాదం వద్దు!

## పాక్ క్రికెటర్‌ను హెచ్చరించిందిన బిజెపి నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 12:** ప్రశాంతపు భారతదేశంలో పాకిస్థాన్ క్రికెట్ చేసిన ఓ ట్వీట్ వివాదాస్పదం అవుతుంది. హైదరాబాద్ వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 345 పరుగుల లక్ష్యాన్ని ఛేధించి విజయాన్ని అందుకుంది. ఈ విజయాన్ని గాజా (పాలస్తీనా) ప్రజలకు అంకితం ఇస్తున్నట్లు పాక్ క్రికెటర్ మహ్మద్ రిజ్వాన్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఇజ్రాయెల్ -పాలస్తీనా హమాస్ మధ్య భీకర దాడులు జరుగుతున్నాయి.

హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడిచేసి వెయ్యిమంది పౌరులను హతమార్చగా ఇజ్రాయిల్ సైన్యం అందుకు ప్రతీకారం తీర్చుకుంటుంది. ఈ నేపథ్యంలో రిజ్వాన్ ట్వీట్‌పై బిజెపి జాతీయ అధికార ప్రతి నిధి ఆర్పీసింగ్ మాట్లాడుతూ రిజ్వాన్ ఈవిజయాన్ని గాజాకు అంకితం చేయడం వల్లన పాకిస్థాన్ ఎప్పుడూ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని స్పష్టమైందని తెలిపారు. అదే చైనాపై నేరాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉయ్ఘర్ ముస్లింలకు అతను ఈ విజయాన్ని ఎందుకు అంకింతం చేయలేదని ప్రశ్నించారు.

# ఎఐసిసికే తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక బాధ్యత

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ఒకడుగు ముందుకు రెండడుగుల వెక్కి అన్నట్లు ప్రహసనంగా కొనసాగుతున్నది. స్క్రీనింగ్ కమిటి ఎటూ తేల్చలేని స్దానాలను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి కోర్టులోకి విసిరింది. కాంగ్రెస్ అదిష్ఠానం కూడా ఎట్టకేలకు రాష్ట్రంలో అధికారం లోకి రావాలనే తీవ్రమైన ఆకాంక్షతో అభ్యర్థుల ప్రకటనకు సిద్ధమైంది.స్రీనింగ్ కమిటీ సూచించిన వివాదరహితమైన 59 మంది అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి శుక్రవారం ఆమోదం తెలిపే అవకాశం వుంది. ఎన్నికల షెడ్యూల్ సోమవారం ప్రకటించడంతో రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం నెలకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ఎంపికకు ముందుగా అసంతృప్తులను బుజ్జగించేందుకు జానారెడ్డి నాయకత్వంలో దీపాదాస్‌మున్షి, మీనాక్షి నటరాజన్ ఏఐసిసి ఇంచార్జీతో కూడిన బుజ్జగింపుల కమిటీని వేసింది. ఈనెల 15న వివాదరహితుతో కూడిన తొలి జాబితా విడుదల చేసే అవకాశం వుందని తెలుస్తోంది. వామపక్షాలతో పొత్తులు కొలిక్కి రాకపోవడం,బయటి పార్టీల నుంచి చేరేందుకు బలమైన నాయకులు సిద్ధంగా వుండటంతో ఏఐసిసి టికెట్ల కేటాయింపులో అధికారమే పరమావధిగా ఆచితూచి అడుగులు వేస్తున్నది. బస్సుయాత్రతో కొంతకాలం వివాదస్పద స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కాలయాపన చేసే అవకాశం కూడా వుంది. స్క్రీనింగ్ కమిటీ మురళీధరన్ నాయకత్వంలో ఆగస్టు నెల చివరి వారం నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్, ఢిల్లీలో పలుమార్లు సమావేశమైంది. 119 నియోజకవర్గాల్లో దరఖాస్తు చేసుకున్న ఔత్సాహికుల దరఖాస్తులను ప్రతిది పరిశీలన చేశారు.69 నియోజకవర్గాలలో ప్రాథమికంగా వివాదరహిత అభ్యర్థులను ఏకగ్రీవంగా గుర్తించినప్పటికి అందులో కూడా ఆరేదు అభ్యర్థిత్వం పట్ల శషభిషలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.స్రీనింగ్ కమిటి నికరంగా 59 మంది వివాదరహితులగా స్క్రీన్ చేసి వెల్లడించిన జాబితాకు శుక్రవారం కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదర ముద్ర వేయవచ్చని భావిస్తున్నారు. తెలంగాణలో 119 నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపిక కోసం మురళీధరన్ నేతృత్వంలో స్క్రీనింగ్ కమిటీ నాలుగు సార్లు సమావేశమైంది. సుమారు తొమ్మిదిన్నర గంటలు సుదీర్ఘంగా చర్చించినది. దాదాపు అన్ని నియోజవర్గాలలో అభ్యర్థులను స్క్రీన్ చేసి జాబితా రూపకల్పనకు మార్గం సుగమం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపిలు మాజీ ఎమ్మెల్యేలు, బలమైన నాయకులు ఉన్న59 నియోజకవర్గాలలో స్క్రీనింగ్ కమిటీ ఒకటే పేరు సూచించింది అవి తొలి జాబితాలో వుండే అవకాశం వుంది. మిగితా ఆరునియోజకవర్గాల్లో ఒక్కపేరు సూచించినా ఇతర పార్టీల నుంచి వచ్చే బలమైన అభ్యర్థుల కోసం కాంగ్రెస్ అధిష్ఠానం ప్రస్తుతంకు అభ్యర్థి ఖరారు చేయకపోవచ్చును. తాజా పరిణామంతో వేములవాడ అభ్యర్థిత్వం ప్రకటన 15న చేయకపోవచ్చని భావిస్తున్నారు. ఇలాంటి నియోజకవర్గాలు మరో ఐదు రాష్ట్రవ్యాప్తంగా వున్నాయి. 34 నియోజకవర్గాలలో రెండు నుంచి ముగ్గురు బలమైన అభ్యర్థులు వుండటంతో స్క్రీనింగ్ కమిటి వారిపై నిర్ణయం తీసుకోవాలని అదిష్ఠానంకు సిఫార్సు చేసింది. మరో ఇరువై సీట్లు వామపక్షాలు, తెలంగాణ జన సమితి పొత్తులు, ఉదయ్‌పూర్ డిక్లరేషన్, మహిళలు, ఎస్సీలు,ఎస్టీల డిమాండ్‌తో సామాజిక సమతుల్యత పాటించేందుకు సమస్యలు ఉండటంతో అదిష్ఠానం కీలకమైన నిర్ణయం తీసుకోవాల్సి వుంది. స్క్రీనింగ్ కమిటీ కసరత్తు 119 నియోజకవర్గాల్లో పూర్తైనా మరికొన్ని మార్పులు చేర్పులు ఉండటంతో అలాంటి నియోజకవర్గాలను మొదటి జాబితాలో కాకుండా తరువాత ప్రకటించవచ్చని తెలుస్తోంది. ఈనెల 14న జరిగే ఎన్నికల కమిటీలో బలమైన బయటి నాయకులు వస్తే టికెట్టు ఇచ్చే అంశం, రెండుమూడు పేర్లు కలిగి వుండి ఎటూతేల్చని నియోజకవర్గాలపై లోతైన చర్చ కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ చేపట్టనున్నది..

**59 వివాదరహితులకు నేడు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదం?!**

**స్క్రీనింగ్ కమిటీ పంపిన ఇద్దరు ముగ్గురు అభ్యర్థుల జాబితాపై 14న చర్చ**

**70 నుంచి 75 వరకు 15న తొలి జాబితా విడుదలకు కసరత్తు**

## లోకేష్ ముందస్తు బెయిలు పిటిషన్ డిస్పోజ్

### స్కిల్ స్కాం కేసు




**విజయవాడ,అక్టోబరు 12, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ రాష్ట్ర హైకోర్టు డిస్పోజ్ చేసింది.స్కిల్ డెవలప్ మెంట్ కేసులో నారా లోకేష్‌పై అభియోగాలను విచారిస్తున్నా మని బెయిల్‌పై వాదనల సందర్భంగా సిఐడి తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.ఆయనను ఈ కేసులో నిందితునిగా సిఐడి చూపలేదని సిఐడి న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.విచారణలో లోకేష్ నిందితునిగాచేర్చితే 14-ఏ సీఆర్పీ నిబంధన లను అనుసరిస్తామని వివరించారు. నిందితునిగా పేర్కొని కేసులో ముందస్తు బెయిల్ ఏమిటనీ హైకోర్టు లోకేష్ న్యాయవాదిని ప్రశ్నించింది.సిఐడి దాఖలుచేసిన రిమాండ్‌రిపోర్టులో చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు స్కిల్‌స్కామ్‌లో ఉన్నట్లు తెలిపిందని కోర్టుకు వివరించారు,లోకేష్ చంద్రబాబుకు కుమారుడైనందున ఆయనను అరెస్ట్‌చేసే అవకాశం ఉందని భావించామన్నారు.ఆయనను సిఐడి అరెస్ట్ చేసి,ఇబ్బంది పెట్టే అవకాశమున్నందున ఈ బెయిల్ పిటిషన్ దాఖలు చేసామని లోకేష్ న్యాయవాదులు తెలిపారు.దీంతో లోకేష్ పిటిషన్‌ను న్యాయస్దానం డిస్పోజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. స్కిల్ కేసులో లోకేశ్ ముందస్తు బెయిల్ పిటి షన్‌ను ఈ నెల 4న హైకోర్టులో ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసారు. ఈ విచారణను ఈ రోజుకు వాయిదావేసింది.అప్పటివరకు ఆయనను అరెస్ట్‌చేయవద్దని హైకోర్టు కోరింది. స్కిల్ స్కామ్‌లో లోకేష్‌ను నిందితుని చేర్చలేదని సిఐడి హైకోర్టు తెలపడంతో ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్పోజ్ చేసింది.

## 'స్కిల్ స్కాం'లో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు12:**స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. గురువారం స్కిల్‌స్కామ్‌లో చంద్రబాబు బెయిల్ వ్యవహారంలో విచారణ చేపట్టిన హైకోర్టుఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని సిఐడిని హైకోర్టుట ఆదేశించింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు నిధుల దుర్వినియోగాని పాల్పడ్డారని సిఐడి ఆరోపించింది. గత నెల 9 అరెస్టయిన ఆయనను విజయవాడ ఎసిబి కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపింది.ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ఎసిబి కోర్టు డిస్మిస్ చేసింది. ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చేం దుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టులో నిన్న బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఎపి హైకోర్టును చంద్రబాబు హైకోర్టును కోరారు.తాను ఈ కేసులో సిఐడికి అన్ని విధాలుగా సహకరిస్తాని స్పష్టం చేసారు.ఈ కేసులో తాము నేరం చేయలేద నడానికి పలు ఆధారాలు ఎసిబి కోర్టుకు బెయిల్ కోరుతూ చూపిం చామన్నారు, తమ వాదనలు విన్పించుకోకుండా బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టివేసిందన్నారు. తాను ప్రజా జీవితంలో ఉన్నానని, చట్టాన్ని గౌర వించే వ్యక్తిని అన్నారు. దర్యాప్తుకు సహకరిస్తానని తెలిపారు. చంద్రబాబు అభ్యర్థనలను ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ కేసులో సీఐడీని కౌంటర్ కోరామని,ఈ నెల17న బెయిల్‌పై తమ నిర్ణయం ప్రకటిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

## అంగళ్లు కేసులో నేడు హైకోర్టు తీర్పు

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** అంగుళ్ల అల్లర్ల కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ పూర్తయింది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయ స్థానం తీర్పును రిజర్వ్ చేసింది.తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది."సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి" ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్దానం తీర్పును రిజర్వు చేసింది, తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. సాగు నీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరిట ఆగస్టు4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్య టించారు. అంగుళ్ల మీదుగా ఆయన వెళ్తున్నప్పుడు టిడిపి,వైకాంగ్రెస్ శ్రేణుల నడుమ పరస్పర కవ్వింపు చర్యలు చోటు చేసుకున్నాయి.ఇవి తీవ్ర ఘర్షణలకు దారితీసాయి.


ఈ ఘటనలో ఉభయపక్షాల కార్యకర్త లతో పాటు,పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పరస్పర ఫిర్యాదులను అనుసరించి కేసులు నమోదయ్యాయి. చంద్రబాబుతో సహా టిడిపికిచెందిన 179 మంది నేత లపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదుచేసారు. ఇందులో చంద్ర బాబును ఏ-1 నిందితునిగా చేర్చారు. హత్యాయ త్నంతోపాటు వివిధ సెక్షన్లు కింద కేసులు నమోదు చేసారు. చంద్రబాబు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం గత నెల 26న హైకోర్టులో పిటిషన్ వేసారు. ఇందుకు సంబంధించి గురువారం జరిపిన విచారణలోను చంద్రబాబు తరపు న్యాయవాది వాదిస్తూ చంద్రబాబుపై అధికారపార్టీ నేతలే దాడి జేసి, వాళ్లే కేసు పెట్టారని కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో ఇప్పటికే చాలా మందికి ముందస్తు బెయిల్ కుడామంజూరు చేసారన్నారు. అందువల్ల చంద్ర బాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. చంద్రబాబు అంగుళ్ళలో ఉద్రేకపూరిత ప్రసంగం చేసి,కార్యకర్తలను రెచ్చగొట్టారని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టులో వాదించారు.ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. శుక్రవారం తీర్పు వెల్లడించనున్నది.

## ఎపిలో ఓట్ల దొంగలు

### ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా చూడండి: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని, ఈమేరకు ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం సచివాలయంలో ఫిర్యాదుచేశారు.. వైఎస్సార్సీ దొంగ ఓట్ల వ్యవహా రాన్ని పూర్తి వివరాలతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రజా స్వామబద్ధంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కమి షన్‌ను కోరినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో వైఎస్సార్సీ ఆవిర్భవించాకా, జగన్‌రెడ్డి వచ్చాక ప్రజా ఆమోదంతో గెలిచిన సందర్భాలు లేవన్నారు. ఎపుడూ మేనిప్లేట్ చేసి గెలవటం జగన్‌కు అలవా టైందన్నారు.. ఇందులో భాగంగా గ్రామపంచా యతీ ఎలక్షన్స్, ప్రతి ఎన్నికల్లోనూ అదేవిధంగా గెలిచారన్నారు.. రానున్న కాలంలో అయినా ఎన్ని కలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని టిడిపి భావిస్తోందని అన్నారు.



# చంద్రబాబుపై పిటి వారంట్‌కు ఎసిబి కోర్టు అనుమతి

**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజయవాడ ఎసిబి కోర్టు ఊహించని రీతిలో షాకిచ్చింది.ఆయనపై ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌ను విజయవాడ ఎసిబి కోర్టు అనుమతించింది.విచారణ నిమిత్తం ఆయనను నేరుగా కోర్టు హాజరు పర్చాలని ఆదేశించింది.వచ్చే సోమవారం అంటే ఈ నెల16న ఉదయం 10.30గంటలనుంచి సాయంత్రం 5గంటలలోపు చంద్రబాబు తమ ఎదుట హాజరు పర్చాలని న్యాయమూర్తి సిఐడికి స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. ఫైబర్‌నెట్ కేసులో పిటి వారెంట్‌పై ఎసిబి కోర్టులో గురువారం సిఐడి న్యాయవాది వివేకానంద సుదీర్ఘ వాదనలను విన్పించారు. టిడిపి ప్రభుత్వ హాయంలో కేంద్ర, ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్‌నెట్ ప్రాజెక్టుల్లో మాజీ సిఎం చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్నదీ సిఐడి వాదన.మొత్తం రూ.రెండు వేల కోట్లు ప్రాజెక్ట్ కింద మొదటి దశలో రూ.333 కోట్లు విలు వైన పనులు చేపట్టారు.

నిబంధనలకు విరుద్ధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రివర్గంలో ఐటి శాఖను నిర్వహిస్తున్న నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడై వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కుఉ చెందిన టెరాస్టార్ కంపెనీకి టెండర్లు అనుమతించినట్లు ఆరోపణ.వీటిని సీఐడీ న్యాయ వాది ఎసిబి కోర్టులో వివరించారు.స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఈ నెల 19వరకు ఆయన జ్యూడిషియల్ రిమాండ్ కొనసాగింపు ఉంది.ఈ పరిణామాల నడుమ పిటి వారెంటుపై ఆయనను వచ్చే సోమవారం వ్యక్తిగతంగా చంద్ర బాబును హాజరు పర్చాలని న్యాయమూర్తి ఆదేశిం చారు. ఈ నెల13న చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్‌పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు జరుగను న్నాయి.సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి తాము వ్యవహరిస్తామని ఎసిబి కోర్టు స్పష్టం చేసింది.ఈ క్రమంలోనే చంద్రబాబు తరపు న్యాయ వాదాలు కాల్‌డేటాపై దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది.ఈ కేసు విచారణ సమయంలో చంద్రబాబు తరపు న్యాయ వాది దమ్మాలపాటి శ్రీనివాస్,సిఐడి న్యాయవాది వివేకానంద మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.ఈ క్రమంలో దమ్మాలపాటి శ్రీనివాస్‌కు మద్దతుగా అడ్వోకేట్ అన్ రికార్డుల్లో లేని ఇద్దరు న్యాయవా దుల

**16న ఆయనను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుపరచాలని ఆదేశం**

**చంద్రబాబు న్యాయవాదులు ఇద్దరి తీరుపట్ల న్యాయమూర్తి అసహనం**

# నయనతార 'గాడ్' సెన్సార్ కంప్లీట్

తనీ ఒరువన్ వంటి సెన్సే షనల్ హిట్ తర్వాత జయం రవి., నయనతార హీరోహీరోయిన్లుగా నటించిన క్రైమ్‌థ్రిల్లర్ గాడ్.. ఐ.అహ్మద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రానికి సుదన్ సుందరం, జి.జయరామ్, సిహెచ్ సతీష్ కుమార్ నిర్మాతలు. తమిళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రం అక్టోబర్ 13న తెలుగులో విడుదల కానుంది.. ఈసినిమా సెన్సా ర్ పూర్తిచేసు కుంది.. విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలకు ప్రేక్షకుల్లో



ఎపుడూ ఓ ఆదరణ ఉంటుందన్నారు. ఆ కోవలో తమిళంలో విడుదలైన మంచి చిత్రానిన తెలుగులో గాడ్ అనే పేరుతో విడుదల చేస్తున్నామన్నారు. సినిమా సెన్సా ర్ పూర్తి చేసుకుందని తెలిపారు. హిట్ పెయిర్‌గా పేరు తెచ్చుకున్న జయం రవి, నయనతార ఇందులోమళ్లీ జతకట్టారని తెలిపారు. అక్టోబర్ 13న రిలీజ్ అవుతున్న ఈసినిమా ఆసాంతం ఆకట్టుకునేలా ఉంటుందన్నారు.

# 'కన్నప్ప'లో సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్

డైనమిక్ స్టార్ విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప రోజురోజుకూ స్థాయిని పెంచుకుంటూపోతోంది. కన్నప్ప నుంచి వస్తున అప్‌డేట్స్‌తో పాన్‌ఇండియా వైడ్‌గా ట్రెండ్ అవుతోంది.. కన్నప్పచిత్రం మీద ఇపుడు దేశవ్యాప్తంగా దృష్టిపడింది.. రెబల స్టార్ ప్రభాస్, మలయాళం సూపర్‌స్టార్ మోహన్‌లాల్ కన్నప్ప సినిమాలో భాగస్వామి అయ్యారు.. ముఖ్యపాత్రలను పోషిస్తు న్నారు. తాజాగా కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్ ఈచిత్రం జర్నీలోకి వచ్చారనే వార్తలు చక్కర్లు కొడుతు న్నాయి.. మరో ముఖ్యపాత్రలో శివరాజ్ కుమార్ కన్పించ బోతున్నారని వార్తలు వైరల్ అవుతు న్నాయి.. శివరాజ్‌కుమార్ పాత్రకు సంబంధించిన అప్‌డేట్ త్వరలోనే అధికారికంగా రానుందని తెలిసింది.. ఇలా ప్రతి ఇండస్ట్రీలోని సూపర్‌స్టార్ కన్నప్పలో భాగస్వామి అవుతుండటంతో అందరి ఫోకస్ ఈమూవీపైనే పడింది.. బుల్లితెరపై మహాభారతం సీరియల్ తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ కన్నప్ప తెరకెక్కిస్తు న్నారు.. శివ భక్తుడైన కన్నప్ప కథను ఆధారంగా తీసుకుని చేస్తున్న ఈ మూవీలో కన్నప్పగా విష్ణు కన్పించబోతున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ వంటివారు రచనా సహకారం చేశారు.



# 'టైగర్ నాగేశ్వరరావు' థర్డ్ సింగిల్....

మాస్ మహారాజా రవితేజ తన తొలి పాన్‌ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావుతో దేశ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. వంశీ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్స్ అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ ప్రతిష్టాత్మకంగా భారీస్థాయిలో నిర్మిం చారు. ఇటీవలే విడు దలైన ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు. ఈచిత్రంలో రెండు పాటలు చార్ట్‌బస్టర్లుగా అలరిస్తు న్నాయి.. తాజాగా గురువారం మేకర్స్ థర్డ్ సింగిల్‌ను విడుదల చేశారు.. ఇచ్చేసుకుం టాలే.. పాటను విడదలు చేశారు. బ్యూటిఫుల్ రొమాంటిక్ మెలొడీగా ఈపాటను కంపోజ్ చేశారు. భాస్కరభట్ల రవికుమార్ సాహిత్యం అందించారు.. హీరోయిన్ మనసులోని ప్రేమను చాలా అందంగా ఆవిష్కరించింది.. సింధూర మెస్మరైజ్ వాయిస్‌తో ఆకట్టు కున్నారు.. ఈ పాటలో రవితేజ, గాయత్రి భరద్వాజ్‌ల కెమిస్ట్రీ వండర్‌ఫుల్‌గా ఉంది. విజువల్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి.. నూపుర్ సనన్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో రేణుదేశాయ్, అనుపమ్‌ఖేర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. దసరా సందర్భంఆ అక్టోబర్ 19న అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలో విడుదల కానుంది.





# 'విక్టరీ' వెంకటేష్ 'సైంధవ్' టీజర్ డేట్

విక్టరీ వెంకటేష్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ సైంధవ్. ఇటీవల మేకర్స్ అనౌన్స్ చేసినట్టుగా జనవరి 13న సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈచిత్రం షూటింగ్ పార్ట్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది.. ఈచిత్రం టీజర్‌ను అక్టోబర్ 16న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహానీశర్మ, ఆండ్రియా జెరెమియా , బేబీ సారా, జయప్రకాష్‌తో కూడిన భారీ తారాగణంతో ఈచిత్రం రాబోతోంది.. గతంలో విడుదలైన గ్లింప్స్ అన్ని ప్రధాన పాత్రలను పరిచేసింది.. టీజర్ ప్రేక్షకులకు సైంధవ్ వరల్డ్ గురించి ఇన్‌సైట్ ఇవ్వనుంది.. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

# మెథడ్ యాక్టింగ్ చేయాల్సి వచ్చింది..

**శివ కంఠమనేని హీరోగా నటించిన చిత్రం మధురపూడి గ్రామం అనేనేను... కళ్యాణ్‌రామ్ కత్తి ఫేం మల్లి దర్శకత్వం వహించారు.. క్యాథలిన్ గౌడ హీరోయిన్‌గా నటించింది.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ముప్పా వెంకయ్యచౌదరి సారథ్యంలో టి.రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కెఎస్ శంకర్‌రావు, ఆర్.వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు. ఈనేపథ్యంలో హీరో శివ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

నేను హీరోగా నటించిన అక్కడొకడుంటాడు.. చిత్రం బి,సీ సెంటర్లలో బాగా ఆడింది. ఆ సినిమాలోని ఓ పోస్టర్‌ను ఈ మూవీ డైరెక్టర్ మల్లిగారు చూశారు. తను రాసుకున్న కథకు నేను అయితే సెట్ అవుతానని అనుకున్నారు.. ఇది రెగ్యులర్‌హీరోలు చేసే కథ కాదని, నేను అయితే బాగుంటానని నన్ను అప్రోచ్ అయ్యారు. మధురపూడి గ్రామం అనే నేను.. సినిమాలో నేను సూరి పాత్రలో నటించాను. సినిమా లో సూరి, బాబ్జీ దుర్యోధనుడు, కర్ణుడు లాంటి వారు.. బాబ్జీ పొలిటికల్‌గా ఎదగటానికి సూరి చేసిన పనులేంటి.. ఫ్రెండ్ కోసం సూరి ఎంత దూరం వెళ్తాడు. ఈ మధ్యలో ప్రేమకథ ఎలా మొదలైంది. అనేవి చాలా ఆసక్తికరంగా ఉంటాయి.. ఈ సినిమా కోసం మెథడ్ యాక్టింగ్ చేయాల్సి వచ్చింది.. సూరి పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయటం అనేది కూడ కష్టమైన పనే... అలాగే ఈమూవీ కోసం ఒంగోలు యాసను కూడ ట్రై చేశాం.. ఇది ఊరికి సంబంధించిన కథ, నా శరీరం ఎపుడూ పచ్చగా ఉండదు. అపుడపుడు మనుషుల రక్తంతో తడిసి ఎర్రగా అవుతుంది.. అని ఊరు తన కథ చెబుతుంటుంది.. ఒక ఊరి ఆత్మకథలా అన్పిస్తుంది. పూర్తి_గా విలేజ్‌లో జరిగే కథ.. గ్రామంలో జరిగే అన్ని రకాల సంఘటనలు, అన్ని ఎమోషన్స్ చూపిం చాం.. మా డైరెక్టర్ మల్లిగారు ఇది వరకు చేసినసినిమాలకు మణిశర్మ సంగీతం అందించారు. ఆ ర్యాపోతేనే మా చిత్రానికి కూడ సంగీతం అందించారు. ఈసినిమాలో ఆర్‌ఆర్ అద్భుతంగా ఉంటుంది.. ఇప్పటికేవ విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది.. మంచులక్ష్మీగారి ఆదిపర్వం సినిమాలో ఒక పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నాను.. నెగెటివ్ రోల్ ఆఫర్లు బాగానే వస్తున్నాయి.. కానీ నా వ్యాపాలకు కూడ టైం కేటాయించాల్సి ఉంటుంది. అందుకే నేను వాటిని అంగీకరించటం లేదు. ప్రత్యేకించి సందేశం అంటూ ఏమీ ఉండదు.. పూర్తి కమర్షియల్ సినిమాగానే ఉంటుంది.. అయితే ప్రేమ అనేది శరీరానికి సంబంధించి కాదు. మనసుకు సంబంధించింది అనే లైన్ మాత్రం అంతర్లీనంగా ఉంటుంది.. ఒక రెండు సీన్లు హింసాత్మకంగా ఉన్నాయని ఏ సర్టిఫికెట్ వచ్చింది. ఈ సీన్లు ఉంటేనే ఇంటెన్సిటీగా ఉంటుందని, వాటిని తీసేయటానికి మా దర్శకుడు అంగీకరించలేదు.. అందుకే ఏ సర్టిఫికెట్ వచ్చింది.. ఈచిత్రంలో లొకేషన్స్ హైలెట్‌గా ఉంటాయి.. మేం ఒంగోలు నుంచి యానాం వరకు ఎన్నో ప్రదేశాలు వెతికాం. ఈసినిమాలో లొకేషన్లు అద్భుతంగా ఉంటాయి.. ఆ పాత ఇళ్లు చూస్తే వెనకటి రోజుల్ని గుర్తుచేస్తాయి.. కథాపరంగా ఒంగోలు చూపిస్తాం... రాజమండ్రి, మచిలీ పట్నంలో షూటింగ్ చేశాం.. నా తదుపరి చిత్రాలుగా మణిశంకర్, రాఘవరెడ్డి రాబోతు న్నాయి.. లాయర్, ఫ్యాక్షనిస్ట్ ఇలా రకరకాల పాత్రలను పోషిస్తున్నాను.. అతి త్వరలో ఆ సినిమాల వివరాలు ప్రకటిస్తాను.



# 'ఆన్ ది రోడ్' ట్రైలర్ రిలీజ్




పూర్తిగా లడఖ్ ప్రాంతంలో తెరకెక్కిన మొదటి భారతీయ చిత్రం 'ఆన్ ది రోడ్'.. తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుదలక సిద్ధమవుతోంది.. ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈసందర ంగా ఆయన సినిమాలోని విజువల్ మూడ్‌ను, స్టైలిష్ లుక్‌ను మెచ్చుకోవటమే కాకుండా ఇలాంటి అవుట్ పుట్ తీసుకువచ్చేందుకు కృషి చేసిన ఆన్ ది రోడ్ టీమ్‌ను ప్రశంసించారు. సినిమా విజయం సాధించాలని శుభాభినందనలు తెలిపారు.. ఈచిత్ర దర్శకుడు సూర్య లక్కోజు గతంలో రామ్ గోపాల్‌వర్మతో కలిసి పలు చిత్రాలకు పనిచేయటం విశేషం. ప్రముఖ నిర్మాత, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు ముత్యాల రామ్ దాస్ ఈసినిమా విడుదలకు సహకారం అందిస్తూ ఈ ప్రాజెక్టులో ఒక భాగం అయ్యారు. ఆయన ఈచిత్రం గురించి మాట్లాడుతూ, ట్రైలర్, ఈసినిమా చాలా ప్రత్యేకంగా ఉన్నాయని తెలిపారు. తప్పకుండా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని అన్నారు.. ఎస్‌పీఎల్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సూర్య లక్కోజు నిర్మించారు.. రాజేష్ శర్మ ఈసినిమాకు సహనిర్మాత.. వెస్టర్న్ ఫిల్ ్మ జానర్ అయిన రోడ్ ట్రిప్ చిత్రాలంటే తనకిష్టమని, అందుకే ఒక సింపుల్ కథను బడ్జెట్ పరిమితులు ఉన్నప్పటికీ లడఖ్‌లోని సుందరమైన ప్రదేశాల్లో చిత్రీకరించి ప్రేక్షకలకు అందివ్వాలనే ప్రయత్నం చేశామని అన్నారు. ఇదొక రోడ్ ట్రిప్ థ్రిల్లర్ అన్నారు. అయినప్పటికీ సేఫ్‌గా రోడ్ ట్రిప్ ప్లాన్ చేసుకునన ఒక జంటతో ఒక సాధారణ వ్యక్తి కలవటం అతను, వారితో ప్రయాణం మొదలుపెట్టిన తర్వాత చోటుచేసుకున్న కల్లోల సంఘటనలే ఈచిత్రం కథాంశమని తెలిపారు. ఈచిత్రంలో సంక్లిష్టమైన కథానాయకుడి పాత్ర పోషించటంలో ఎదుర్కొన్న ఛాలెంజ్‌ల గురించి రాఘవ్ మాట్లాడుతూ, పాత్రకు జీవం పోసేందుకు సూక్ష్మమైన అంశాలను దృష్టిలో పెట్టుకున్నానని తెలిపారు. అవుట్‌పుట్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. హీరోయిన్ స్వాతి మెహ్రా తన తొలిసినిమా లడఖ్ లాంటి అందమైన ప్రాంతంలో తెరకెక్కటం సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.

# చరిత్ర సృష్టించనున్న 'టైగర్ 3'

ఇప్పటి వరకు క్రికెట్ వరల్డ్ కప్ హిస్టరీతో అసోసియేషన్ అయిన బిగ్గెస్ట్ మూవీ నిర్మాణ సంస్థగా యష్‌రాజ్ ఫిలిమ్స్ చరిత్ర సృష్టించనుంది.. వరల్డ్ కప్ బ్రాడ్ కాస్ట్ నెట్‌వర్క్ అయిన స్టార్ స్పోర్ట్స్‌తో వైఆర్‌ఎఫ్ సంస్థ చేతులు కలిపింది.. దీంతో కనీవినీ ఎరుగనిరీతిలో దీపావళికి రిలీజ్ కానున్న టైగర్ 3 చిత్రాన్ని ప్రమోట్ చేయనున్నారు. ఈ అసోసియేషన్ వల్ల ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ కప్ అంతా టైగర్ 3 మూవీ ప్రమోషన్స్ పరంగా మార్మోగించనుంది,, క్రికెట్ వరల్డ్‌కప్‌లో జరుగుతున్న మ్యాచ్‌లన్నింటిలో వైఆర్‌ఎఫ్ సంస్థ టైగర్ 3 చిత్రాన్ని ప్రమెట్ చేయనుందనిట్రేడ్ వర్గాలు



పేర్కొన్నాయి. మరీ ముఖ్యంగా ఇండియా, పాకిస్థాన్ దేశాల మధ్య జరగబోతున్న మ్యాచ్‌లో టైగర్ 3 సినిమా గురించి ప్రమోట్ చేస్తారు. దీనికోసం బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ క్రికెట్ వరల్డ్ కప్‌లో బ్రాండింగ్ ప్రోమోస్‌లో నటించటం విశేషం.. ఈ ప్రోమోస్‌ను ఈ వన్డే క్రికెట్ వరల్డ్ కప్ కీలక మ్యాచ్‌ల్లో ప్రదర్శిస్తారు. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ మార్కెటింగ్‌లో ఇదే భారీ అసోసియేషన్ మార్కెటింగ్ స్ట్రాటజీ అని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. 2019లో జరిగిన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను 500 మిలియన్స్‌కు పైగా వీక్షించారు. మరీ ముఖ్యంగా 2019లో జరిగిన ఇండియా, పాక్ మ్యాచ్‌ను అయితే 200 మిలియన్స్‌కు పైగా చూశారు.. మరి 2023లో ఈ సంఖ్య మరింత భారీగా పెరగనుంది.. దీన్ని టైగర్3 టీమ్ క్యాష్ చేసుకోనుందని సన్నిహిత వర్గాలు అంటున్నాయి.. ఈచిత్రం దీపావళికి రిలీజ్ కానుంది. సల్మాన్‌ఖాన్, కత్రినాకైఫ్ నటించారు.

# నాని 'హాయ్ నాన్న' టీజర్ డేట్

నాచురల్‌స్టార్ నాని యూనిక్, హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.తో ప్రేక్షకులను అలరించబోతున్నారు.. ఈ పాన్‌ఇండియా చిత్రం గ్లింప్స్‌కు దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి రెండు పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి.. మేకర్స్ ఇపుడు ఈసినిమా టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. హాయ్ నాన్న టీజర్‌ను అక్టోబర్ 15న విడుదల చేయనున్నారు. టీజర్ పోస్టర్ లీడ పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ డ్రీమ్ కెమిస్ట్రీని చూపిస్తోంది..



ఈచిత్రానికి సంబంధించిన కోర్ పాయింట్ టీమ్ ఇంకా వెల్లడించకపోవటంతో సినీ ప్రేక్షకులు టీజర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్‌తో స్టోరీలైన్ గురించి కొంత స్పష్టత ఇస్తుందని భావిస్తున్నారు.. శౌర్యున దర్శకత్వం వహించిన ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా నాని కుమార్తెగా కన్పించనుంది.. వైర ఎంటర్‌టౌన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు. హేషమ్ అబ్దుల్ వహాద్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.



న్యూ ఫొటో షూట్ పాయల్ రాజ్‌పుత్

# ఎక్కువ గంటలు మేకప్ ఉండాలంటే..

పండుగలూ, వేడుకలప్పుడు హడావుడి ఎక్కువ. దీంతో శరీరానికి చెమట పట్టి మేకప్ కరిగిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా జిడ్డుచర్మ తత్వం ఉన్న వారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి వారికి ఎక్కువ గంటలు మేకప్ చెక్కుచెదరద్దంటేతీసుకోవాల్సిన జాగ్రత్తలను నిపుణులు చెబుతున్నారిలా...



రసాయనాల్లేని లిక్విడ్ ఫేస్‌వాష్‌తో ముఖాన్ని ముందుగా శుభ్రపరచుకోవాలి. అప్పటికే శుభ్రం చేసుంటే గనుక, రోజ్‌వాటర్ క్లెన్సర్‌ను ముఖానికంతికీ స్ప్రే చేసి దూది ఉండతో మృదువుగా తుడవాలి. ఇలా చేసినప్పుడు ముఖంపై ఎక్కడైనా మురికి ఉంటే దూరమవుతుంది. మేకప్‌కు ముందుగా ముఖచర్మం పరిశుభ్రంగా ఉండటం తప్పనిసరి. ఆ తర్వాత ఐస్‌క్యూబ్స్‌తో ముఖాన్ని మృదువుగా రుద్ది ఆరనిస్తే ముఖం తాజాగా కనిపిస్తుంది.

**ప్రైమర్ ..** జిడ్డు చర్మం ఉన్నవారికి ప్రైమర్‌గా కలబంద గుజ్జునుంచి ఫలితాన్నిస్తుంది. ఎక్కువసేపు మేకప్ చెరగకుండా ఉంచగలుగుతుంది. ముఖానికి మృదువుగా కలబంద గుజ్జుఇ ప్రైమర్‌గా రాసి అయిదునిమిషాలు ఆరనివ్వాలి. లేదంటే బేబి మాయిశ్చరైజర్ రాసుకున్నా మంచిదే. రెండు చుక్కలు అరచేతిలో వేసుకొని ముఖంపై రాసి మృదువుగా మర్దన చేసి రెండు నిమిషాఉల ఆరనిస్తే పూర్తిగా చర్మంలో ఇంకుతుంది.

**ఫౌండేషన్ :** జిడ్డు చర్మతత్వానికి సరిపోయేలా, అలాగే శరీరవర్ణానికీ తగ్గట్లుగా ఫౌండేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. లిక్విడ్ ఫౌండేషన్ రెండు మూడు చుక్కల్ని తీసుకుని వేళ్లతో ముఖమంతా రాసుకోవాలి. అది ఆరాక కాంపాక్ట్ పౌడర్‌ను లైట్‌గా అద్దాలి. హైలైటర్‌దతో చెక్కిళ్లు, ముక్కు, చివరి, గడ్డంపై తీర్చిదిద్దితే మెరిసిపోతుంది.

**కంటికి,...** కనురెప్పలను విశాలంగా కనిపించేలా చేయడానికి ముందుగా కాస్తంత ప్రైమర్‌ను రాసుకోవాలి. ఆపై బ్రష్‌తో ఐషాడో వేయాలి. మీరెందుకున్న దుస్తుల్ని బట్టి, చర్మ ఛాయకి నప్పేలా ఈ రంగుల్ని ఎంచుకోవాలి. ఆపైన కనుబొమలను పెన్సిల్‌తో లైనింగ్ చేసి బ్రష్ చేయాలి. కంటికి కాటుక దిద్దిన తర్వాత కనురెప్పలు ఒత్తుగా కనిపించడానికి మస్కారా వేయాలి. ఆపై ఎండు నిమిషాలు అరనిస్తే చాలు కళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

**అధరాలను..** పెదవులకు లిప్‌స్టిక్ వేయడానికి ముందుగా లిప్‌బామ్ రాయాలి. రాత్రి సమయాల్లో ముదురు వర్ణాలను ఎంచుకుంటే మేలు. దుస్తులకు తగినట్లు ముఖాన్ని ఆకర్షిణీయంగా కనిపించేలా చేఆస్తయి. పండగ కళ ముఖ్యంలో కనిపించాలంటే ఆరేడ గంటల నిద్ర, ఏడు గ్లాసుల నీరూ తాగితే చాలు. ❑

# నిమ్మను ఎలా వాడాలంటే..



ఒక్కోసారి చిన్న చిన్న చిట్కాలే.. పెద్ద చిక్కుల్ని సైతం దూరం చేస్తాయి. అలాంటి బోలెడు ప్రయోజనాలు నిమ్మకాయలో ఉన్నాయి. దాన్ని ఎలా వాడాలో తెలుసుకుందామా!

- దోమలు అరికట్టేందుకు వాడే రిపల్లెంట్ల వాసన కొందరికి పడదు. అలాంటి వారు నిమ్మరసం తొక్కల్ని మరిగించి, అందులో కాసత్త లవంగం నూనె కూడా చేర్చి గది మూలల్లో స్ప్రే చేస్తే సరి.
- మంటింట్లో ఘాటైన వాసనలు వస్తున్నప్పుడు.. మగ్గు నీళ్లలో ఒక నిమ్మకాయను పిండి, నాలుగు చుక్కల వెనిల్లా ఎసెన్స్ కలిపి మరిగించాలి. ఆ నీళ్లని గదిలో ఓ మూలన ఉంచితే మంచి సువాసన వస్తుంది.
- దుస్తులు సరిగా ఆరనప్పుడు ఓ రకమైన వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు దుస్తులు జాడించే నీళ్లల్లో కాస్త నిమ్మరసం పిండి ఆరేస్తే సరి. బ్యాక్టీరియా చేరదు మంచి వాసనా వస్తుంటాయి. ❑

# వేల మంది మహిళా మేస్త్రీల్ని తయారుచేసి..

భవన నిర్మాణ రంగంలో మేస్త్రీలంటే పురుషులే కనిపిస్తారు. ఇందులో మహిళలు భాగమైనా..కొన్ని రకాల కూలీ పనులకే పరిమితమవుతారు. కానీ ఝార్ఖండ్ రాష్ట్రంలో సుమారు 50 వేలకు పైగా రాణీ మేస్త్రీలు/ మహిళా మేస్త్రీలున్నట్లు ప్రపంచ బ్యాంకు ఇటీవలే ఓ నివేదికను విడుదల చేసింది. నిజానికి ఈ మహా యజ్ఞం ప్రారంభమైంది. మాత్రం అక్కడి ఉదయ్‌పుర‌కు చెందిన సునీతా దేవి చేతుల మీదుగానే! తమ గ్రామాలను 'నిర్మల్' గ్రామాలుగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆమె.. తోటి మహిళల్లో చైతన్యం కలిగిస్తూ ఇంటింటికీ టాయిలెట్లు కట్టడం ప్రారంభించింది. ఈ ఐదారేళ్లలో తన లక్ష్యం నెరవేరడమే కాదు. వేలాది మంది రాణీ మేస్త్రీల్ని తయారుచేసి 'నారీ శక్తి' పురస్కారం కూడా అందుకుంది. చేయీ చేయీ కలిపితే మనకు అసాధ్యం కానిదంటూ ఏదీ ఉండదని నిరూపిస్తోన్న ఈ రాణీ మేస్త్రీ గూర్చి తెలుసుకుందాం.



'స్వచ్ఛ భారత్ అభియాన్'లో భాగంగా ప్రభుత్వం దేశంలోని ప్రతి గ్రామాన్నీ బహిరంగ మల విసర్జన లేని 'నిర్మల్ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకుంది. అయితే చాలా ప్రాంతాల్లో వంద శాతం ఈ పథకం అమలైందని నివేదికలు వెల్లడిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయంటున్నారు స్థానికులు. ఈ క్రమంలో ఈ లక్ష్యాన్ని నెరవేర్చడంలో తానూ భాగస్వామురాలు కావాలనుకుంది సునీత.

**పురుషుల ముందుకు రాకపోవడంతో....** అయితే అప్పటిదాకా బహిరంగ మలవిసర్జనకు అలవాటుపడిన వారు. ఒక్కసారిగా టాయిలెట్లను వినియోగించుకోవడమంటే అసౌకర్యంగా ఫీలవుతారు. కాబట్టి ముందుగా వారి మనసులోని ఈ ప్రతికూల భావనను తొలగించాలనుకుంది సునీత. ఈ క్రమంలోనే బహిర్భూమికి వెళ్లడం వల్ల తలెత్తే సమస్యలు, లాయిలెట్లను వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు ఆరోగ్యం పరిశుభ్రత. తదితర విషయాలపై తమ గ్రామ ప్రజల్లో అవగా హన పెంచిందామె. ఈ ప్రయత్నమే టాయిలెట్ల నిర్మాణంలో స్థానిక మహిళలు ముందుకొచ్చేందుకు దోహదం చేసిందంటోంది రాణీ మేస్త్రీ.

స్వచ్ఛ భారత్ అభియాన్ పథకంలో భాగంగా మా గ్రామంలో టాయిలెట్ల నిర్మాణం కోసం పురుష మేస్త్రీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ఓ బృందం ఇక్కడికి వచ్చింది. అయితే అందుకు ఒక్కరూ ముందుకు రాలేదు. ఎందు కంటే ఇది చాలా చిన్న పని అని.. పైగా సంపాదన కూడా తక్కువగా ఉంటుం దన్న ఉద్దేశంతో రాజు మేస్త్రీలు ఆసక్తి చూపలేదు. దాంతో మా గ్రామ పంచాయితీ వలంటీర్ల కోసం వెతకడం ప్రారంభించింది. దాంతో నేను శిక్షణ తీసుకుంటానని ముందుకొచ్చాను. 2016-17లో శిక్షణ పూర్తయ్యాక టాయిలెట్ల నిర్మాణం ప్రారంభించా.. వీటి వినియోగం, పరిశుభ్రత, ఆరోగ్యం.. వంటి విషయాల్లోనూ మహిళలకు అవగాహన కల్పించడంతో.. మేమూ ఈ పని నేర్చుకుంటామంటూ చాలామంది ముందుకొచ్చారు.అంటోంది సునీత.

**ఆ భావనను దూరం చేసి...** ఇంటింటికీ వెళ్లి మహిళల్లో చైతన్యం కలిగించి.. వారికి టాయిలెట్ల నిర్మాణంలోని మెలకువల్ని నేర్పించింది. సునీత అలా వీరంతా ఓ స్వయం సహాయక బృందంగా ఏర్పడ్డారు. తొలి దశలో సుమారు 300 మంది మహిళల్ని రాణీ మేస్త్రీలుగా తీర్చిదిద్దిన ఆమె. వారి సహాయంతో 1500లకు పైగా టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసింది. అలా ఆమె సేవల్ని గుర్తించిన భారత ప్రభుత్వం 2018లో 'నారీ శక్తి పురస్కారం'తో సత్కరించింది. మేస్త్రీ పని పురుషులలే చేయాలన్న భావన చాలామందిలో ఉంది. అందుకే నేను టాయిలెట్ల నిర్మాణం మొదలుపెట్టిన సమయంలో మా గ్రామంలోని కుటుంబా లన్నీ మహిళల్ని ఈ పనిలోకి పంపించడానికి నిరాకరించాయి. కానీ, ఇంటింటికీ వెళ్లి వారిని ఒప్పించా. టాయిలెట్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజాలను అవగాహన కల్పించా. దాంతో చాలామంది మహిళలు ఈ పనిలోకి పంపించడానికి నిరాకరించాయి. కానీ, ఇంటింటికీ వెళ్లి వారిని ఒప్పించా. టాయిలెట్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించా. దాంతో చాలా మంది మహిళలు ఈ పనిలో చేరడం ప్రారంభించారు. ఇప్పుడు మా గ్రామంలోని ప్రతి ఇంటికీ ఓ టాయిలెట్ ఉంది. ఇలా మా ఊరు వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్న 'నిర్మల్ గ్రామం'గా మారిందంటోన్న సునీత. ఆపై చుట్టుపక్కల గ్రామాల్లోనూ మహిళల్ని ఒప్పించి.. వారినీ రాణీ మేస్త్రీలుగా తీర్చిదిద్ది.. అక్కడా టాయిలెట్ల నిర్మాణం ప్రారంభించేలా చేసింది. అంతేకాదు.. వారాంతాల్లో తమ స్వయం సహాయక బృందాన్ని ఏకం చేసి.. బాల్య వివాహాలు, మహిళా రక్షణ.. తదితర అంశాలపై చర్చించి.. వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తోంది.



**ప్రధాని ప్రశంసలు ........** ఇలా సునీత స్ఫూర్తితో, స్వచ్ఛ భారత్ మిషన్ చొరవతో వేలాది మంది మహిళలు రాణీ మేస్త్రీలుగా మారారు. తమ తమ గ్రామాల్లో టాయిలెట్ల నిర్మాణంపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఝార్ఖండ్ వ్యాప్తంగా సుమారు 50 వేల మందికి పైగా రాణీ మేస్త్రీలున్నట్లు ప్రపంచ బ్యాంకు ఇటీవలే గుర్తించింది. ప్రస్తుతం ఈ సంస్థ నుంచి 'స్వచ్ఛ భారత్ అభియాన్'కు సాంకేతిక సహకారం అందుతోంది. ఇక వీరిలో కొంతమంది పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించింది వరల్డ్‌బ్యాంక్ నివేదిక వారిలో హజారీబాగ్ గ్రామంలో వెయ్యికి పైగా టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసిన ఊర్మిళా దేవి. గతేడాది కాలంలో 900లకు పైగా టాయిలెట్లను నిర్మించిన పూనమ్ దేవి, పురుషులకు ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తోన్న ముస్లిం రానీ మేస్త్రీ నిషత్ జహాన్. తదితర మహిళల సేవల్ని గుర్తు చేసుకుంది. ప్రస్తుతం ఝార్ఖండ్ లోని దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఉన్న ఈ రాణీ మేస్త్రీలు. తమ రాష్ట్రాన్ని వంద శాతం బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకుంటోన్న ఈ మహిళా మేస్త్రీలందరినీ ప్రధాని మోదీ కూడా ఓ వీడియో కాన్స రెన్స్‌లో భాగంగా ప్రశంసించారు. ❑

# లోపాల్ని అధిగమిస్తేనే..



కెరియర్‌లో రాణించాలని ప్రతి అమ్మాయీ కలలు కంటుంది. కానీ.. నిజంగా ఏదైనా సవాల్‌ని తీసుకోవాల్సి వచ్చినప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందేమో అన్న భయంతో చాలామంది వెనకడుగు వేస్తుంటారు. దాంతో ఎదుగుదలకు అక్కడే అడ్డు పడుతుంది. ఈ ఇబ్బందిని దాటాలంటే..

- ఎవరో ఏదో అంటారని, విమర్శిస్తారని ఏ పనీ చేయొద్దు. మీరు నమ్మితే.. అది ఎంత కష్టమైనా, ఎన్ని విమర్శలొచ్చినా ముందడుగు వేయండి. విజయం సాధిస్తే.. మిమ్మల్ని వెక్కిరించిన నోటితోనే శభాష్ అంటారు. అలా కాకుండా భయపడితే మిమ్మల్ని మీరు కోల్పోతారు. భయం ఈ విషయంలోనే కాకుండా ప్రతి అడుగులోనూ కనిపించి మిమ్మల్ని వెనక్కి లాగుతుంది.
- విమర్శలకి భయపడొద్దుకానీ.. వాటిని గమనించండి. కొన్ని పొరపాట్లని మీరు గుర్తించలేకపోయి ఉండొచ్చు కదా! వీలైతే.. వాటికి పరిష్కారాలు వెతకండి. కొన్నిసార్లు వాటికి మీరు చూపించిన పరిష్కారాలే విజయానికి దగ్గర చేయొచ్చు.
- జయాపజయాల్ని మీ వ్యక్తిత్వం నుంచి వేరుగా చూడండి. మీరు ప్రయాణించే మార్గంలో పాతాళంలోకి పడిపోయినా సరే దాని ప్రభావం మీ వ్యక్తిత్వంపై పడకుండా చూసుకోండి. అప్పుడే పడిన చోట నుంచే మరింత వేగంగాపైకి వచ్చి నిల బడగలరు. కెరియర్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోగలరు ❑

# కళ్లకు అందమైన అలంకరణ

అందంగా కనిపించడానికి ముఖానికి వేసుకునే మేకప్ ఒక ఎత్తయితే, కళ్లను, అందంగా తీర్చిదిద్దగలగడం మరో ఎత్తు. ఈసారి ఈ మేకప్ మెలకువలు ప్రయత్నించి చూడండి.. మీ పని సులువుగా పూర్తవుతుంది అవేంటంటే..

- కళ్లను అందంగా కనిపించేలా చేయాలంటే.. ముందు కనుబొమల తీరు చక్కగా ఉండాలి. మీ ముఖాకృతికి తగ్గట్లు వాటిని కత్తిరించుకుంటే.. కళ్లను విశాలంగా కనిపించేలా చేస్తాయి.
- మేకప్‌కి ముందు.. మాయిశ్చరైజర్ తప్పనిసరిగారాయాలి. అపైన ప్రైమర్ వాడటం అస్సలు మరిచిపోవద్దు.. కళ్లకింద కన్సీలర్ వాడితే.. ఎక్కడైనా నల్లటి వలయాలు ఉన్నా చర్మ రంగులో కలిసి పోతాయి. అలంకరణ చేయడం సులువవు తుంది.
- కంటి చుట్టూ న్యూడ్ కలర్ బేస్ రాసి, వేసుకున్న దుస్తుల రంగుని బట్టి కంటి పై భాగంలో రెండు మూడు రంగుల షేడ్స్‌ని రెప్పలకు వాడొచ్చు. కనుబొమల కింది చర్మంపై లేతరంగు మేకప్‌ని వేసి ఐలైనర్ గీస్తే.. కళ్లు, పెద్దగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.
- కనురెప్పలు పలుచగా ఉంటే ఫాల్స్ ఐలాషెస్ వాడొచ్చు. అలా వాడటం ఇష్టం లేకపోతే మస్కారారాసి కర్లింగ్ చేసినా బాగుంటాయి. అయితే, మస్కారాని ఒకేసారి దట్టంగా రాయొద్దు. రెండు విడతలుగా రాస్తే.. సరైన ఆకృతిలో కనిపిస్తాయి. ❑



## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑

# బఠాణీ చాట్



**కావాల్సినవి :** పచ్చి బఠాణీ-కప్పు, నల్లుప్పు, మిరియాల పొడి-పావు చెంచా చొప్పున, చక్కెర-అర చెంచా, జీలకర్ర ధనియాల పొడి-చెంచా చొప్పున, అల్లం తరుగు, నిమ్మరసం-రెండు చెంచాల చొప్పున, పచ్చి మిరప కాయలు-రెండు (తరగాలి), ఉప్పు, సరిపడా, నూనె-పెద్ద చెంచా.

**తయారీ:** పచ్చి బఠాణీలను నీళ్లలో రాత్రంతా నానబెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెటి టనూనె వేసుకోవాలి. అది వేడయ్యాక జీలకర్ర, ధనియాలు వేసి వేయించాలి. చల్లారిన తర్వాత పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి వేడయ్యాక ధనియాలు, జీలకర్ర, మిరియాల పొడులు, చక్కెర, నల్లుప్పు, అల్లం తరుగు వేసి కలపాలి. అల్లం, పచ్చిమిర్చి తరుగు, నిమ్మరసం వేసి

# వ్యాయామంతో మరపు దూరం

పురుషులతో పోలిస్తే మహిళల జీవిత కాలం ఎక్కువ. మతిమరుపు కేసులు మాత్రం రెట్టింపు. ఓ వయసుకి వచ్చాక మనలో ఈస్ట్రోజన్ హార్మోన్ ఉత్పత్తి తగ్గి మెదడు కణాలు త్వరగా చనిపోవడమే ఇందుకు కారణం. మతిమరుపు సమస్యని నివారించలేం. కానీ దీన్ని ఆలస్యం చేయొచ్చు. తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.



- రోజూ కనీసం 30 నిమిషాలు బ్రిస్క్ వాక్ చేయాలి. వయసు పెరిగే కొద్దీ ఈ సమయాన్ని పెంచుకోవాలి. ఎందు కంటే వయసుతో పాటు శరీరంలో శక్తి క్షీణిస్తుంది.
- నిద్ర చాలా ముఖ్యం కనీసం ఆరు గంటలు నిద్రపోవాలి. అలాగే తొమ్మిది గంటలకు మించి నిద్రపోకూడదు. ఎక్కువ నిద్రవల్ల శరీరానికి మెదడుకూ తగినంత వ్యాయామం దొరకదు.
- ఒత్తిడిని దరిచేరనివ్వొద్దు. దీర్ఘకాలంల దానితో బాదపడ్డా శరీరం వాపు నియంత్రించలేదు. దానివల్ల కూడా గుండె జబ్బులు, మధుమేహం, మతిమరుపు వస్తాయి.
- శరీరంలో హానికర కొవ్వులు ఎక్కువైనా పక్షవాతం, గుండె జబ్బులు, రక్తనాళాల సమస్యలు వస్తాయి. ఇవన్నీ మతిమరుపుని దగ్గర చేస్తాయి. వీటిని జీవశైలి మార్పుతోనే నియంత్రణలో పెట్టుకోవడం మేలు.
- బిపిని అదుపులో పెట్టాలి. బరువు పెరగకుండా చూసుకోవడం ఉప్పు తగించడం, వ్యాయామాలతో ఇది సాధ్యం.
- మతి మరుపుని దూరంగా పెట్టడానికి ఉన్న మార్గాల్లో సామాజిక జీవనమూ ముఖ్యమే. కొత్త నైపుణ్యాల్ని నేర్చు కోవడం వాటిని ఉపయోగించడం, బృందంతో కలిసి పనిచేయడం ఇవీ మేలు చేస్తాయి. ❑

# ప్రహ్లాదుని భక్తి

**శాపవశాత్తు** రాక్షసులై జన్మించిన రావణ కుంభకర్ణులు శిశుపాల దంతవక్తులు హిరణ్యాక్ష హిరణ్యకశిపులు, హరిపై వైరంతో తమ హింసాకాండలతో, సాధువులను, ప్రజలను అనేక విధాలుగా పీడి స్తూ బాధించారు. వీరిలో ఒకరైన హిరణ్యకశిపుడి, కుమారుడే ప్రహ్లాదుడు. హిరణ్యకశిపు డు శివుడి ఘోర తపస్సుతో తాను ఎక్కడైనా, ఎవరిచేతనైనా. ఏ సమయంలోనైనా మరణం పాలుకాకూడదనే, వరం పొందాడు. ఆ వరంతో విర్రవీగిన హిరణ్యకశిపుడు, భూలోకంలో, దేవ లోకంలో, వారువీరని లేకుండా దుష్టబుద్ధితో, అకారణంగా అనేక మందిపై దాడులు చేసాడు. విష్ణు భక్తులు ఆయన పేరెత్తక, తననే దైవంగా కొలవాలని శాసించాడు. అందుకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారి అంతుచూసాడు. అటువంటి దానవుడి కొడుకై లీలావతి తల్లిగా, పుట్టిన ప్రహ్లాదుడు; ఆమె గర్భం లో ఉన్నప్పుడే, నారదుని నోట భగవంతుడైన హరి మహిమలను గ్రహించి ఆయనను అనుక్షణం జపించే పరమభక్తుడై, ఆయననే స్మరిస్తూ తండ్రికి శత్రువుగా మారాడు. కుమారుడిని హరిని మరపించా లని, హిరణ్య కశిపుడు చేయని ప్రయత్నాలు లేవు. మూర్ఖులకు మంచి మాటలు రుచించవు. బాలుడైన ప్రహ్లాదుడిని, గురుకులానికి పంపించి, తన భజనను చేసేలా, భగవంతుడిని తలవకూడదనే శిక్షణ ఇవ్వ వలసిందిగా వారిని నియమించాడు. రాక్షసగురువులు తమ దగ్గరున్న రాక్షసశిష్యులతోబాటు, ప్రహ్లాదుడికి ఓం నామశివాయః మంత్రంగా కాక, ఓం హిరణ్యకశిపాయనమః అనేలా రకరకాలుగా ప్రయత్నంచేసి, విఫలం అయి హిరణ్యకశిపుని ఆగ్రహానికి గురిఅయి ఆ పని విరమించారు. ఇక హిరణ్యకశిపుడు అకృ త్యాలకు పాల్పడి, కొడుకునైనా చూడక, పసివాడిపై పగబూని బాలుడైన ప్రహ్లాద వధకు పాల్పడి, తన భటులతో నిర్దాక్షిణ్యంగా, ప్రహ్లాదుడిని ఏనుగులతో తొక్కించి, పాములతో కరపించి, సముద్రంలో పడవేసి, తలను నరికించ చేసిన ఏ ప్రయత్నమూ హరిభక్తుడైన ప్రహ్లాదుడిని ఏమి చేయలేక పోయాయి. తనను అనుక్షణమూ తలపులతో నిలుపుకునే, ప్రహ్లాదుడిని నారదుడి సలహాతో ఆఖరి ప్రయత్నంగా విష్ణువుని వధించే విధానాన్ని తెలుసుకోవాలని, ఆయన ఉనికిని తెలియ జేయమని కుమారుని కోరగా, అందుకు కొడుకు సమాధానంగా అన్ని చోట్లా ఉంటాడని చెప్పగా, అక్కడే ఉన్న స్తంభంలో చూపించమని, సవాలు చేసిన హిరణ్యకశిపుడిని, ఉగ్రనరసింహావతారంలో గడపపై ఆయన గుండె చీల్చి అంతంచేసిన హరిలీలలలో ప్రహ్లాదుడి భక్తే ప్రధానంగా కనిపిస్తుంది. జ్ఞానం, భక్తి ముక్తిమార్గాలను, అనుసరించి తరించడానికి వయసుతో పనిలేదని, పుణ్యమూర్తియైన ప్రహ్లాదచరిత్ర చెబుతుంది. ❑

ఆధ్యాత్మికం





17.78 cm SmartPlay Studio (Available from Zeta variant onwards)



Auto Gear Shift


Spacious and Comfortable Interiors


Automatic Climate Control


1.2L VVT Petrol Engine

NEXA Safety Shield
Standard Across All Variants

- SUZUKI-TECT BODY
- DUAL FRONT AIRBAGS
- ESP
- SEAT BELT PRE-TENSIONERS WITH FORCE LIMITERS
- ISOFIX CHILD SEAT ANCHORAGES
- PEDESTRAIN PROTECTION COMPLIANCE
- COMPLIANT WITH -
  - FULL FRONTAL IMPACT
  - FRONTAL OFFSET IMPACT
  - SIDE IMPACT

*Features and accessories shown may not be part of standard fitment. Black Glass Shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. For details on functioning of safety features, including air bags, kindly refer Owner's Manual.

**VISIT YOUR NEAREST NEXA DEALERSHIP TO AVAIL EXCITING OFFERS.**

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

**HYDERABAD: NEXA LB NAGAR** (KALYANI MOTORS PH: 04071326633), **NEXA MUSHEERABAD** (THE MITHRA AGENCIES PH: 04067263455), **NEXA RAIDURGAM** (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), **NEXA LUMBINI PARK** (RKS MOTORS PH: 04067263307), **NEXA MALAKPET** (GEM MOTORS INDIA PVT LTD PH: 04047474949), **NEXA KUKATPALLY** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), **NEXA GACHIBOWLI** (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), **NEXA QCITY ROAD** (SAI SERVICE PVT LTD PH: 04066588133), **NEXA BANJARA HILLS** (VARUN MOTORS PH: 04067263433), **NEXA JUBLIEE** (RKS MOTORS PH: 04066588489), **BEGUMPET: NEXA BEGUMPET** (VARUN MOTORS PH: 040-71327598), **ATTAPUR: NEXA ATTAPUR** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071328907), **MIYAPUR: NEXA MIYAPUR** (JAYABHERI AUTOMOTIVE PH. 9100053502), **SECUNDERABAD: NEXA BOWENPALLY** (AUTOFIN LIMITED PH: 04071326637), **NEXA SAINIKPURI** (VARUN MOTORS PH: 04071326630), **WARANGAL: NEXA WARANGAL EAST** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), **KARIMNAGAR: NEXA RAMPUR** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), **NIZAMABAD: NEXA NIZAMABAD EAST** (VARUN MOTORS PH: 04071326631), **NALGONDA: NEXA NALGONDA NORTH** (PAVAN MOTORS PVT LTD PH: 04071326557), **KHAMMAM: NEXA WYRA ROAD** (PARAMSHIVA MOTORS PH: 04071326638), **MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH** (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), **MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320).

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
- Multiple financiers
- Digital Document Upload
- Live Loan status
- Complete transparency (associated fees & charges)

*Offers vary across variants. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. For more details, please contact your nearest NEXA dealership.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 6-2-9, Beside Tirumala Theatre, Hyderabad Road, Nalgonda. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. APTE:/2003/13723